ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha
Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 172 పేజీలు: 10+4 వెల: 8.00

పాఠశాలల పనివేళల్లో మార్పులు
జూకంటి జగన్నాథానికి దాశరథి అవార్డు 2లో

# వరద పోటు

## జూరాల 12 గేట్లు ఎత్తి నీటి విడుదల

భద్రాచలం వద్ద 41 అడుగులకు చేరిన గోదావరి

మేడిగడ్డ వద్ద వరద ఉధృతి.. కడెం 3 గేట్లు ఎత్తిన అధికారులు

భారీ వర్షాలతో ఊళ్లన్నీ అతలాకుతలం


శనివారం భద్రాచలం వద్ద ఉగ్రగోదావరి

### గోదా'వర్రీ'

ఏజెన్సీలో నీట మునిగిన రహదారులు

చింతూరు మండలంలో రోడ్డుకు భారీ గండి

నిలిచిన అంతర్రాష్ట్ర రాకపోకలు

2లో


శనివారం చింతూరు మండలంలో వరద ధాటికి తెగిన రోడ్లు

**హైదరాబాద్, జూలై 20,ప్రభాతవార్త:** తెలుగ రాష్ట్రాలలోని ప్రధాన నదులు కృష్ణాగోదావరిలో వరద పోటెత్తుతున్నది. శ్రీశైలం మల్లన్న సన్నిదికి కృష్ణవేణి పరుగున వస్తున్నది. జూరాలనుంచి 87316 క్యూసెక్కుల నీటిని 12 క్రస్ట్ గేట్లు ఎత్తి కృష్ణా నది దిగువకు వదులుతున్నారు. జూరాలకు ఎగువ నుంచి 71950 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తున్నది ప్రస్తుతం జూరాలలో 7.83టిఎంసిల నీటి నిల్వఉంది. జూరాలలో గరిష్టంగా 9.66 టిఎంసిల నీటిని నిల్వచేసే సామర్థ్యం ఉంది. నారాయపూర్ రిజర్వాయర్ 22గేట్లు ఎత్తడంతో 99225 క్యూసెక్కుల వరద >>2

# ఈ సమావేశాల్లోనే జాబ్ కేలండర్

## జూన్ 2న నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ 9 లోగా ఉద్యోగాలు

మార్చి లోగా అన్ని శాఖల ఖాళీల సేకరణ

సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన 41 మందికి లక్ష సాయం

రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం

ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్


శనివారం సివిల్స్ అభయహస్తం పథకాన్ని ప్రారంభించిన అనంతరం ప్రసంగిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డి.సిఎం భట్టి, మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై20:** నిరుద్యోగుల సమస్య పరిష్కారమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యతను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏటా జూన్ 2న నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ 9లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందించినట్లు వెల్లడించారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ కాలెండర్‌ను ప్రవేశపెట్టనున్నామన్నారు. ఇక నుంచి ప్రతి ఏటా మార్చిలోగా అన్ని శాఖల్లో ఖాళీల వివరాలు తెప్పించుకున్న తర్వాతే జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామన్నారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయమందిస్తామని రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. అభ్యర్థుల సమస్యలను సహృదయంతో అర్థం చేసుకుని గ్రూప్2 పరీక్ష వాయిదా వేశామని ముఖ్యమంత్రి వివరించారు. శనివారం ప్రజాభవన్‌లో సింగరేణి సంస్థ సహకారంతో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో >>2

# తుమ్మిడిహట్టి కట్టితీరుతాం

## కాళేశ్వరం విద్యుత్‌భారం 10వేల కోట్లు: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,జులై 20,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రకారం ఏర్పాటైన జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ సలహాలు సూచనలమేరకు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (క్లిప్) మరమ్మతులు,పునరుద్ధరణపై నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితెలిపారు. శనివారం ఎన్‌డిఎస్‌ఏ అధికారులతో ఢిల్లీలో సుదీర్ఘంగా సమావేశమైనారు.ఎన్‌డిఎస్‌ఏ ఛైర్మన్ అధ్యక్షతన కొనసాగిన సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం తరుపున అధికారులతో కలిసి హాజరైనారు. తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులపై ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎన్‌డిఎస్‌ఏ అధికారులు సూచించిన కేంద్ర పరిశోధన సంస్థల చేత అనేక భూభౌతిక పరీక్షలు కట్టడంలోని నాణ్యతా ప్రమాణాల తనిఖీలు, మరమ్మతు చేయడానికి తగిన పరిస్థితులు ఇప్పటి వరకు అధ్యయనం చేయించామని కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజిల వద్ద గ్రౌటింగ్ వంటి పనులు చేశామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టులు కేవలం కమీషన్ల కక్కుర్తికి >>7



## ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావుకు

# రెడ్‌కార్నర్ నోటీసు

### ఫోన్ ట్యాపింగ్ కేసు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, సూత్రధారిగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్‌రావులపై ఇంటర్ పోల్ ఎట్టకేలకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వీరిద్దరిని అరెస్టు చేసి భారత్‌కు తీసుకువచ్చేందుకు సిబిఐ బృందంతో కలిసి సిటీ పోలీసులు అమెరికాకు వెళ్లారు. ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులను కోర్టులో నేరుగా హాజరు పరచాల్సిందేనని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీచేసిన క్రమంలో సిబిఐ బృందంతో కలిసి సిటీ పోలీసులు వీరిని అరెస్టు చేసేందుకు అమెరికా వెళ్లడం గమనార్హం. రాష్ట్ర పోలీసు శాఖలో దుమారం రేపి, రాజకీయంగా ప్రకంపనలు రేపిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మలి అంకానికి చేరింది. గత మార్చి నెల మొదటి వారంలో వెలుగుచూసిన ఈ గోల్‌మాల్ వ్యవహారంలో మొదట ఎస్ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావు, అదనపు ఎస్‌పిలు భుజంగరావు, తిరుపతన్న,హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులను అరెస్టు చేయడం తెలిసిందే. అనంతరం వీరిని కస్టడీలోకి తీసుకుని విచారించగా సంచలన విషయాలు వెలుగు చూడడం విదితమే. ఈ >>2

# రూ.2.75 లక్షల కోట్లతో పద్దు!

## 25న రాష్ట్ర బడ్జెట్.. 23న అసెంబ్లీ భేటీ ప్రారంభం

25న కేబినెట్ సమావేశం

బడ్జెట్ ఏర్పాట్లపై శాంతికుమారి సమీక్ష 7లో



VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP AND BOOK THE EPIC NEW SWIFT TODAY I CALL 1800 102 1800 I WWW.MARUTISUZUKI.COM/SWIFT
AUTHORISED DEALERS: HYDERABAD: ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456, (UPPAL) CALL: 9281105815. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (NARSINGI) CALL: 9848898488, (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199. TELANGANA STATE: SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.
Creative visualisation. Accessories and features shown may not be part of standard fitment and may vary according to variant. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. *Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989.



ఎడతెరిపిలేని వర్షాలతో మేడిగడ్డ ప్రాజెక్టులోకి భారీగా చేరిన వరద నీరు



శనివారం తాడిపేరు ప్రాజెక్టు 24 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్న దృశ్యం

# వరద పోటు

>> నీరు వదిలిపెడుతున్నారు. కృష్ణా ఉపనది భీమ వరద తగ్గడంతో ఉజ్జని రిజర్వాయర్‌కు 4266క్యూసెక్కుల నీరు మాత్రమే వరద వస్తుంది. ఉజ్జని రిజర్వాయర్‌లో ప్రస్తుతం 50.66టిఎంసిల నీటి నిల్వఉంది. ఉజ్జని 117.24టిఎంసిల గరిష్ఠనీటి నిల్వ సామర్థ్యం చేరుకోవడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది .అదే విధంగా కృష్ణా మరో ఉపనది తుంగభద్రలో 103888క్యూసెక్కుల నీరు తుంగభద్రరిజర్వాయర్‌కు వచ్చి చేరుతున్నది.దీని గరిష్ట నీటి సామర్థ్యం 105.79టిఎంసిలుకాగ ప్రస్తుతం 67న69టిఎంసిలనీరు వచ్చిచేరింది. పశ్చిమ కనుమలలో కురుస్తున్న వర్షం వల్ల కృష్ణానది ప్రధాన పాయనుంచి మాత్రమే వరద వస్తున్నది. శ్రీశైలం జలాశయంలో 36.66టిఎంసిల నీరు మాత్రమే ఉంది. మరో మూడు రోజుల పాటు వర్షాలు ఇలాగే కురిస్తే భీమ,తుంగభద్ర నుంచి కూడా పెద్ద ఎత్తున వరద కృష్ణా ప్రధాన పాయకు తోడైతే మరో వారంరోజుల్లో 215.81టిఎంసిల గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం కలిగి శ్రీశైలం రిజర్వాయర్‌కు జలకళ వచ్చే అవకాశం ఉంది.అప్పుడు శ్రీశైలం ప్రధాన వనరుగా ఉన్న తెలంగాణ ఆంధ్రప్రదేశ్,తమిళనాడు ఇతర ప్రాజెక్టులకు నీటిని మళ్ళించడంతోపాటు నాగార్జునసాగర్‌కు నీటిని దిగువకు విడుదలచేయడానికి వీలవుతుంది. నాగార్జున సాగర్ 312.05 టిఎంసిలకు గాను 122.68టిఎంసిలు నీటినిల్వతో డెడ్ స్టోరేజిలో ప్రాజెక్టు ఉంది. గోదావరి ఎగువన మందగమనంతో వరద ప్రవహిస్తుంటే దిగువన గోదావరి ఉప్పొంగి పొర్లుతున్నది భద్రాచలం వద్ద శనివారం మధ్యాహ్నంవరకు 35 అడుగులకు చేరిన గోదావరి క్రమంగా రాత్రి తొమ్మిదిన్నర వరకు41 అడుగులను చేరుకొంది. గోదావరి 44 అడుగుల ఎత్తుకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక 48అడుగుల ఎత్తుకు చేరితే రెండోప్రమాద హెచ్చరిక 53అడుగుల ఎత్తుకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీచేస్తారు. తాలిపేరు జలాశయంలో వరద వస్తుండటంతో 26గేట్లు ఎత్తివుంచారు. సీతమ్మసాగర్‌లో ప్రస్తుతం 52.52 ఎం నీరు ఉంది. సీతమ్మసాగర్‌లోకి 593167క్యూసెక్కుల నీరు వరద వస్తుంటే 593167 క్యూసెక్కుల వరద కిందికి వదులుతున్నారు. సమ్మక్కసాగర్ కు 4,82,800క్యూసెక్కులు వరద వస్తే అంతే మొత్తం కిందికి వదులుతున్నారు. దీనితో ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూడా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఎగువన శ్రీరాంసాగర్ నుంచి ఎల్లంపల్లి వరకు గోదావరి మందగమనంతో ప్రవహిస్తున్నది. కడెం జలాశయంలో ప్రస్తుతం 5.33టిఎంసిలనీరు వచ్చింది. దీని గరిష్ఠనీటి నిల్వ 7.6టిఎంసిలు ఉంటుంది. సింగూర్‌లో 29.917 గరిష్ఠనీటి మట్టానికి గాను 13.6టిఎంసిలు ఉంది,. శ్రీరాంసాగర్‌లో 90టిఎంసిల గరిష్ఠనీటి మట్టంకుగాను ప్రస్తుతం 18.29టిఎంసిలు ఉంది.ఎల్లంపల్లిలో 20.175టిఎంసిలకుగాను 5.79టిఎంసిలు మాత్రమే ఉంది.కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుకు ఎగువన ఎడతెరి లేకుండా వర్షం కురుస్తుండటంతో భారీగా నీరు వచ్చిచేరుతోంది దీనితో మూడు గేట్లు ఎత్తినారు. 11వేల క్యూసెక్కులనీరు కిందికి వదులుతున్నారు.ఎల్లంపల్లికి ఈయేడు ఎగువనుంచి తొలిసారి వరద వస్తున్నది. కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు రాత్రి ఏడుగంటలకు 690.400అడుగుల ఎత్తులో నీరు ఉంది.దీని గరిష్ట ఎత్తు 700 వుంటుంది. ఎగువనుంచి 15338 క్యూసెక్‌ల వరదనీరు వచ్చిచేరుతోంది.

## ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో బదలీలకు బ్రేక్

### సర్కార్ మరో కీలక నిర్ణయం

**హైదరాబాద్, జులై20:** ప్రస్తుత వాతావరణ పరిస్థితులు,రుతుపవనాల ఎఫెక్ట్,భారీగా కురుస్తున్న వర్షాలు,ఎగువ నుంచి వస్తున్న వరద తదితర పలు కారణాల రీత్యా రాష్ట్ర సాగునీటి పారుదల శాఖలో సాధారణ బదిలీల ప్రక్రియను నిలిపివేస్తూ నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంజనీర్ల కొరతను దృష్టిలో పెట్టుకుని బదిలీలతో ఏర్పడే ఇబ్బందిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు ఈ ఉత్తర్వులు అమలులో ఉండేలా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ఆలోచిస్తున్నది. ఇంజనీర్ ఇన్ చీఫ్ నుంచి వచ్చిన సమాచారాన్ని పరిగణలోకి తీసుకున్న సెక్రటరీ ఈ ఉత్తర్వులను జారీ చేశారు. శాఖాపరంగా ఇంజనీర్ల అవసరాలను,సేవల కారణంగా ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. వాటర్ ఇయర్‌లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ కొన్ని పనులకు సంబంధించి వర్క్ షెడ్యూల్ రూపొందించుకున్నదని,ఆన్‌గోయింగ్ ప్రాజెక్టుల పనులకు విఘాతం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కొన్ని ప్రాజెక్టుల రిపేర్ పనులు,మెయింటెనెన్స్, అపరేషన్ తదితర అవసరాలు కూడా ఉన్నాయని, వీటికి ఇబ్బంది కలుగకూడదన్న అంచనాతో ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో అన్ని స్థాయిల్లోని ఇంజనీర్ల సాధారణ బదిలీలను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## ఈ సమావేశాల్లోనే జాబ్ కేలండర్

>> కలిసి ప్రారంభించారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన 41 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. నిరుద్యోగ యువతకు మేమున్నామనే మనోధైర్యం కల్పించేందుకే మంత్రివర్గ సహచరులంతా పాల్గొన్నట్లు సిఎం వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిఎం రేవంత్‌రెడ్డి.... ప్రభుత్వ ఉద్యోగఖాళీలన్నీ భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై అభ్యర్థులకు నమ్మకం కలగాలనే త్వరగా నోటిఫికేషన్లు ఇస్తున్నామన్న ఆయన,ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నామని వివరించారు. జూన్ 2న నోటిఫికేషన్,డిసెంబర్ 9లోపు ఉద్యోగాలు ఇచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందించారని తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలని ఆకాంక్షించారు. సివిల్స్ సాధించి రాష్ట్రానికే రావాలని అభ్యర్థులను కోరారు. ఐఏఎస్,ఐపిఎస్‌లు తెలంగాణవారైతే రాష్ట్రానికి ఇంకా మంచి జరుగుతుందన్నారు.

పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిది కాదని, అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్2 పరీక్ష వాయిదా వేశామని తెలిపారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసునని, ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమేనని తెలిపారు.దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే పరీక్షలో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయిందన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని, విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు.కానీ, గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని, తమ సర్కార్ వచ్చాక 90 రోజుల్లో 30వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసినట్లు వివరించారు.ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారని తెలిపారు. నిరుద్యోగుల బాధలు తనకు తెలుసునన్న సిఎం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చామని పేర్కొన్నారు. యుపిఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా వాటిపై ఆరోపణలు,నిర్వహణ లోపాలు ఏమీ లేవని అందుకే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక యుపిఎస్సీ ఛైర్మన్‌ను కలిశామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా పునర్వ్యవస్థీకరించి, యుపిఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంటవెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నట్లు వివరించారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు,తుమ్మల నాగేశ్వరరావు,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,సీతక్క,సిఎం సలహాదారు వేం.నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,ఎమ్మెల్యేలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



శనివారం ఖమ్మం జిల్లాలో రోడ్డుమీదుగా ప్రవహిస్తున్న వాగులు

# గోదా'వర్రీ'

## ఏజెన్సీలో నీట మునిగిన రహదారులు

### చింతూరు మండలంలో రోడ్డుకు భారీ గండి

**భద్రాచలం, ప్రభాతవార్త:** భద్రాచలం ఏజెన్సీలో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో ఓ వైపు జనజీవనం అస్తవ్యస్తంగా మారగా, మరోవైపు వాగులు, వంకలు పొంగి పొర్లుతుండడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలలో ఆందోళన అలుముకుంది. భద్రాచలం వద్ద శనివారం ఉదయం 9 గంటలకు 32.2 అడుగులు ఉన్న గోదావరి క్రమేపీ పెరుగుతూ వచ్చి రాత్రి 7 గంటలకు 35.4 అడుగులకు చేరుకుని ఉధృతంగా ప్రవహిస్తోంది. భద్రాచలం పట్టణంకు ఎగువ భాగంలో ఉన్న దుమ్ముగూడెం, పేరూరు వద్ద కూడా గోదావరి పెరుగుతూ ఉంది. మరోవైపు భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి రెట్టింపు అవుతోంది. ఇదిలా ఉండగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టులోకి భారీగా వర్షపు నీరు చేరుకోవడంతో శనివారం ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టులో ఉన్న మొత్తం 25 గేట్లను కూడా పైకి ఎత్తి దిగువ భాగానికి 1,43,248 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు. ఏపీలో కలిసిన భద్రాచలం నియోజకవర్గానికి చెందిన గత మండలాలు కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాలో పలు గిరిజన గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. వీ.ఆర్.పురం మండలాలో చీకటివాగు, సోకిలేరు, అత్తాకోడళ్ళ వాగు పొంగి పొర్లడంతో ప్రధాన రహదారిపైకి వరద నీరు చేరి వీ.ఆర్.పురం - చింతూరు మండలాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చింతూరు మండలం కల్లేరు - కొయ్యగైర్ మధ్యాహ్నం ఉప ప్రధాన రహదారికి భారీ గండి పడడంతో ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా, తెలంగాణ రాష్ట్రల మధ్య రాకపోకలు స్థంభించాయి.

## జూకంటి జగన్నాథానికి దాశరథి అవార్డు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై20:** దాశరథి కృష్ణమాచార్య జయంతి సందర్భంగా ప్రతి ఏటా ప్రకటించే ప్రతిష్ఠాత్మక 'శ్రీ దాశరథి కృష్ణమాచార్య అవార్డు' 2024 సంవత్సరానికి గాను జూకంటి జగన్నాథంకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నిర్ణయం మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అవార్డుతో పాటు లక్షా 1116 రూపాయల నగదు,జ్ఞాపికను అవార్డు గ్రహీతకు అందజేస్తారు. ఈ సదర్భంగా జగన్నాథంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 1955లో జూకంటి సుశీల,దుర్గయ్యలకు జన్మించారు. ఆయన 19 కవిత్వం సంకలనాలు రాశారు. ఆయన కవితలు కన్నడ,తమిళ,హిందీ,ఇంగ్లీష్ భాషలలోకి అనువాదం అయ్యాయి. 2005 జూకంటి కథలు, 2020లో జూకంటి జగన్నాథం కథా సంకలనాలు వెలువడ్డాయి. ఆయనకు సినారె కవితా పురస్కారం, ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, గరికపాటి పురస్కారం,పలు తెలుగు విశ్వవిద్యాలయాల పురస్కారాలు లభించాయి. ప్రస్తుతం ఆయన ఆల్ ఇండియా తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులుగా ఉన్నారు. అఖిలభారత కవి సమ్మేళనాలలో, దక్షిణ భారత కవి సమ్మేళనాలలో పాల్గొన్నారు.

## 31 వరకు బదలీల షెడ్యూల్ పొడిగిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై20:** ఉద్యోగుల సాధారణ బదిలీల గడువు ఈనెల 31 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈనెల 5 నుంచి 20వ తేదీ వరకు బదిలీ ప్రక్రియ జరిగేలా ముందుగా ఈనెల 3న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే పలు శాఖల్లో బదిలీల ప్రక్రియ గందరగోళంగా మారింది. మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రక్రియ జరగడం లేదంటూ వివిధ విభాగాల ఉద్యోగులు ఆందోళనకు దిగడంతో బదిలీలు కొలిక్కి రాలేదు. దీంతో బదిలీల ప్రక్రియను ఈ నెలాఖరు వరకు పొడిగిస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 1నుంచి ఉద్యోగుల సాధారణ బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-07-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి మ.3.47
ఉత్తరాషాఢ రా.12.13
వర్జ్యం ఉ.9.16-10.46, 2) రా.3.55-5.24
దు.సా.5.04-5.56
శుభసమయం : ఉ.6.00-7.00
సా.6.50-7.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త విషయాలు తెలుస్తాయి. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**వృషభం :** నూతన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం:** పనులు నిదానంగా సాగుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కలిసిరావు.

**కర్కాటకం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**సింహం:** పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది. సంఘంలో గౌరవం పొందుతారు.

**వృశ్చికం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** చేపట్టిన పనులు ముందుకు సాగవు. ఇంటి బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విద్య, ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం:** శ్రమకు తగిన ఫలితం. పనులు సాఫీగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## పాఠశాలల పనివేళల్లో మార్పులు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, జులై 20 ప్రభాతవార్త:** పాఠశాలలకు సంబంధించిన టైమింగ్‌ను మారుస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక పాఠశాలల సమయానికి అనుగుణంగా ఉన్నత పాఠశాలల్లో సమయాన్ని మార్చారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాల లకు సంబంధించిన పనివేళలు ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు ఉండగా, తాజాగా ఉన్నత పాఠశాలల సమయాన్ని ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4.15గంటల వరకు మారుస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం అమలులో ఉన్న పనివేళలే కొనసాగుతా యని సూచించింది. దీంతో జంటనగరాల్లో ఉదయం 8.45 గంటల నుంచి సాయంత్రం 4గంటలవరకు కొనసాగనున్నారు.ఈమేరకు చర్యలు తీసుకోవాలంటూ విద్యాశాఖ డైరక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

## రెడ్‌కార్నర్ నోటీసు

>> క్రమంలోనే ఫోన్ ట్యాపింగ్ వెనక నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవణ్‌రావుల పేర్లు బయటకు వచ్చాయి. అయితే వీరిద్దరు అప్పటికే అమెరికాకు పా రిపోవడంతో వీరిని భారత్‌కు రప్పించేందుకు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మండల పోలీసులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. వారి కు టుంబ సభ్యులతో మాట్లాడినా ప్రయోజనం కలగలేదు. దీంతో మొదట లుకవుట్ నోటీసులు జారీ చేయగా దానికి ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులు స్పందించలేదు. దీంతో పోలీసులు ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులను అమెరికా నుంచి భారత్‌కు రప్పించేందుకు ఇంటర్‌పోల్ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించేందుకు వ్యూహం రచించారు.

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై20:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం ఢిల్లీ వెళ్లనున్నారు. శనివారం సాయంత్రం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లారు. ఆదివారం సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కలు ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే,ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లను కలువనున్నారని పార్టీవర్గాలు తెలిపాయి. ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు ఢిల్లీలోనే వీరు ఉండనున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు గురించి పార్టీ పెద్దలకు వివరించే అవకాశం ఉంది. అదే విధంగా ఈనెల 23వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉండటంతో సోమవారం సాయంత్రం తిరిగి వీరు హైదరాబాద్‌కు రానున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.


THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 881890
2nd Prize Rs.7000/- 77859
3rd Prize Rs.3500/-
26635 37377 54393 59110 60761
67296 71605 82497 84990 99796
4th Prize Rs.200/-
1379 3001 4766 5066 5120
6043 6208 7856 7909 8803
5th Prize Rs.100/-
0311 1766 2133 2693 3240
4441 6627 7096 7523 8220
6th Prize Rs.50/-
0003 1608 2678 4492 6955 8477
0146 1686 2732 4519 6972 8508
0548 1714 2900 4765 7072 8518
0681 1724 2903 4966 7094 8539
0905 1886 3118 5138 7175 9020
0922 1912 3147 5419 7320 9183
0931 1961 3173 5685 7341 9241
0982 2030 3261 5835 7482 9262
1055 2140 3478 6074 7520 9421
1114 2166 3661 6111 7647 9457
1218 2343 3836 6127 7793 9495
1298 2346 3962 6203 7819 9573
1471 2424 4144 6278 7967 9625
1477 2432 4251 6543 8016 9815
1498 2440 4420 6742 8166 9937
1528 2578 4426 6793 8176
1551 2610 4480 6884 8203

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 540551
2nd Prize Rs.7000/- 37735
3rd Prize Rs.3500/-
16064 17830 23312 40930 45582
51834 52861 62687 90538 93443
4th Prize Rs.200/-
2699 3253 3410 4259 5500
5803 6614 8199 9380 9833
5th Prize Rs.100/-
0523 0955 1906 2891 3621
5010 7109 7317 7995 9624
6th Prize Rs.50/-
0026 1762 3399 5204 7341 8790
0058 1806 3552 5410 7362 8849
0078 1822 3659 5432 7605 8910
0336 1872 4037 5489 7805 8915
0448 1882 4049 5532 7814 9032
0456 1923 4150 5537 7958 9124
0503 2081 4330 5709 7977 9158
0509 2370 4421 5713 7985 9201
0694 2710 4735 5868 8003 9363
0744 2785 4765 5875 8028 9426
1008 2881 4839 6121 8198 9461
1296 2917 4888 6182 8214 9597
1436 3023 4940 6224 8312 9621
1466 3074 5003 6643 8366 9749
1520 3127 5124 6661 8416 9848
1558 3272 5159 6726 8548
1660 3382 5198 6992 8660

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 527333
2nd Prize Rs.7000/- 80419
3rd Prize Rs.3500/-
08366 15246 15693 17078 32427
40593 48419 48533 51742 60885
4th Prize Rs.200/-
0305 1120 1294 1326 2672
3926 4374 6744 8628 9899
5th Prize Rs.100/-
0220 0800 1880 2648 2986
4136 4232 6870 7635 8323
6th Prize Rs.50/-
0008 1914 3348 4898 6595 7891
0062 2072 3409 5098 6600 7977
0120 2123 3468 5125 6768 8202
0227 2279 3725 5153 6783 8263
0550 2347 3776 5291 6852 8356
0559 2458 3843 5397 6866 8364
0784 2520 3895 5515 7066 8546
0883 2601 3960 5811 7134 8698
1034 2775 4075 5953 7229 8841
1171 2867 4169 6109 7348 9303
1246 2891 4210 6123 7377 9413
1263 2914 4213 6221 7451 9581
1497 2927 4294 6326 7553 9661
1553 3070 4398 6346 7566 9766
1843 3107 4496 6391 7571 9780
1863 3203 4544 6421 7655
1887 3344 4778 6555 7773

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 442125
2nd Prize Rs.7000/- 31443
3rd Prize Rs.3500/-
07933 14573 16323 39744 48095
53457 55065 60997 98020 98428
4th Prize Rs.200/-
1132 1724 2795 2941 3425
4021 5017 5136 5362 9814
5th Prize Rs.100/-
1344 3080 6092 6727 7060
7864 7951 8167 9083 9502
6th Prize Rs.50/-
0231 2233 3838 5413 6838 8199
0243 2334 3869 5549 6869 8394
0333 2735 4007 5735 6938 8463
0470 2763 4216 5786 7005 8560
0541 2875 4217 5848 7079 8604
0973 2897 4350 5861 7240 8683
1265 2988 4426 5909 7247 8808
1434 2992 4478 6113 7268 8850
1679 3153 4528 6145 7364 8912
1704 3168 4537 6173 7474 8961
1708 3175 4538 6260 7678 8966
1919 3213 4649 6261 7813 9226
1939 3249 4672 6297 7935 9521
1977 3354 4948 6506 7937 9951
2081 3524 5188 6595 7946 9961
2089 3616 5195 6775 8034
2187 3703 5200 6785 8197

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 397841
2nd Prize Rs.7000/- 56221
3rd Prize Rs.3500/-
06346 10231 12752 21485 64187
69866 76341 77314 84592 86754
4th Prize Rs.200/-
0839 1522 1926 2191 2905
5235 7740 8163 8846 8936
5th Prize Rs.100/-
1574 2321 5817 6411 7129
7209 7376 8026 9602 9679
6th Prize Rs.50/-
0056 1865 3030 4607 6824 8837
0185 1882 3107 4759 7056 8882
0276 1905 3161 4805 7188 8895
0299 1919 3182 4831 7189 9039
0378 1947 3254 5132 7225 9041
0382 2040 3296 5310 7367 9103
0437 2049 3316 5343 7408 9206
0565 2207 3369 5385 7433 9243
0641 2391 3395 5476 7772 9416
0701 2460 3454 5515 7794 9531
0780 2520 3643 5593 7891 9610
0820 2565 3657 5698 8063 9667
1506 2599 3668 5907 8080 9678
1583 2613 3709 6160 8172 9752
1710 2625 3752 6181 8470 9897
1748 2760 3925 6594 8475
1840 2784 3946 6653 8701

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 144494
2nd Prize Rs.7000/- 64559
3rd Prize Rs.3500/-
09708 13522 16626 52983 57403
73683 88751 89255 93293 96089
4th Prize Rs.200/-
0857 2194 2302 2460 4248
4770 4867 6172 7781 8618
5th Prize Rs.100/-
0214 1495 1757 2103 2330
5530 8573 8814 9729 9939
6th Prize Rs.50/-
0096 1909 3351 4834 6203 8137
0422 1957 3401 4880 6285 8188
0460 2012 3414 5016 6598 8322
0575 2242 3501 5137 6641 8698
0581 2348 3558 5209 6732 8725
0607 2514 3684 5264 6757 8763
0652 2636 3695 5266 7106 8846
0705 2662 3765 5373 7108 8908
0906 2798 3857 5563 7152 9319
1049 2913 4256 5565 7329 9444
1051 2925 4348 5693 7340 9446
1077 2987 4452 5723 7364 9674
1140 2999 4628 5782 7446 9721
1409 3028 4680 5833 7657 9754
1541 3162 4691 6030 7878 9901
1651 3211 4737 6033 7904
1906 3320 4759 6192 7960

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 423543
2nd Prize Rs.7000/- 52672
3rd Prize Rs.3500/-
01205 13923 35832 38218 54987
64305 67128 71031 89699 92562
4th Prize Rs.200/-
3510 4389 5062 5482 6023
6328 7353 8427 8437 8751
5th Prize Rs.100/-
0105 0626 0856 1867 1978
2256 2683 4063 4507 7431
6th Prize Rs.50/-
0049 1712 4098 5795 7280 8670
0219 1850 4169 5835 7515 8787
0291 2537 4197 5884 7643 8880
0491 2582 4334 6037 7667 9027
0702 2698 4372 6044 7696 9137
0749 2967 4404 6179 7697 9186
1101 3122 4553 6278 7891 9190
1197 3170 4598 6286 7895 9222
1254 3382 4628 6407 8047 9268
1301 3397 4886 6444 8053 9384
1419 3403 5017 6642 8076 9430
1437 3505 5020 6648 8112 9514
1475 3700 5021 6669 8287 9676
1508 3739 5344 6780 8318 9723
1588 3869 5521 6834 8445 9749
1615 4045 5525 7075 8446
1702 4082 5567 7190 8546

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 147541
2nd Prize Rs.7000/- 72276
3rd Prize Rs.3500/-
17707 21535 31518 31715 37038
37653 42377 80293 86286 98554
4th Prize Rs.200/-
0177 0220 1269 1532 3544
4021 4539 6148 6442 8624
5th Prize Rs.100/-
0464 1688 2374 3262 4371
5582 7252 8443 8563 9671
6th Prize Rs.50/-
0068 1869 3321 4720 6925 8170
0310 1980 3325 4832 7163 8264
0532 1992 3330 4922 7259 8275
0795 2030 3352 4966 7269 8936
0819 2033 3600 5256 7385 9014
0902 2081 3620 5289 7471 9102
1119 2256 3711 5592 7489 9105
1172 2290 3883 5656 7495 9107
1199 2376 3994 5705 7584 9289
1237 2538 4110 5755 7765 9472
1501 2563 4156 6018 7768 9521
1539 2757 4190 6049 7962 9689
1604 2853 4199 6076 8023 9787
1617 2882 4239 6170 8044 9825
1728 3080 4254 6365 8048 9899
1852 3083 4515 6398 8135
1855 3227 4667 6426 8159

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 546447
2nd Prize Rs.7000/- 68766
3rd Prize Rs.3500/-
13897 24808 35494 46819 57322
68100 79152 79477 81494 92231
4th Prize Rs.200/-
1079 1479 1956 3409 4727
5225 7146 7159 9664 9876
5th Prize Rs.100/-
0202 1041 1534 2216 2342
3556 3570 3690 5376 7308
6th Prize Rs.50/-
0094 1610 3567 5698 6746 8710
0132 1615 3850 5829 7000 8767
0150 1672 4045 5830 7119 8844
0211 1761 4312 5847 7160 8853
0224 1826 4313 5862 7217 8911
0306 2170 4320 5878 7384 8925
0432 2603 4348 5912 7492 9046
0531 2969 4413 5946 7551 9208
0562 3121 4508 6100 7647 9279
0719 3151 4796 6105 8218 9281
0777 3206 5061 6134 8284 9558
1241 3209 5103 6268 8304 9785
1324 3224 5348 6456 8369 9961
1375 3277 5387 6506 8411 9964
1419 3280 5498 6536 8415 9967
1514 3511 5596 6595 8469
1531 3534 5610 6731 8580

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 745411
2nd Prize Rs.7000/- 23991
3rd Prize Rs.3500/-
12571 23429 34351 34921 45922
56420 67736 78336 89224 91914
4th Prize Rs.200/-
0053 1600 1641 2254 2363
2374 3828 7449 8248 9012
5th Prize Rs.100/-
0976 2356 3985 4277 4282
4677 5776 6988 7485 7834
6th Prize Rs.50/-
0148 2834 4476 5744 7229 8830
0275 2900 4620 5798 7261 8837
0698 3036 4670 6009 7269 8849
0774 3142 4682 6176 7314 8928
0988 3201 4796 6263 7594 8949
1061 3474 4818 6337 7662 9000
1548 3620 4893 6400 7778 9020
1559 3674 5099 6528 7824 9152
1621 3740 5130 6752 7826 9258
1670 3947 5250 6823 7963 9365
1687 4013 5262 6843 8077 9509
1714 4062 5318 7009 8623 9605
1724 4080 5390 7074 8668 9664
2049 4156 5420 7098 8697 9748
2563 4171 5504 7171 8710 9950
2629 4267 5530 7190 8788
2734 4398 5666 7208 8819

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:20/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 917153
2nd Prize Rs.1000000/- 465725
3rd Prize Rs.7000/- 15126
4th Prize Rs.3500/-
13499 15254 22443 27717 44701
51408 66601 72999 80420 86649
5th Prize Rs.200/-
0140 0628 0983 1420 5287
6695 6891 7538 7984 9299
6th Prize Rs.100/-
0589 1398 2692 3075 3115
4809 4860 5394 9203 9953
7th Prize Rs.50/-
043 162 294 350 465
539 618 750 803 904
8st Prize Rs.100000/- 917153
9st Prize Rs. 50000/- 17153
10st Prize Rs. 30000/- 7153
11st Prize Rs. 1000/- 153
12st Prize Rs. 100/- 53
13st Prize Rs. 10/- 3

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 741234
2nd Prize Rs.1000000/- 176520
3rd Prize Rs.7000/- 26317
4th Prize Rs.3500/-
06815 21529 42325 47577 53483
62996 71157 75784 76276 98412
5th Prize Rs.200/-
1170 1564 1782 2876 5587
5748 6715 8080 9183 9360
6th Prize Rs.100/-
0560 3788 3799 4696 5201
5205 5921 7763 9392 9449
7th Prize Rs.50/-
011 103 251 312 425
555 621 711 820 914
8st Prize Rs.100000/- 741234
9st Prize Rs. 50000/- 41234
10st Prize Rs. 30000/- 1234
11st Prize Rs. 1000/- 234
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4



# ఐఐటి సెంట్రల్ స్కూలుకు బాంబు బెదరింపు

**ఇండోర్, జులై 20:** నగరంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆవరణలో ఉన్న సెంట్రల్‌స్కూలుకు బాంబు బెదిరింపు వచ్చింది. వచ్చే స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఈ స్కూలుభవనాన్ని పేల్చివేస్తామని ఆగంతకులు బెదిరించినట్లు పోలీసులు శనివారం తెలిపారు. పీఎం శ్రీకేంద్రీయ విద్యాలయకు శుక్రవారంసాయంత్రం ఒక ఇమెయిల్ రావడంతో సిమ్రోల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసారు. ఈ మెయిల్‌ఖ పాకిస్థాన్ ఇంటర్‌సర్వీసెస్ ఇంటెలిజెన్స్(ఐఎస్ఐ) పేరుతో వచ్చిందని అదికూడా స్కూలు అధికారిక మెయిల్ ఐడికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. పోలీసులు ఇందుకు సంబంధించి దర్యాప్తును వేగవంతంచేసారు. సిమ్రోల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌ఛార్జి అమిత్‌కుమార్‌మాట్లాడుతూ స్కూలు యాజమాన్యం నుంచి లిఖితపూర్వకమైన ఫిర్యాదు వచ్చిందని ఇందుకు సంబంధించి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

# కోటిన్నర దారిమళ్లిందా?

## పెదవాగు మరమ్మతుల్లో చేతివాటం
## కేంద్రం కళ్లు కప్పిన ఇరిగేషన్
## వీళ్లకు సంబంధమే లేనప్పుడు మంజూరు ఇచ్చిందెవరు?
## క్రెస్ట్‌గేట్ రిపేర్ల వివరాలేమిటి?
## ధ్వంసమైన రిజర్వాయర్ బాగుకు రూ.25కోట్ల ప్రతిపాదనలు
## ఆ నలుగురిపై చర్యలకు రంగం సిద్ధం

**అశ్వారావుపేట-ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి జలగం.వెంగళరావు కలల కట్టడం పెదవాగు ప్రాజెక్ట్ సర్వనాశనమై రెండోరోజు దాటింది. ఈ విషాదం నుంచి అందరూ కాస్త కోలుకుని భవిష్యత్తు గురించి ఆలోచించడం మొదలెట్టారు. వరద పీడిత ప్రాంతాల్లో రాజకీయ ప్రముఖుల-ప్రభుత్వ ఉన్నతాధికార్ల పర్యటనలు, బాధితులకు ఓదార్పులు, నష్టపరిహారపు హామీలు, అంచనా బృందాల హడివిడిలు ఇదంతా మామూలే. రాష్ట్ర నీటిపారుదల విభాగం కూడా "ఇప్పుడేంచేయాలి" అనే దానిపై మందలపల్లిలోని వారి కార్యాలయంలో శనివారం కిందామీదా పడ్డారు. చివరికి తెలిసిందేంటంటే., ధ్వంసమైన ఆనకట్ట పునరుద్ధరణకు గరిష్ఠంగా రూ.25కోట్ల సాంకేతిక అంచనాలను ఖరారు చేశారట. అంతే కాదు ఈ ప్రాజెక్ట్‌ని 2022 లోనే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కి అప్పగించేశారు కాబట్టి., ఇక్కడ ఒక్క రూపాయి విలువ చేసే పనిచేపట్టినా ఇందులో ఆంధ్రా సర్కార్ 85 పైసల వాటా ఇవ్వాలి కాబట్టి., ఆ సమన్వయాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని "జీఆర్ఎంబి" సమకూర్చాలి కాబట్టి., ప్రస్తుత మరమ్మతు ప్రతిపాదనలను రాష్ట్ర నీటిపారుదల శాఖ "అదే రివర్ బోర్డుకి" ప్రతిపాదనలు పంపాలని తీర్మానించినట్లు తెలిసింది. బాగుంది బాగుంది., అంటే జీఆర్ఎంబి కి చెప్పకుండా, వారి అనుమతి లేకుండా, దాయాది తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ 85శాతం వాటా నిధులు ఇవ్వకుండా పెదవాగు ప్రాజెక్ట్ మరమ్మతు అసాధ్యమని వీళ్ళు అంగీకరించినట్లే కదా. ఇదిగో ఇక్కడే అసలు కిటుకు దాగున్నది. అదేంటో చర్చిద్దాం.

### రూ.కోటిన్నర ఖర్చు చేసినప్పుడు ఒంటిమీద స్పృహ లేదా?

ఈ ప్రాజెక్ట్ తమది కాదని., గోదావరి మేనేజ్‌మెంట్ బోర్డుదని., రాష్ట్ర ఇరిగేషన్ పెద్దలకి అవగాహన ఉన్నప్పుడు., మరి ఏడెనిమిది నెల్ల క్రితం ఇదే ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్ల మరమ్మతులకు కనీసం కేంద్ర ప్రభుత్వానికి తెలియకుండా రూ.కోటిన్నర నిధులను ఏవిధంగా మంజూరు తెచ్చారో చెప్పాల్సిన పరిస్థితి ఇప్పుడు వారికి ఎదురైంది. విభజన చట్టంలో పొందుపరచిన నిబంధనలకు ఈచర్య పూర్తి విరుద్ధం. 85శాతం ఆయకట్టు ఆంధ్రాలో ఉన్నప్పుడు వాళ్లివ్వాల్సిన వాటా ధనాన్ని కనీసం అడక్కుండా., నూటికి నూరుశాతం బడ్జెట్‌ని తెలంగాణా ఇరిగేషన్ ఎందుకు వెచ్చించినట్లు. జీఆర్ఎంబి కి మాటమాత్రమైనా చెప్పకుండా ఈ హడావిడి పనులు ఎందుకు చేశారు. ఎవరికోసం చేశారు. క్రస్ట్‌గేట్లకు సంబంధించి ఏఏ మరమ్మతులు చేపట్టారు. ఇంత బరితెగింపుకు తెరవెనుక నుంచి ఊతమిచ్చిందెవరు. కోట్లు ఖర్చుచేసినా కేవలం ఏడుమాసాల వ్యవధిలోనే గేటు ఎత్తాల్సిన మోటారు ఎందుకు కాలిపోయింది. అసలా మూడు గేట్లలో ఇంతడబ్బు పెట్టి చేసే పనేముందో. అంతా గందరగోళం. కేవలం కమీషన్లకోసమే నిబంధనలకు నిప్పుపెట్టి కేంద్రం కళ్లుకప్పి ఇలా చీకటిదెబ్బలు వేశారనే ఆరోపణలు అన్నివైపులనుంచీ కమ్ముకుంటున్నప్పుడు కాదని ఎలా సమర్థించుకుంటారో ఆలోచించుకోవాలి. పెద్దఎత్తున ఈ కోటిన్నర లో అవినీతి జరిగిందంటున్నారు. ప్రాజెక్ట్ ప్రస్తుత మరమ్మతు కోసం జీఆర్ఎంబి అప్రూవల్ పొందాలని తెలిసినప్పుడు, మొన్నటి కోటిన్నర తాలూకు చీకటి మంజూరీల సంగతేంది.

### ఆ నలుగురిపై చర్యకు సిఫారసు

పెదవాగు ప్రాజెక్ట్ లేచిపోవడానికి నలుగురు ఇంజనీర్లను బాధ్యుల్ని చేస్తూ ఉన్నతాధికారులు మెమోలు జారీ చేశారు. ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, ఈఈ సురేష్‌కుమార్, డిఇఇ కృష్ణ, ఎఈ కృష్ణ లు ఇందులో ఉన్నారు. దీనికి వీళ్ళు చెబుతున్న సమాధానాలు కూడా ఈవిధంగా ఉన్నాయి. ఈ విధ్వంసంలో తమ బాధ్యతారాహిత్యం ఏమీలేదని వారు వాదిస్తున్నారు. రిజర్వాయర్ క్యాచ్‌మెంట్ ఏరియాలో గడచిన వందేళ్లకాలంలో ఎప్పుడూ లేని విధంగా 31సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందంటున్నారు. జల్లేరు, కావడిగుండ్ల, బుట్టాయగూడెం పరిసరాల్లో కురిసిన అతిభారీ వర్షానికి పెదవాగు ద్వారా అతితక్కువ సమయంలో 76వేల క్యూసెక్కుల వరద వచ్చిపడిపోయిందని వారంటున్నారు. డ్యామ్ కెపాసిటీ కేవలం 40500 క్యూసెక్కులు కాగా, ఇంతటి ఇన్‌ఫ్లో పరిస్థితిని ఇక్కడిదాకా తెచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఉదయమే తామంతా ప్రాజెక్ట్ మీదనుంచి తమ పైని అధికారులకు ఎప్పటికప్పుడు ఇక్కడి పరిస్థితిని వివరించా మన్నారు. ఇన్‌ఫ్లో-ఔట్‌ఫ్లో బ్యాలెన్సింగ్ విషయంలో తాము ఎలాంటి లోపాలూ చేయలేదని, ప్రకృతి ప్రకోపంతో సాయంత్రం 4గంటల తరువాత చేయిదాటి పోయిందని ఆ ఇంజనీర్లు ప్రభాతవార్తకు వివరించడమే కాకుండా, ఇదే విషయాన్ని పైఅధికారులకు నివేదిస్తామని కూడా చెప్పారు.

# జనజీవనం అతలాకుతలం.. మరో మూడు రోజులు వర్షాలు

**న్యూఢిల్లీ, జులై 20:** భారత్‌లో వర్షాలు కుదిపేస్తున్నాయి. దేశరాజధాని ఢిల్లీనుంచి ఉత్తరప్రదేశ్;హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలకారణంగా నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. మరోపక్క మహారాష్ట్రలో కూడాకుండపోత వర్షాలతో ప్రజాజీవనం స్తంభించిపోయింది. అత్యవసరంఅయితే తప్ప బయటకు రావద్దని ఇప్ప టికే స్థానిక అధికారులు మైకుల్లోప్రచారంచేస్తున్నారు. భారీ వర్షాలకే ముంబయిలో ఒక పాతభవనం కూలిపోయింది. ముగ్గురువ్యక్తులు గాయపడగా శిథిలాల కింద చిక్కుకున్న 13 మందిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. గ్రాంట్‌రోడ్ రైల్వేస్టేషన్ సమీపంలోని పాత భవనంలో కొంతభాగం హటాత్తుగా



కూలిందని ఫైర్ అధికారులు వెల్లడించారు. అదేవిధంగా కర్ణాటకలో తుంగభద్ర జలాశయం నిండు కుండలా తొణికిసలాడుతోంది. ఇన్‌ఫ్లో ఎక్కువయింది. ప్రస్తుతం 1,08,326 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నట్లు అధికారులు తెలిపారు. 59.056 టిఎంసిల నీరు జలాశయంలో చేరింది. తుంగ,భద్రత జలాశయాలు నిండి తీర్థహల్లి, కొడగు, మలనాడుప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం ఉండటంతో అనుకున్న స్థాయికంటే ఎక్కువగా నీరు వచ్చి చేరుతున్నట్లు ఇరిగేషన్ అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉంటే శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తోంది. ముంబయి మహానగరంలో పలుచోట్ల రైల్వేట్రాక్‌లపైకి నీరుప్రవేశించింది. దీనివల్ల లోకల్ రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెస్టన్ ఎక్స్‌ప్రెస్‌వేతో పాటు విల్లేపార్లేలోని లోతట్టుప్రాంతాలు నీటమునిగాయి. రానున్న రోజుల్లో ముంబయిలో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యాసంస్థలన్నింటినీ మూసివేసారు. ఇక కోస్తాతీరం ఎక్కువ ఉన్న ముంబయితోపాటు కేరళ, తమిళనాడు, గుజరాత్‌లను కూడా వర్షాలు వణికిస్తున్నాయి. ఈశాన్యంలోని అసోంలో భారీ వర్షాల కారణంగా నదులు పొంగిప్రవహిస్తున్నాయి. సుమారు తొమ్మిదిజిల్లాలో భారీ వర్షాలకు అతలాకుతలం అయినట్లుప్రభుత్వమే ప్రకటించింది. అదేవిధంగా మేఘాలయ, త్రిపురరాష్ట్రాలను కూడా భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. కోస్తాతీరం ఎక్కువ ఉన్న ఒడిశా, పశ్చిమబెంగాల్, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలను వాతావరణశాఖ మరింత అప్ర మత్తం చేసింది. లోతట్టు వాసులను ఖాళీచేయించి సురక్షితప్రాంతాలకు తరలించాలని సూచించింది. మత్స్యకారులు తదుపరి వాతావరణ సూచ నలు అందేంతవరకూ చేపలవేటకు వెళ్లకూడదని కూడా వాతావరణకేంద్రం సూచనలు జారీచేసింది. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి ట్రాఫిక్‌కు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. ఇదేతీరు మరో మూడు రోజులు కొనసాగు తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీచేసారు. తీరప్రాంత రాష్ట్రాలకు ఆరంజ్ హెచ్చరికలు ఇప్పటికే జారీ అయ్యాయి.

# శేరిలింగంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త :** శేరిలింగంపల్లిని వేగంగా అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గోపన్‌పల్లితాండలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్ల, భవనముల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకలతో కలిసి ఫ్లైఓవర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... హైదరాబాద్ నగరంలో సమస్యల పరిష్కారానికి, విపత్తుల నిర్వహణకు హైడ్రా అనే నూతన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. మూసినది హైదరాబాద్ నగరానికి తలమానికమని, ప్రస్తుత మూసి అంటే ముక్కు మూసుకునే పరిస్థితి ఉందని, మూసినది అభివృద్ధి చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మూసినది అభివృద్ధికి త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేసి లక్షా50వేలకోట్లతో పనులను ప్రారంభించడం జరుగుతుందని, లండన్ థెమ్స్ నదిలా మూసి సుందరీకరిస్తామని అన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రపంచ పర్యాటకులు సందర్శించేలా మూసి అభివృద్ధికి ప్రణాళికలు స్దిద్ధం చేస్తామని, మూసి అభివృద్ధి చూడగానే ప్రజా ప్రభుత్వం గుర్తొచ్చేలా తీర్చిదిద్దుతామని అన్నారు హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేసుకోవడమే మన ముందున్న లక్ష్యమని, హైదరాబాద్ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. వచ్చే పదేళ్లలో హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దడానికి మీ అందరి సహకారం ఉండాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రోడ్లు భవనముల శాఖ స్పెషల్ సెక్రటరీ టూ గవర్నమెంట్ హరిచందన, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గన్ మిస్‌ఫైర్‌తో సిఐఎస్ఎఫ్ జవాన్ మృతి

## బిడిఎల్ పరిశ్రమలో విషాదం

**పటాన్‌చెరు, జులై 20, ప్రభాత వార్త:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని బారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. గన్ మిస్‌ఫైర్ కారణంగా జవాన్ మృతి చెందడంతో పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బీడీఎల్ పోలీస్ స్టేషన్ సీఐ స్వామి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లా అరకు మండలం జూనుతుల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు(37) సీఐఎస్ఎఫ్‌లో విధులు నిర్వహిస్తూ సంవత్సరం క్రితం బీడీఎల్ పరిశ్రమకు బదలీపై వచ్చి సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం ఉదయం 5:30 సమయంలో పరిశ్రమలోని వాచ్ టవర్ డ్యూటీ ముగించుకొని సిఐఎస్ఎఫ్ యూనిట్ బ్యారక్ లైన్‌లో బస్సు దిగే క్రమంలో చేతిలో ఉన్న ఎన్సాస్ రైఫిల్ మిస్‌ఫైర్ అయ్యింది. గన్‌లోని బుల్లెట్ నేరుగా గొంతులో నుండి తలలో దూసుకెళ్లి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ స్వామిగౌడ్ తెలిపారు.


**హైకోర్ట్ ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ**

హైదరాబాద్ వద్ద హైకోర్ట్ ఫర్ ది స్టేట్ ఆఫ్ తెలంగాణ యొక్క (మోడల్ నం.HP ప్రొలియన్ట్ DL 380) ఎనిమిది (08) HP సెర్వర్స్ కొరకు (తర్వాతి బిజినెస్ రోజు క్రింద) ఆన్-సైట్ వార్షిక నిర్వహణ చేపట్టడానికి HP అధీకృత సర్వీస్ ప్రొవైడర్స్ నుండి సీల్డ్ కొటేషన్‌లు కోరబడుతున్నవి. మరిన్ని ఎక్కువ వివరాలకు హైకోర్టు యొక్క వెబ్‌సైట్ https://tshc.gov.inలో క్యాప్షన్ "TENDERS" క్రింద దర్శించండి. కాగోరు బిడ్డర్‌లు తదుపరి సమాచారానికి నం.040-23446362 సంప్రదించవచ్చును.

సం/- రిజిస్ట్రార్ (ఐ.టి.)-కమ్-సెంట్రల్ ప్రాజెక్ట్ సమన్వయాధికారి

DIPR.No.345-DP/CL/Advt/1/2024-25, తేది: 20.07.2024



**OFFICE OF THE RECOVERY OFFICER - I/II**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)**
**1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001**

**DEMAND NOTICE**

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.

RC/658/2020 13-06-2024

**Union Bank of India**
Versus
**B Narasimha Reddy and Others**

To:
**(CD 1) B Narasimha Reddy,** R/o. Villa No.7 Villa Greens Gandipet, Hyderabad-500075.
**(CD 2) Mr. B. Nagi Reddy,** Plot No.13/8, Himagiri Colony, Gandhamguda, Hyderabad.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in OA/3499/2017 an amount of **Rs.2,20,47,796.59 (Rupees Two Crore Twenty Lakhs Forty Seven Thousands Seven Hundred Ninety Six and Paise Fifty Nine Only)** along with pendentellite and future interest @ 10% Simple Interest Yearly w.e.f. **08/08/2017** till realization and costs **Rs.1,50,000/- (Rupees One Lakh Fifty Thousands Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **05/08/2024 at 10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay:
(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: **13/06/2024**

**Sd/- Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-2)**


# నిరుద్యోగులపై ప్రభుత్వ నిరంకుశ వైఖరి వీడాలి

## వారికిచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి
## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
## బిజెవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ మహాధర్నా

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 20, ప్రభాతవార్త:** నిరుద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరి వీడాలని, నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిధిగా హాజరై కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ యువతన ఎన్నో త్యాగాలు, బలిదానాలు చేశారని, తెలంగాణ రాష్ట్రం కోసం సుమారు 1,500 మంది తెలంగాణ బిడ్డలు బలిదానమయ్యారని, అటువంటి అమరవీరుల ఆకాంక్షలను నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీలో పోలీసులు తుపాకులు ఎక్కుపెట్టి, లాఠీలు ఝులిపించగా సుష్మా స్వరాజ్‌గారు విద్యార్థుల ఆకాంక్షను, గుండె చప్పుడును పార్లమెంటులో వినిపించారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ యూత్ డిక్లరేషన్ పేరుతో నిరుద్యోగులకు అనేక రకాల హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక మోసం చేసిందని, ఏరు దాటేదాకా ఓడ మల్లన్న, ఏరు దాటాక బోడి మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ధ్వజ మెత్తారు. అతి తక్కువ వ్యవధిలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వాలు కర్నాటక లో సిద్ధరామయ్య, తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వాలేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లు అయ్యిందని, కేసీఆర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పిన విధంగానే కాంగ్రెస్‌కు కూడా ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. హామీలు నెరవేర్చేదాకా కాంగ్రెస్‌ను వదిలేది లేదని, హామీలు అమలుకై కాంగ్రెస్‌పై బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ



బిజెవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ మహాధర్నాలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, బీజేవైఎం నాయకులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

# నకిలీ కరెన్సీ నోట్ల ముఠా గుట్టురట్టు

## రూ.7.95 లక్షలు నకిలీ నోట్లు స్వాధీనం చేసుకున్న పోలీసులు
## వివరాలు వెల్లడించిన ఎస్పీ కె.నారాయణరెడ్డి

**వికారాబాద్, జులై 20, ప్రభాత వార్త:** నకిలీ కరెన్సీ నోట్లు తయారుచేసి, చెలా మణి చేస్తున్న ముఠా గుట్టును తాండూరు పోలీసులు రట్టు చేశారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ శుక్రవారం ఉదయం తాండూరులోని రైల్వేస్టేషన్ సమీపంలో బషీరాబాద్ మండలం ఇంద్రచెడ్‌కు చెందిన మండిగి చంద్రయ్య నకిలీనోట్లు చెలామణి చేస్తున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు తాండూరు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడు నేరాన్ని అంగీకరించాడన్నారు. చంద్రయ్యతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా సుంకరిపేటకు చెందిన ఇచ్చాపురం జగదీష్, అంబేద్కర్ కోనసీమ జిల్లా రాంచంద్రాపురం మండలం నరసరావుపేటకు చెందిన బడుగంటి వీర వెంకటరమణ, తూర్పు గోదావరి జిల్లా కిర్లంపూడి మండలం తమరాడకు చెందిన ప్రగల్లపాటి శివకుమార్ కలిసి నకిలీ కరెన్సీ నోట్లు తయారుచేసి చెలామణి చేసేవారు. జగదీశ్ గతంలో బ్యాంకు నిధుల దుర్వినియోగం కేసులో జైలుకెళ్లగా, వీర వెంకటరమణపై నకిలీ నోట్ల చలామణి, గంజాయి రవాణా కేసులు నమోదై జైలుకెళ్లారు. అక్కడ జగదీశ్‌లో పరిచయం కలిగింది. జైలులోనే నిందితులకు పరిచయం ఏర్పడి ముఠాగా ఏర్పడి నకిలీ నోట్ల చెలామణికి పాల్పడ్డారు. చంద్రయ్య ను విచారించగా మిగతా నిందితుల పేర్లను వెల్లడించినట్లు ఎస్పీ తెలిపారు. నింది తుల నుంచి 1,590 నకిలీ 500 రూపాయల నోట్లు స్వాధీనం చేసుకున్నామని, వాటి విలువ రూ.7.95 లక్షలు ఉంటుందని ఎస్పీ వెల్లడించాడు. అలాగే కంప్యూటర్, ప్రింటర్, పేపర్, రిబ్బన్, 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు.




నైరుతి రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడంతో దేశ వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు పడుతున్నాయి. దీంతో దేశంలో ప్రస్తుత ఖరీఫ్ సీజను వేగం పుంజుకుంది. వర్షాలతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. గత పక్షం రోజులుగా మెరుగైన రుతుపవనవర్షాల కారణంగా 57.5 మిలియన్ హెక్టార్లకు చేరుకుంది. వరి సాగు విస్తీర్ణం గత ఏడాది కంటే 20.75శాతం పెరిగి 11.50మిలియన్ హెక్టార్లకు చేరుకుంది. అదేవిధంగా నూనె గింజల సాగు విస్తీర్ణం 22 శాతం మేర గణనీయమైన వృద్ధిని నమోదుచేసింది. అయితే వృద్ధి రేటు అన్నిపంటల్లోనూ లేకపోవడం విశేషం. ముతక ధాన్యాల సాగు విస్తీర్ణం మాత్రం అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 7శాతం క్షీణించింది. ఇక ఇప్పటి వరకూ వర్షాల కోసం ఎదురుచూసిన అన్నదాతలకు గత పదిరోజుల నుండి భారీ వానలు కురుస్తుండటంతో ఖరీఫ్ సీజను పనులు ప్రారంభించారు. ఫలితంగా దేశంలో గత ఏడాది కంటే ఇప్పుడు ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణంలో భారీగా పెరుగుదల చోటు చేసుకుంది. అయితే గత పది రోజుల వరకూ కొన్ని రాష్ట్రాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసినా మొత్తంగా మోజార్టీ రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. జూన్ నెలలో దేశవ్యాప్తంగా సగటువర్షపాతంఐఎండీ అంచనాల కంటే 19 శాతం తగ్గింది. అలాగే జూలై నెల మొదటి వారం వరకూ దేశంలో రుతుపవనాల మందగమనం కారణంగా వర్షపాతం లోటు కన్పించింది. అయితే ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున వర్షాలు కురుస్తున్నాయి. కర్ణాటక, గోవా, అరుణాచల్‌ప్రదేశ్, మాహారాష్ట్రల్లో భారీవర్షాల కోసం ఇప్పటికే వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీచేసింది. అస్సాం, మేఘాలయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఆరెంజ్ అలెర్ట్ అమల్లోఉంది. ఇటీవల ముంబాయిలో భారీవర్షాలతో విధ్వంసం జరిగింది. అలాగే పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయలలో విస్తృతంగా వర్షాలు కురిశాయి.

# జోరుగా పంటల సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

నైరుతి రుతు పవనాలు, అల్పపీడన ప్రభావంతో దేశ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఖరీఫ్ సీజనులో పంటల సాగు జోరుగా సాగుతోంది. దీంతో 2024-25 ఖరీఫ్ సీజనులో సాగు విస్తీర్ణం 10.3 శాతం పెరిగింది. ఖరీఫ్ సీజనులో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ 14కోట్ల 37లక్షల 50 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 1 కోటి 23 లక్షల 75 వేల ఎకరాలున్న పప్పు ధాన్యాల సాగు, ఈ ఏడాది 1 కోటి 55 లక్షల 80 వేల ఎకరాలకు చేరింది. అలాగే గత ఏడాది ఇదే సమయానికి 2 కోట్ల 87 లక్షల ఎకరాలు ఉన్న నూనె గింజల సాగు, ఈ ఏడాది ఇప్పటికి 3 కోట్ల 51 లక్షల 07 వేల ఎకరాలకు చేరింది. ఇక దేశ వ్యాప్తంగా ఇంత వరకూ వరి 115.64 లక్షల హెక్టార్లలోను (గత ఏడాది ఇదే సమయానికి 95.78 లక్షల హెక్టార్లు), పప్పు ధాన్యాలు 62.32 హైక్టార్లు (49.50 లక్షల హెక్టార్లు), కంది 28.14 హెక్టార్లు (9.66లక్షలహెక్టార్లు), మినుములు 13.90 లక్షల హెక్టార్లు (12.75లక్షల హెక్టార్లు), పెసలు 15.79 లక్షల హెక్టార్లు (19.57 లక్షల హెక్టార్లు), ఇక శ్రీ అన్న, ఇతర ముడి ధాన్యాలు 97.64 లక్షల హెక్టార్లు, నూనె గింజలు 140.43 లక్షల హెక్టార్లు (115.08 లక్షల హెక్టర్లు), వేరుశెనగ 29.20 లక్షల హెక్టార్లు (28.27 లక్షల హెక్టార్లు), సోయాచిక్కుడు 108.10 లక్షల హెక్టార్లు (82.47 లక్షల హెక్టార్లు), నువ్వులు 3.21 లక్షల హెక్టార్లు (3.59లక్షల హెక్టార్లు), చెరకు 57.68 లక్షల హెక్టార్లు (56.86 లక్షల హెక్టార్లు), దేశవ్యాప్తంగా పత్తి ఈ ఖరీఫ్ సీజనులో ఇప్పటి వరకూ 95.79 లక్షల హెక్టార్లలో సాగు చేయగా, గత ఏడాది ఇదే సమయానికి 93.02 లక్షల హెక్టార్లలో వేశారు. కాగా తెలంగాణ వ్యాప్తంగా ఈ సీజనులో అంటే జూన్ 1 నుండి ఈ నెల 18వ తేదీవరకూ సాధారణం కంటే మించి వర్షపాతం నమోదైంది. ఈ కాలానికి రాష్ట్ర వ్యాప్తంగా సగటున 251.4 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 285.5 మిల్లీ మీటర్లు నమోదైంది. గద్వాల జిల్లా (170 శాతం), వనపర్తి (181 శాతం), నారాయణ్‌పేట్ (156శాతం), ఖమ్మం (129 శాతం)జిల్లాల్లో అత్యంత అత్యధిక వర్షపాతం చోటు చేసుకుంది. అలాగే కరీంనగర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ జిల్లాలో అత్యధిక వర్షపాతం, మరో 21 జిల్లాలోనసాధారణ వర్షపాతం రికార్డయింది. అయితే కామారెడ్డి జిల్లా (-24 శాతం), మెదక్ (-25 శాతం) జిల్లాలో మాత్రం లోటు వర్షపాతం చోటు చేసుకుంది. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్ (వానాకాలం) సాగు జోరుగా సాగుతోంది. రాష్ట్రం మొత్తం మీద 1 కోటి 29 లక్షల 32



వేల 310 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, ఈ నెల 18వ తేదీ వరకూ 46.73 శాతం మేర 60 లక్షల 42 వేల 669 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గతఏడాది ఇదే కాలానికి 60 లక్షల 69 వేల 912 ఎకరాల్లో సాగైంది. వీటిలో వరి, జొన్న, మొక్కజొన్న, రాగి, కంది, మినుము, పెసర, శనగ తదితర ఆహార ధన్యాల సాగు 19.84 శాతం చొప్పున 14 లక్షల 39 వేల 611 ఎకరాల్లో సాగయ్యాయి. అలాగే సన్‌ఫ్లవర్, సోయాబీన్ తదిర ఆయిల్ పంటల సాగు 73.82 శాతం మేర 3 లక్షల 54 వేల 187 ఎకరాల్లో, పత్తి, చెరకు తదితర వాణిజ్య పంటలు 450.29 శాతంమేర 3లక్షల 90 వేల 288 ఎకరాల్లో వేయడం జరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 12.21 శాతం మేర 6 లక్షల 98 వేల 005 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. మొక్కజొన్న 50.88 శాతంగా 3 లక్షల 10 వేల 063 ఎకరాల్లో, కంది 47.70శాతం మేర 3లక్షల 39 వేల 200ఎకరాల్లోను, సోయాబీన్ 80.71 శాతంగా 3లక్షల 46 వేల 632 ఎకరాల్లోను, పత్తి 76.11 శాతం చొప్పున 38 లక్షల 42 వేల 676 ఎకరాల్లో సాగైంది. రాష్ట్రంలో అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 100 శాతం సాగు కాగా, 75శాతం నుండి 90 శాతం మధ్యలో ఆసిఫాబాద్ (3 లక్షల 60 వేల 055 ఎకరాలు), నిజామాబాద్ (3 లక్షల 99 వేల 013 ఎకరాలు) జిల్లాలు ఉన్నాయి. 50 శాతం నుండి 74 శాతం వరకూ సాగు జరిగిన జిల్లాల్లో మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, నారాయణ్‌పేట్ జిల్లాలు ఉన్నాయి. అయితే అత్యల్పంగా వనపర్తి జిల్లాలో 11.08 శాతం, సూర్యాపేట్‌లో 16.78 శాతం, మల్కాజిగిరిలో 17.56 శాతం, ములుగు 16.48 శాతం, కరీంనగర్ జిల్లాలు 19.84 శాతం మేర మాత్రమే వివిధ పంటలు సాగయ్యాయి. కాగా ఆంధ్రప్రదేశ్‌లో పోయిన ఏడాదితో పోలిస్తే ఈఖరీఫ్ సీజనులో సాగు దిగుబడితోపాటు, సాగు విస్తీర్ణం కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ చెబుతోంది. గతఏడాది కంటే ఈసీజనులో మరో 4 లక్షల ఎకరాల్లో అదనంగా సాగవుతుందని అంచనా. ఈ నేపథ్యంలో ఈఖరీఫ్ సీజనులో మొత్తం 85.65 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని, తద్వారా 167.15 లక్షల టన్నుల ఆహారఉత్పత్తి జరుగుతుందని వ్యవసాయశాఖ ఖరీఫ్ ప్రణాళికలో పేర్కొంది. కాగా రాష్ట్రంలో వారంరోజుల వరకూ సాధారణ వర్షపాతం 134.1 మిల్లీ మీటర్లకు గాను 189.5మిల్లీ మీటర్లు నమోదైంది. 41.3 శాతం ఎక్కువకాగా, తాజాగా అది70 శాతానికి చేరింది. రాష్ట్రంలోని పశ్చిమగోదావరి, ఏలూరు, నెల్లూరు, నంద్యాల, అమలాపురం, సత్యసాయి అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, తూర్పుగోదావరి జిల్లాల్లో 60 శాతం పైగా వర్షపాతం రికార్డు కాగా, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూల్, వైఎస్సార్ కడప జిల్లాల్ల 20 నుండి 59 శాతం పైగా వర్షపాతం చోటు చేసుకుంది. మిగిలిన జిల్లాల్లో ఒకటి రెండు మినహా మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. రాష్ట్రం మొత్తంమీద గతవారం వరకూ 68శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ విస్తీర్ణం 85 లక్షల 65 వేల ఎకరాలు కాగా, 11లక్షల 27వేల 500ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయడం జరిగింది. వీటిలో ఆహార ధాన్యాలు 92 శాతం మేర 6లక్షల 50 వేల ఎకరాలు, ఆయిల్ పంటలు 2 లక్షల 17వేల 500ఎకరాల్లో సాగు చేశారు. ఈ పంటల్లో వరి 4 లక్షల 12వేల 500 ఎకరాల్లోను, పత్తి 2 లక్షల 37 వేల 500 ఎకరాలు, కంది 1లక్షా 10వేల ఎకరాల్లో సాగయ్యాయి. మరోవైపు ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో ఖరీఫ్ సాగుమరింత జోరుగా సాగుతోంది. వచ్చే పది పదిహేను రోజుల్లో ఖరీఫ్‌నాట్లు పూర్తవుతాయనే అంచనాలతో రెండు ప్రభుత్వాలు ఉన్నాయి. ●

# ఎదురు గాలి!

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవంటారు. పార్టీల్లో కూడా అంతే. సమానస్థాయి కలిగిన ఇద్దరు నేతలు పక్కపక్కన ఇమడలేరు. వారిద్దరు ఎంతో సయోధ్యతో ఉన్నట్లు పైకి కనిపించినా, కాళ్ల కింద తేళ్లు కదులుతూనే ఉంటాయి. ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలను చూస్తేఅదే అభిప్రాయం కలుగుతుంది. యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో యుపి రాజకీయంపైకి అంతా సవ్యంగానే కనిపించినా, చాపకింద నీరు చాలాకాలం నుంచే ప్రవహిస్తోంది. తాజా లోక్‌సభ ఎన్నికల తర్వాత అది ఇప్పుడు పెల్లుబుకుతోంది. పార్టీలోను, ప్రభుత్వంలోను తనకు వ్యతిరేకంగా పెరుగుతున్న అసమ్మతిని యోగి ఏమీ పట్టించుకోనట్లు కనిపించినా, ఆయన వ్యవహరిస్తున్న తీరు అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. డిప్యూటీ సిఎంగా ఉన్న కేశవ్ ప్రసాద్ మౌర్యతో చాలాకాలం నుంచి విభేదాలు ఉన్నా అధిష్ఠానం 'చల్లని చూపు' తనపైనే ఉన్నట్లు యోగి అనుకొని తనస్థానం పదిలమే అని భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు అధిష్టానం చూపు మౌర్యపై కూడా పడుతున్నదని తెలియడంతో కాలికింద నేల కదులుతున్నట్లు వణుకుతున్నారు. రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజులుగా సంభవిస్తున్న రాజకీయ పరిణామాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దానికితోడు ప్రతిపక్ష ఎస్‌పి అధినేత అయిన అఖిలేష్ యాదవ్ 'వర్షాకాల ఆఫర్లు' ప్రకటిస్తుండడం యోగిని మరింత వణికిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇటీవలి లోక్‌సభ ఫలితాలలో యుపిలో బిజెపి వెనుకడుగులు చాలా వేసింది. ఒకప్పటి కాంగ్రెస్ కంచుకోట కొన్ని సంవత్సరాలుగా బిజెపికి అంకపేటిలా ఉన్నా, లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ప్రతికూల ఫలితాలు సమీకరణాలు మారిపోయేట్లు చేస్తోంది. దేశంలో అత్యధికంగా 80లోక్‌సభ స్థానాలున్న యుపిలో బిజెపి కొంతకాలం నుంచి ఎదురులేని విజయకేతనం ఎగురవేస్తోంది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా 62 స్థానాలు గెలుచుకొన్న బిజెపి ఈసారి 33 స్థానాలకే పరిమితమైంది. బిజెపి కంటే సమాజ్‌వాది పార్టీకి ఎక్కువ సీట్లు రావడం 'కమల నాథు'లను కలచివేస్తోంది. యుపిలో బిజెపి ప్రతికూలత ఎంతవరకు వెళ్లిందంటే వారణాసిలో ప్రధాని మోడీ గెలిచినా ఆయనకు లభించిన ఓట్ల ఆధిక్యత కూడా బాగా పడిపోయింది. 2014లో ఇదే నియోజకవర్గం నుండి 3.71 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించిన ప్రధాని 2019ఎన్నికల్లో ఆ ఆధిక్యతను 4.77 లక్షల ఓట్లకు పెంచుకున్నారు. నిజానికి ఈ సారి అంతకంటే ఆధిక్యత లభించగలదనే అనుకున్నారు. కానీ ప్రధాని ఆధిక్యత కూడా అనూహ్యంగా 1.52లక్షల ఓట్లకు పడిపోయింది. ఇదే పరిస్థితి రాష్ట్రమంతా కనిపించింది. సీట్లు గణనీయంగా తగ్గిపోవడమేగాక, గెలిచిన అభ్యర్థుల ఆధిక్యత కూడా చాలా తక్కువగా కనిపించింది. ఆ కారణంగా ఎన్నికల ఫలితాల తరువాత నుంచి యోగి వ్యతిరేక పవనాలు కూడా బలంగా వీస్తున్నాయి. ముఖ్యమంత్రిఅనుసరించిన ఒంటెద్దు పోకడ వల్లనే రాష్ట్రంలో పార్టీ పరిస్థితి క్షీణించిందనీ, తనకు అవకాశమిస్తే పార్టీని తిరిగి బలోపేతం చేస్తాననీమౌర్య అధిష్ఠానం వద్ద విన్నవించుకున్నారనీ, ఆమాటలు నమ్మిన బిజెపి అగ్రనేతలు రాష్ట్రంలో యోగి సారథ్యాన్ని తప్పించడానికి పావులు కదుపుతున్నారనీ విశ్వసనీయంగా తెలుస్తోంది. రాష్ట్రంలో బిజెపికి 29 సీట్లు తగ్గడానికి కారణం ఏమిటని 'మథనం' ప్రారంభించిన అధిష్టానానికి యోగి ఎదురుగా కనిపిస్తుండడంతో ఆయన లక్ష్యంగానే ఇప్పుడు ప్రతి అడుగు వేస్తున్నట్లు కూడా కనిపిస్తోంది. పది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు సమీపిస్తుండడంతో నాయకత్వం మార్పు తప్పదనే పరిస్థితి తలెత్తుతోంది. రాష్ట్రబిజెపి అధ్యక్షుడుగా ఉన్న భూపేందర్ చౌదరిని కూడా మార్చుతారనే ఊహాగానాలు అధికమవడంతో యోగి మార్పు కూడా అనివార్యమనే అనిపి స్తోంది. ఎనిమిదిశాతం ఓట్లను కూడా కోల్పోవడం పార్టీ అధిష్ఠానాన్ని మరింత కలవరపెడుతున్నట్లుగా ఉంది. యోగి ఆధ్వర్యంలో ఇంతకుముందు జరిగిన నాలుగు ఎన్నికలలో మంచి ఫలితాలే వచ్చా యి. ప్రధాని మోడీకి యోగి చాలా ఆత్మీయుడనే ప్రచారం కూడా జరిగింది. బహుశా అదే ఇప్పుడు యోగికి ప్రతిబంధకమవుతున్నట్లుగా భావిస్తున్నారు. మోడీ అండ చూసుకొని యోగి రాష్ట్రంలో పార్టీ భవిష్యత్తును పట్టించుకోలేదనీ, అందుకే సమాజ్‌వాది పార్టీ మళ్లీ బలపడిందనీ అంటున్నారు. యోగికి వ్యతిరేకంగా విమర్శలు ఎక్కువవడం తో ఆయనకు ఊపిరి సలపని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో మౌర్య తన స్థానాన్ని పెంచు కోవడానికి పావులు కదుపుతూండడంతో అది యోగికి కొత్త తలనొప్పిగా మారింది. నాలుగు రోజుల క్రితం మౌర్య ఢిల్లీ వెళ్లి అధిష్టాన వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత 'ప్రభుత్వం కంటె పార్టీయే గొప్ప' అంటూ వ్యాఖ్యానించడం కూడా సంచలనం సృష్టిస్తోంది. యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశించే ఆయన ఆ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేబినెట్ సమావేశాలకు హాజరు కాకుండా ఢిల్లీ వెళ్లి పెద్దలను కలవడానికే మౌర్య ప్రాధాన్యమివ్వడం కూడా అనేక అనుమానాలు కలిగిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్లపైగా వ్యవధి ఉన్నా, ఇప్పటినుంచే తగిన చర్యలు తీసుకోవాలనీ, భూపేంద్ర చౌదరి స్థానంలో మరొకసారి పార్టీ అధ్యక్షుని చేయాలనీ పార్టీ అధిష్ఠానం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. జాట్ సామాజిక వర్గానికి చెందిన భూపేంద్ర చౌదరి స్థానంలో ఒక ఒబిసి నేతకు పార్టీపగ్గాలు అప్పగించే విషయం ఆలోచిస్తున్నట్లుగా కూడా తెలుస్తోంది. 2017లో పార్టీ సారధిగా ఉన్న మౌర్యకే తిరిగిపార్టీ పగ్గాలు అప్పగించవచ్చని కూడా కొందరు భావిస్తున్నారు. ఈ సమయంలో అఖిలేష్ 'బిజెపి నుంచి 100మంది బయటకు రండి, కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేద్దాం' అని పిలుపు నివ్వడం కూడా కలకలం సృష్టిస్తోంది. ఎస్పీకిప్రస్తుతం 111 మంది సభ్యుల బలం ఉంది. అఖిలేష్ ఈ ఆఫర్ మౌర్యకు ఉద్దేశించి చేసినట్లుగానే చెబుతున్నారు. యోగిపట్ల వ్యతిరేకతతో ఉన్న మౌర్య పార్టీలో అటువంటి చీలికకు సిద్ధపడతారా? అన్నది సందేహమే అయినా, ఏమో! ఒక ఒరలో ఇమడలేనప్పుడు ఎవరు ఎంతకైనా సిద్ధపడవచ్చు. లేక బిజెపి అధిష్ఠానమే రాష్ట్ర నాయకత్వంలో మార్పులు చేయవచ్చు. చెప్పలేం. ●



యోగి ఆదిత్యనాథ్

# ఇసి నాయకత్వం ఆమెకే!

యూరోపియన్ యూనియన్

**గన్ని మోహన్**

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన యూరోపియన్ కమిషన్‌కు అధ్యక్షురాలిగా ఉర్సులా వాన్ డెర్‌లేయన్ రెండోసారి ఎన్నికయ్యారు. ఖండాంతర రక్షణ కూటమిని సృష్టించి యూరోప్ హరిత పరివర్తనం కోసం కృషిచేస్తానన్న హామీలతో ఆమె ఈ వారాంతంలో రెండోసారి ఎన్నికయ్యారు. ఐరోపా కూటమి శక్తివంతమైన కార్యనిర్వాహక సంఘంలో ఐదేళ్లకాలానికి వాన్‌డెర్‌లేయన్ దాఖలుచేసిన బిడ్‌కు ఐరోపా పార్లమెంటు సభ్యులు మద్దతు లభించింది. 720మంది సభ్యులున్న ఛాంబర్‌లో నిర్వహించిన రహస్య బ్యాలెట్‌లో ఆమెకు అనుకూలంగా 401ఓట్లు రావడం గమనార్హం. వ్యతిరేకత కూడా గణనీయంగానే వ్యక్తమైంది ఆమెకు వ్యతిరేకంగా 284 ఓట్లు వచ్చాయంటే గణనీయంగా వ్యతిరేకత ఉన్నదని ఒప్పుకోవాల్సిందే. అప్పటి ఐరోపా కమిషన్ అధ్యక్షుడు జీన్‌క్లాడ్ జంకర్‌నుంచి 2019 డిసెంబరు ఒకటవ తేదీ ఆమె యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. జర్మనీ రక్షణమంత్రిగా ఏంజెల్లా మెర్కెల్ ప్రభుత్వంలోపనిచేసిన ఆమె అంతకుముందు కార్మిక, సాంఘికసంక్షేమ వ్యవహారాల మంత్రిగాను, కుటుంబ వ్యవహారాలు, సీనియర్ సిటిజన్లు, మహిళలు యువజన వ్యవహారాల మంత్రిగాకూడా సమర్థవంతంగా పనిచేసారు. బెల్జియంలోని లెక్సెల్లెస్‌లో 1958 అక్టోబరు 8న జన్మించిన ఆమె స్వతహాగా జర్మన్. 1990వరకూ క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ పార్టీలోపే కొనసాగారు. ఇతరత్రా యూరోపియన్ పీపుల్స్‌పార్టీలో కూడా ఆమె ప్రాతినిధ్యం ఉంది. ఉన్నత విద్యావంతురాలైన ఆమె రాజకీయాల్లో విభిన్న కేడర్లలో రాణించారు. గొట్టిన్‌జెన్ యూనివర్సిడీ, మున్‌స్టర్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్‌ఎకనామిక్స్ వంటి ఉన్నత సంస్థల్లో అభ్యసించిన ఆమె రాజకీయ నేతగాను, మంచి ఫిజిషియన్‌గాను, పరిశోధక ప్రముఖురాలిగా పేరుపొందారు. రాజకీయనేపథ్యంఉన్న కుటుంబం నుంచే వచ్చిన ఆమె ప్రజాజీవితంలో కొత్తగా అడుగులు వేయాల్సిన అవసరం లేకపోయింది. ఆమె తండ్రి సహాయ ప్రధానిగా కూడా పనిచేసారు. ఈ రాజకీయ నేపథ్యంతోనే ఇప్పుడు వాండర్‌లేయన్ కూడా ఐరోపాకమిషన్‌లో రాణిస్తున్నారు. 1990 లోనే జర్మనీలోని అతిపెద్ద పార్టీ క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్‌లో చేరిన ఆమె అంచలంచెలుగా ఎదిగారు. విదేశీ ఉద్యోగులకు ఎదురవుతున్న ఇమ్మిగ్రేషన్ అడ్డంకులను తొలగించేందుకు కూడా ఆమె విశేష కృషిచేసారు. జర్మనీ కొలువుల్లో నిపుణులు రావాలన్న లక్ష్యంతోనే ఆమె వలస విధానాల్లోని అడ్డంకులను సడలించేందుకు కృషిచేసారు. 2010 జర్మనీ అధ్యక్ష ఎన్నికల్లో వాండర్‌లేయన్ పేరును కూడా పరిశీలించారు. అయితే నాటి అధికారి సిడియు పార్టీలు జర్మనీ అధ్యక్షునిగా అనూహ్యంగా క్రిస్టియన్ వూల్ఫ్ పేరును తీసుకురావడంతో ఆమె వెనక్కితగ్గాల్సి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న ఆర్థికసవాళ్లు, వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రతో ఎదురవుతున్న సవాళ్ల వంటివాటిపై ఆమె ప్రకటించిన ధృఢసంకల్పానికి ఐరోపా కూటమి నేతలు సంఘీభావం ప్రదర్శించారు. వచ్చే ఐదుదశాబ్దాలపాటు ప్రపంచంమొత్తం ఐరోపాను తలుచు కునేవిధంగా వచ్చే ఐదేళ్లలోనే కూటమి ప్రగతికి కృషిచేస్తానని ప్రకటించారు. మనంతట మనమే మన భవిష్యత్తును అభివృద్ధి వైపు మలుచుకుందా మా లేక ఎవరో మరొకరికి మన భవిష్యత్తును మలిచే అవకాశం ఇస్తామా అంటూ ఆమె ఇచ్చిన సందేశానికి యూరోపియన్లు ఆకర్షితులయినట్లే భావించాలి. అన్నింటికంటే ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ ఆర్థిక వ్యవస్థపై ప్రధానంగా చూపిస్తున్న వాతావరణ మార్పులపై విశేష కృషి చేయాల్సిన అవసరం ఉందని, వామపక్ష గ్రూపులు, లిబరల్‌గ్రూపుల్లోని ప్రజాప్రతినిధులు సైతం తనకు కలిసివస్తే సవాళ్ల సునాయాసంగా అధిగ మిస్తామంటూ వాండర్‌లేయన్ పిలుపునిచ్చారు. అక్కడితో ఆగకుండా రష్యాదండయాత్ర కొనసాగించినంత కాలం ఐరోపాకూటమి ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తుందని, యూరోప్ స్వేచ్ఛ, శాంతి సామరస్య వాతావరణం కోసం రక్షణరంగంలో మరింతగా పెట్టుబడులు పెంచాలనికూడా నిర్ణయించారు. జర్మనీ మాజీ రక్షణమంత్రి అయిన వాండర్‌లేయన్ ఒక కొత్త యూరోపియన్‌డిఫెన్స్ యూనియన్ సృష్టించాలన్న లక్ష్యంతో ఉన్నట్లు ఆమె ప్రసంగం స్ఫూరింపచేసింది. ఆమె లక్ష్యాలను అప్పటికప్పుడు పరిశీలించిన రష్యా ఇది కేవలం సైనికీకరణ మాత్రమేనని, ఘర్షణలకు ఆజ్యంపోస్తున్నారన్న విమర్శలు కూడాచేసింది. అయినా కూడా వాండర్‌లేయన్ లెక్కచేయలేదు. రష్యాపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న వాండర్‌లేయన్ హంగరీ ప్రధాని విక్టర్ ఓర్బాన్ ఇటీవల రష్యా పర్యటనకు వెళ్లి ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలవడం కూడా ఆమెతీవ్రంగా వ్యతిరేకించారు. ఇది కేవలం రష్యా అధ్యక్షుడిని ప్రసన్నం చేసుకునే ధోరణి మాత్రమేనన్న ఆమె వ్యాఖ్యలకు ఐరోపా కమిషన్ ప్రజాప్రతినిధులు పెద్దపెట్టున మద్దతు ప్రకటించారు. యూరోప్‌లో రక్షణవిధానం జాతీయ ప్రభుత్వాల కూటమినాటో కేంద్రస్థావరంగా కొనసాగుతుంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని పరిగణనలోనికి తీసుకుంటే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్ గెలిస్తే యూరోప్ తన రక్షణకోసం అమెరికాపై ఎంతవరకూ ఆధారపడగలదనే అనిశ్చితి నెలకొంటున్నది. ఈ పరిస్థితిని అధిగమించేందుకే పటిష్టమైన యూరోపియన్ డిఫెన్స్‌రంగాన్ని ఏర్పాటు చేసేందుకు వాండర్‌లే యన్ కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. హరిత వాతావరణ ఏర్పాటు కోసం అవిరళ కృషిచేస్తామన్న వాండర్‌లేయన్‌కు మెజార్టీ రావాలంటే 361ఓట్లు అవసరమైతేఆమెకు 401సీట్లు వచ్చాయి. 27 దేశాల కూటమిలో తుదివిడత ఎన్నికలు కూడా జరగాల్సి ఉంది. చివరి విడత ఓటింగ్‌కు ముందు ఈ కమిషనర్ల టీమ్ నియామకం జరగాల్సి రావడంతో ఈ ఎన్నిక కూడా వాండర్‌లేయన్‌కు నల్లేరుమీద నడకేనని నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు. ●



ఉర్సులా వాండర్‌లేయన్

# నైపుణ్యమే ఉపాధి అవకాశాలకు పునాది



సుంకవల్లి సత్తిరాజు

చిత్తశుద్ధితో లక్ష్యాన్ని ఛేధించగలిగే నైపుణ్యం అలవడితే క్లిష్టమైన కార్యాన్ని సైతం పట్టుదలతో సాధించగలం. అసాధ్యం అనుకున్న పనిని సైతం సుసాధ్యం చేయగల ప్రతిభను 'నైపుణ్యం' లేదా నేర్పరితనం అంటారు. ఇలాంటి నేర్పరితనాన్ని వర్తమాన విద్యావ్యవస్థకు అన్వయిస్తే, ఫలితాలు అద్భుతంగా ఉంటాయనడంలో సందేహం లేదు. చదువు లేకపోయినా గతంలో ఏదో విధంగా జీవించే పరిస్థితులుండేవి. ప్రస్తుత పరిస్థితుల్లో చదువులేకపోతే, బతుకుభారం మోయడం కష్టం. చదువుకు ఉపాధికి మధ్య అవినాభావ సంబంధం ఏర్పడిన వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో నాణ్యమైన ప్రమాణాలతో విద్యనభ్యసించి నైపుణ్యాలను కలిగి ఉంటేనే ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. విద్యార్థి దశ నుండే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. ఉపాధికి అవసరమైన పాఠ్యాంశాలను క్రమశిక్షణతో కూడిన ప్రణాళికతో నేర్చుకోవాలి. ప్రతినిత్యం విద్యను వినూత్నంగా తీర్చిదిద్దాలి. వర్తమాన ప్రపంచంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు తీసుకురావాలి. నవ ప్రపంచ నిర్మాణంలో యువత పాత్ర కీలకమైనది. ప్రతి వ్యవస్థ నైపుణ్యతతో కూడకుని ఉండాలి. మంచి ఉద్యోగాలు సంపాదించడానికి, తాము ఆర్థికంగా ఎదిగి, మరో పది మందికి ఉద్యోగాలు కల్పించడానికి నాణ్యతగల విద్యతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ప్రపంచంలో అపర కుబేరులుగా ఎదిగిన అనేక మంది ప్రముఖులు సాధారణ ఉద్యోగాలు చేస్తూనే, తమలో ఉన్న నైపుణ్యాల ఆధారంగా సిఇఓలుగా రాణిస్తున్న సంగతి విదితమే. దీనికి కారణం వారిలోని నైపుణ్యాలే కాబట్టి. నేటి యువతలో స్కిల్స్ పెంపొందించడానికి ఉత్తమమైన శిక్షణ నివ్వాలి. విద్యావ్యవస్థలో ఎప్పటికప్పుడు సంస్కరణలు చేపడితేనే, నాణ్యమైన చదువులు అందుబాటులోకి వస్తాయి. భారతదేశంలో పూర్వకాలంలోనే క్రమశిక్షణతో కూడిన విద్య అందించబడింది. అయితే అప్పటి పరిస్థితుల్లో నీతి, ధర్మం, న్యాయం వంటి అంశాలతో విద్యాబోధన జరిగేది. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం, క్రమశిక్షణతో మెలగడం, సత్ప్రవర్తన, మానవీయ విలువలు నాటి విద్యావ్యవస్థలో బోధించబడేవి. కులవృత్తుల మనుగడ సాగిన నాటి కాలంలో కుటుంబాల పోషణ పెద్ద ఇబ్బందిగా ఉండేదికాదు. దాతృత్వ లక్షణాలు మెండుగా ఉండడంతో ఆర్థిక లేమిగల వారికి వివిధ రూపాల్లో ఆర్థికసహాయం లభించేది. ఇప్పటి మాదిరిగా కరెన్సీలో కాకుండా వస్తురూపంలోప్రజల మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగేవి. అయితే అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. నేటి శాస్త్రసాంకేతిక యుగంలో వెల్లువెత్తిన విప్లవాత్మక మార్పుల వలన ప్రపంచం ఎంతగానో మారిపోయింది. జనాభా విపరీతంగా పెరిగింది. అప్పట్లో ఉన్న కులవృత్తులు అంతరించిపోయాయి. పెరిగిన జనాభాకు విద్య, ఉపాధి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాలకు భారంగా మారింది. నేటి కాలంలో ఉపాధి అవకాశాలు పెరిగినప్పటికీ చదువుల్లో నాణ్యత కొరవడడంతో అవకాశాలు అందుకోవడంలో యువత విఫలమవుతున్నది. నాణ్యమైన విద్య కేవలం ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారికి మాత్రమే లభ్యమవుతున్నది. ప్రభుత్వ విద్య అంతంత మాత్రంగానే ఉన్నట్టుగా విద్యారంగ నిపుణులు భావిస్తున్నారు. కేవలం ఆర్థిక స్తోమత లేనివారే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, విద్యాప్రమాణాలు పడిపోతున్నాయని విశ్లేషకుల వాదన. ప్రభుత్వ ప్రోత్సాహాలు లేకపోతే దాదాపు ప్రభుత్వ విద్య అంతరించినట్టేనన్న భావన ఏర్పడింది. అయితే కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్నత విద్యాప్రమాణాలు గల పాఠశాలవిద్య లభ్యంకావడం గమనార్హం. కేవలం కంఠస్థం చేయడం వలన ప్రతిభ అలవడదు. ఉత్తమ విద్యాబోధనతోపాటు పరిశీలన, పరిశోధన వంటి అంశాలు చదువుల్లో మిళితం చేస్తేనే నైపుణ్యం పెరుగుతుంది. ముఖ్యంగా హైస్కూల్ స్థాయి నుండి డిగ్రీ, పి.జిస్థాయి వరకు అత్యున్నత ప్రమాణాలతో గల విద్య బోధించాలి. నైపుణ్యాలు లేని చదువులు కేవలం పట్టాలను మాత్రమే



ప్రసాదించగలవు. ప్రతిభను అందించలేవు. అన్ని రంగాలు నైపుణ్యత గల యువతకోసం అన్వేషిస్తున్నాయి. ఈ దశలో యువతకు శిక్షణనిచ్చి నైపుణ్యాలను పెంపొందించాలి. ఈ సందర్భంగా మనదేశంలోను, విదేశాల్లోను విద్యాప్రమాణాల గురించి, విద్యావ్యవస్థల తీరుతెన్నుల గురించి విశ్లేషణ జరగాలి. ఎన్నో ఉన్నత ప్రమాణాలు గలవిద్యాసంస్థలు అమెరికాలో ఉన్నాయని అంతర్జాతీయ ప్రమాణాలు గల విశ్వవిద్యాలయాలున్నాయని పలు వార్తా కథనాలు సూచిస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం తన స్థూల జాతీయోత్పత్తిలో ఆరు శాతం పైగా విద్యపై ఖర్చు చేస్తున్నది. కిండర్ గార్డెన్ నుండి ప్రాథమిక స్థాయి, ఆ పైస్థాయి వరకు ప్రతీ ఉపాధ్యాయుడు కేవలం 15 మందికి మాత్రమే ప్రభుత్వపాఠశాలల్లో విద్యాబోధన చేయడం జరుగుతున్నది. ప్రైవేట్ యాజమాన్యం నిర్వహించే పాఠశాలల్లో సుమారు 12 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడున్నాడు. మంది పెరిగితే మజ్జిగ పలచనబడుతుందన్న చందంగా విద్యార్థుల సంఖ్య పెరిగి, బోధనా సిబ్బంది తగ్గితే, విద్యార్థులపై శ్రద్ధపెట్టలేరు. కాబట్టి విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి హేతుబద్ధంగా ఉండాలి. అమెరికాలో ప్రీస్కూల్, ప్రైమరీ, మాధ్యమిక, ఉన్నత విద్యతో కూడిన నాలుగంచెల విద్యావ్యవస్థ అమల్లో ఉంది. అమెరికా విద్యావ్యవస్థలో ప్రయోగాత్మకమైన పద్ధతికి ప్రాధాన్యతనిస్తారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్ వంటి అంశాలతోపాటు ఆరోగ్యవంతమైన సమాజం కోసం పోషకాహారం గురించి, లైంగిక విజ్ఞానం గురించి తప్పనిసరిగా బోధిస్తారు. అమెరికాలో కిండర్ గార్డెన్ తప్పనిసరి. ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేయడానికి కె.జి విద్యాభ్యాసం తప్పనిసరి. ఆరో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు మిడిల్ స్కూల్, ఏడు నుంచి తొమ్మిదవతరగతి వరకు జూనియర్ హైస్కూల్ ఉంటుంది. సెకండరీ విద్యలో చివరిస్థాయి సీనియర్ హైస్కూల్. విశ్వవిద్యాలయాల్లో ఉన్నతమైన ప్రమాణాలు పాటిస్తుండడంతో పలు దేశాలు ఉన్నత చదువుల కోసం అమెరికాను ఆశ్రయిస్తున్నారు. అమెరికా విద్యావ్యవస్థలో పఠనానికి, పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తారు. ఉన్నత స్థాయిలో విద్యార్థుల మధ్య చర్చలకు వీలు కల్పిస్తారు. దీనివలన విద్యార్థుల్లో భయంలేకుండా మాట్లాడగలిగే సామర్థ్యం, నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు అలవడతాయి. ఉద్యోగాలు పొందడానికే కాదు ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఎదగడానికి అమెరికా విద్యావ్యవస్థ దోహదపడుతున్నది. అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించే వారికి యేటా 25 లక్షలనుండి 50లక్షలవరకు ఖర్చవుతుంది. అమెరికా, యు.కె, జర్మనీ, కెనడా, ఫ్రాన్స్ వంటి దేశాలు అత్యుత్తమ విద్యావ్యవస్థను కలిగి ఉన్నాయి. ప్రపంచంలోని 150 అత్యుత్తమ విద్యాసంస్థల్లో ముంబయి, ఢిల్లీ, ఐఐటిలు స్థానం సంపాదించుకున్నాయి. ఐర్లాండ్, సింగపూర్, దక్షిణ కొరియాల కంటే ఉత్తమ విద్యావ్యవస్థలో చైనా వెనుకబడి ఉంది. ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో చైనా 100వ స్థానంలో ఉన్నట్టు కొన్ని గణాంకాలు సూచిస్తున్నాయి. ఉత్తమ విద్యను ప్రదర్శించే దేశాల్లో భారత్ 33వ స్థానంలోఉన్నట్లు కొన్ని నివేదికల వలన తెలుస్తున్నది. ఈ విషయంలో చైనా 65వస్థానంలో ఉన్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఉత్తర ఐర్లాండ్‌లో 16 సంవత్సరాల వయస్సుగల వారందరికీ విద్యను తప్పనిసరి చేశారు. ఇంగ్లాండ్‌లో 18 సంవత్సరాలలోపు గల వారికి నిర్బంధ విద్య అమలులో ఉంటుంది. చైనాలో ప్రతి ఒక్కరికీ తొమ్మిది సంవత్సరాల పాటు నిర్బంధ విద్య అమలులో ఉంటుంది. భారతదేశం లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 10:3 నిష్పత్తిలో ఉన్నాయి. 2023-24 విద్యా సంవత్సరం నుండి భారతదేశంలో కొత్త విద్యావిధానం అమల్లోకి వచ్చింది. నూతన విద్యావిధానంలో 5+3+3+4 రూపంలో నాలుగుదశల నిర్మాణానికి రూపకల్పన జరిగింది. గతంలో ఐదోవతరగతి వరకు ప్రాథమిక విద్యకొనసాగింది. ప్రాథమిక విద్యలోని కొన్నితరగతులను హైస్కూల్ విద్యలో విలీనం చేయడంవలన చిన్నవయసు గల బాలలంతా తరగతి గదివరకు ఒకే వయసుగల బాలలతో విద్యాభ్యాసం చేస్తున్నప్పటికీ మిగిలిన సమయాల్లో హైస్కూల్ వాతావరణంలో తమకంటే పెద్ద వయసు గల బాలబాలికల మధ్య ఇమడగలరా? ఏదిఏమైనప్పటికీ భారతదేశంలో విద్యావ్యవస్థ మెరుగుదల కోసం మరిన్ని వినూత్న చర్యలుఅవసరం. ఇతర దేశాల విద్యావ్యవస్థలను అధ్యయనం చేసి, మనదేశంలో కూడా అత్యున్నత ప్రమాణాలు గల చదువులకు శ్రీకారం చుట్టాలి. యువతను నైపుణ్యాల దిశగా నడిపించాలి. ●

# ఘర్షణల కట్టడికి బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ

**1000మందికి పైగా భారత్‌కు విద్యార్థులు రాక**

**నేపాల్, భూటాన్ విద్యార్థులకూ భారత్ బాసట**

**చిట్టగాంగ్, ఢాకా ఎయిర్‌పోర్టుల మీదుగా విద్యార్థుల ప్రయాణం**

**అంతర్జాతీయ సరిహద్దు నుంచి కూడా భారత్‌లోకి ప్రవేశించే వెసులుబాటు**



**ఢాకా, జులై 20:** యూనివర్సిటీల్లో రిజర్వేషన్లపై జరుగుతున్న ఘర్షణలు తీవ్రస్థాయికి చేరి హింసగా మారడంతో భారత్‌కు చెందిన సుమారు వెయ్యిమంది విద్యార్థులు వెనక్కి వచ్చేస్తున్నారు. మరో 200 మంది విద్యార్థులు ఇప్పటికే విమానసర్వీసుల్లో ఢాకా, చిట్టగాంగ్ ఎయిర్‌పోర్టుల మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయం సుమారు 4వేల మంది విద్యార్థులతో టచ్‌లో ఉంది. అలాగే బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి వచ్చే అంతర్జాతీయ సరిహద్దు మీదుగా విద్యార్థులు వచ్చేందుకు ఇరుదేశాల ప్రభుత్వాలు స్వేఛ్ఛా వసతులు కల్పిస్తున్నాయి. విదేశాంగశాఖ ఇప్పటికే పౌరవిమానయానశాఖ, ఇమ్మిగ్రేషన్, ఓడరేవులు, బిఎస్ఎఫ్ వంటి విభాగాలతో సంప్రదింపులు జరుపుతూ విద్యార్థులు స్వేచ్ఛగా భారత్‌లోకి వచ్చేందుకు వీలు కల్పిస్తోంది. ఇప్పటివరకూ 778మంది రాగా మరో 200 మంది విమానసర్వీసులద్వారా వచ్చేసారు. మరో 4వేల మంది విద్యార్థులు ఇప్పటికీ బంగ్లాదేశ్‌లోని వివిధ యూనివర్సిటీల్లో చదువుతున్నారు. నేపాల్, భూటాన్ నుంచి వెళ్లిన విద్యార్థులకు కూడా భారత్ సహాయ సహకారాలు అందిస్తోంది. అనేకమంది ముందుగానే ఎయిర్ టికెట్లు బుక్‌చేసుకున్నారు. అయితే కర్ఫ్యూ కారణంగా వారు ఎయిర్‌పోర్టులకు రాలేకపోయారు. అనేక విమానసర్వీసులు కూడా రద్దయ్యాయి. ఇప్పటికీ అనేకమంది విద్యార్థులు హాస్టళ్లకే పరిమితమై ఉన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగలేదని ప్రభుత్వం ప్రకటించింది. ఢాకాలోని భారత హైకమిషన్ అధికారులు కూడా ఆదేశ పౌరవిమానయానశాఖ అధికారులతోను, వాణిజ్య ఎయిర్‌లైన్ సంస్థలతోను సంప్రదింపులు జరుపుతున్నారు. నిరంతరాయంగా విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. ఢాకా, చిట్టగాంగ్ ఎయిర్‌పోర్టులనుంచి మరిన్ని సర్వీసులు నడిపించాలని విమానసంస్థలకు ఆదేశాలు వెళ్లాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా వ్యవస్థపై విద్యార్థుల్లో ఆందోళన పెరిగింది. ప్రభుత్వ సానుకూల వర్గం వ్యతిరేకవర్గాలు బాహాబాహీకి దిగాయి. రానురాను హింసపేట్రేగిపోయి జాతీయ స్థాయిలో బంద్‌లు ప్రదర్శనలకు దారి తీసింది. యూనివర్సిటీల్లోనే ఈపరిస్థితి అత్యంత ఎక్కువగా ఉంది. అశాంతి కారణంగానే వర్సిటీలన్నింటినీ మూసివేసారు. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో పాల్గొన్న యోధుల కుటుంబాలకు 30శాతం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈస్కీం కేవలం ప్రధాన మంత్రి షేక్ హసీనా అవామీ లీగ్‌పార్టీకి మాత్రమే మేలు చేస్తుందని, మెరిట్ ఆధారిత వ్యవస్థను కల్పించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. రాను రాను పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో వివిధ సైన్యం రంగంలోకి దిగింది. ప్రభుత్వ కర్ఫ్యూను ఉల్లంఘించినవారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ వారంలో జరిగిన అల్లర్లలో కనీసం 115 మంది చనిపోయినట్లు తేలింది. ఈ సమస్య ప్రధాని హసీనా ప్రభుత్వానికి సవాల్‌గా పరిణమించింది. దేశవ్యాప్తంగా సైన్యం రంగంలోకి దిగింది. ఆదివారం ఉదయం పది గంటల వరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుందని ఆర్మీ ప్రతినిధి షాదత్ హుస్సేన్ వెల్లడించారు.

# 22న పార్లమెంటులో ఆర్థిక సర్వే



**న్యూఢిల్లీ,జులై 20:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ఈనెల 22వ తేదీనే లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆ మరుసటిరోజు 23వ తేదీ కేంద్ర సమగ్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులు, భవిష్యత్ సవాళ్లు వంటివి ఈ సర్వేలో పొందుపరుస్తారు. ప్రధాన ఆర్థికసలహాదారు వి అనంత నాగేశ్వరన్ అధ్యక్షతన ఒక ప్రత్యేక టీమ్ ఈఆర్థికసర్వేను రూపొందిస్తుంది. ఆర్థికసర్వే పూర్తి గణాంక సమాచారం అందుబాటులోకి తెస్తుంది. ఆర్థిక వ్యవస్థలో కీలకంగా ఉన్న అనేక రంగాలను సంబంధించిన డేటా ఉంటుంది. అలాగే ఉపాధి కల్పన, జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణం, బడ్జెట్‌లోటు కూడా కనిపిస్తాయి. భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసా గుతోంది. ఐఎంఎఫ్ భారత్ ఆర్థికవృద్ధి అంచనాలను 2025లతో ఏడు శాతానికి పెంచిన తరుణంలో ఆర్థికసర్వే విడుదలవుతోంది. ఆర్థికవృద్ధి అంచనాలు రివైజ్ అయ్యాయి. ఏడుశాతంగా ఉన్నట్లు ఐఎంఎఫ్ వెల్లడించింది. ప్రైవేటు వినియోగం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా ఉండటంతోనే ఆర్థికవృద్ధి పెరుగుతుందని అంచనావేసారు. జూన్‌లో రిజర్వు బ్యాంకు 7.2 నుంచి ఏడుశాతం వృద్ధి ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. క్రమేపీ ఈ వృద్ధి పెరిగి ఎనిమిదిశాతానికి చేరుతుందని అంచనావేసారు. జిఎస్టీ వంటి నిర్మాణాత్మక సంస్కరణలవల్లనే ఆర్థికవృద్ధిపెరుగుతుందని వెల్లడించింది. గడచిన మూడేళ్లుగా సగటు ఆర్థిక వృద్ధిని పరిశీలిస్తే 8.3శాతంగా ఉందని తేలింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 7.2శాతం ఉంటుందని ఆర్బీఐ గవర్నర్‌శక్తికాంతదాస్ పేర్కొన్నారు. గత ఏడాదిలో భారత్ ఆర్థిక వనయవస్థ ప్రపంచ వృద్ధిలో 18.5శాతం వాటాతో ఉందని ఇదొక గొప్ప విజయమని ఆయన అన్నారు.

# రోజుకు రూ.66,903 కోట్ల యుపిఐ లావాదేవీలు

**ఏటికేడాది పెరుగుతున్న యుపిఐ చెల్లింపుల వ్యవస్థ**



**న్యూఢిల్లీ,జులై 20:** యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వచ్చిన తర్వాత దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఏటికేడాది పెరుగుతూ వస్తోంది. కొత్తగా ప్రతి నెలా 60 లక్షలమంది యూజర్లు యుపిఐ పరిధిలోకి వస్తున్నారు. రూపే క్రెడిట్‌కార్డుతో యుపిఐ చెల్లింపుల వ్యవస్థ ప్రారంభించడంతో విదేశీ చెల్లింపులు సైతం జరుగుతుండటంతో యూజర్ల సంఖ్య భారీఎత్తున పెరిగింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం యుపిఐ ప్లాట్‌ఫామ్‌పై చెల్లింపులు 49శాతం ఏటికేడాది పెరిగాయి. 13.9 బిలియన్‌లావాదేవీలు జరిగినట్లు తేలింది. లావాదేవీల విలువ కూడా 36 శాతంపెరిగి 20.1 లక్షలకోట్లరూపాయలుగా ఉన్నట్లు ఎన్పీసిఐ వెల్లడించింది. సగటున రోజువారి లావాదేవీలు 463 మిలియన్లుగా ఉన్నాయి. రోజువారి లావాదేవీల సగటు మొత్తం కూడా 66,903 కోట్లుగా ఉంది. ఎన్పీసిఐ చీఫ్ ఆపరేటింగ్ అధికారి ప్రవీణా రాయ్ గణాంకాలను చూస్తే రూపే క్రెడిట్‌కార్డులు పదిశాతం పెరిగాయి. మూడేళ్లక్రితం కేవలం ఒకటిశాతం మాత్రమే ఉంటే ఇపుడు ఆసంఖ్య పదిశాతానికి పెరిగింది. ప్రతినెలలోను యుపిఐ సగటున 3నుంచి ఆరు మిలియన్ల యూజర్లు వచ్చి చేరుతున్నారని రాయ్ వివరించారు. యుఎఇ కేంద్రంగా ఉన్న అల్‌మాయా సూపర్ మార్కెట కూడా యుపిఐ చెల్లింపులు అనుమతిస్తామని ప్రకటించింది. ఎన్పీసీఐ స్వతంత్ర డైరెక్టర్ అజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ఈఫిల్ టవర్ వద్దకూడా ఉందని, ప్యారిస్ ఒలింపిక్స్ జరుగుతున్నందున గలేరీస్ లాఫాయెట్టి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో కూడాయుపిఐ చెల్లింపులు అనుమతిస్తున్నారని వెల్లడించారు. మధ్యప్రాచ్యంలోని మరికొన్ని దేశాల్లోకూడా యుపిఐ పట్ల మక్కువ చూపిస్తున్నారు. ఆయా దేశాల ప్రభుత్వాలతో భారత్‌సైతం ఒప్పందాలుచేసుకుంటోంది. రానున్న రోజుల్లో సగటున రోజుకు వందకోట్ల యుపిఐ లావాదేవీలు జరుగుతాయనిచౌదరి అంచనా వేసారు. డిజిటల్ ఆర్థికవ్యవస్థవైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, యువత, టెక్ రంగ జనాభా కూడా ఇపుడు ఫిన్‌టెక్ డిజిటల్ సెక్టార్‌వైపే అడుగులు వేస్తుండటంతో యుపిఐ చెల్లింపులు భారీ ఎత్తున పెరుగుతున్నాయి.

# డిఎంకే మంత్రులందరూ డిప్యూటీ సీఎంలే!


**ఉదయనిధి స్టాలిన్ జోకులు**



**చెన్నై, జులై 20:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కుమారుడు కేబినెట్‌మంత్రి కూడా అయిన యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ ఉపముఖ్యమంత్రిగా పదోన్నతి పొందుతున్నారన్న ఊహాగానాలపై ఆయన శనివారం విచిత్రంగా స్పందించారు. డిఎంకె ప్రభుత్వంలోని మంత్రులంతా డిప్యూటీ సిఎంలే అనినవ్వుతూ చెప్పారు. గతంలోకూడా తాను ఇదే చెప్పానని పోస్ట్ ఏది ఇచ్చినా తనకు అన్నింటికంటే యువజన విభాగం కార్యదర్శి పదవే చాలా ఇష్టమైన పదవి అని వివరించారు. డిఎంకె ప్రస్తుత టార్గెట్ 2026 ఎన్నికల్లో తిరిగి గెలవడమేనని ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. గత ఎన్నికల తరహాలోనే తామంతా ఈ సారి కూడా కష్టపడి పనిచేస్తామని గెలిచి తీరుతామని ధీమా వ్యక్తంచేసారు. ఎవరితో పొత్తులు పెట్టుకున్నా తమ నేతలు గెలుస్తారని తమ ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ తిరిగి తమిళనాడు సీఎం అవుతారని కచ్చితంగా 2026లో గెలుపు డిఎంకేదేనని ఉదయనిధి అన్నారు. సోషల్‌మీడియాలో యువజన కార్యకర్తలు ప్రతిరోజూ ఉదయం సాయంత్రం పదేసి నిమిషాల చొప్పున కేటాయించాలని కోరారు.

# ప్రధాని మోడీకి ఎలాన్ మస్క్ అభినందనలు

**'ఎక్స్'లో పదికోట్ల ఫాలోవర్ల మార్కు దాటిన ప్రధాని మోడీ**




**న్యూయార్క్, జులై 20:** ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం పొందిన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లుకలిగిన ప్రపంచ నేతగా రికార్డు సాధించిన ప్రధానిమోడీకి టెస్లా అధినేత, ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక ఫాలోవర్లతో ఉన్న ప్రధాని మోడీకి కంగ్రాట్స్ అంటూ ట్వీట్‌చేసారు. ఈనెల 14న ఎక్స్‌లో మోడీ ఫాలోవర్ల సంఖ్య పదికోట్లు దాటింది. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. దీనితో ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన జాబితాల్లో అగ్రస్థానంలో నిలిచారు. గ్లోబల్ సెలబ్రిటీలైన టేలర్ స్విఫ్ట్‌కు 95.3 మిలియన్ ఫాలోవర్లు ఉండగా లేడీ గాగాకు 83.1 మిలియన్లు, కిమ్ కర్దాషియన్‌కు 75.2 మిలియన్లమంది ఫాలోవర్లు ఉన్నారు. ఇక రాజకీయ నేతల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు 38.1 మిలియన్లమంది ఫాలోవర్లు ఉండగా దుబాయ్‌కి చెందిన షేక్ మహ్మద్‌కు 11.2 మిలియన్ల మంది ఫాలోవర్లున్నారు. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌కు 18.5మిలియన్ల మంది, క్రికెటర్ విరాట్‌కోహ్లికి 64.1 మిలియన్లు, బ్రెజిల్ ఫుట్‌బాల్ స్టార్ నేమార్ జూనియర్‌కు 63.6 మిలియన్లు,బాస్కెట్ బాల్ దిగ్గజం లెబ్రాన్ జేమ్స్‌కు 52.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు 2.75 కోట్లమంది, కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీకి 2.64 కోట్లమంది చొప్పున ఫాలోవర్లు ఉన్నట్లు ఎక్స్ తన సర్వేలో వెల్లడించింది.

# 'ఉగ్ర' కట్టడికి 500 మంది పారాకమాండోలు



**న్యూఢిల్లీ,జులై 20:** జమ్ముకాశ్మీర్‌లో జవాన్లపై జరుగుతున్న ఉగ్రదాడులు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ దాడుల్లో సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. జమ్ము, రాజౌరి, పూంఛ్, రియాసి, కథువా జిల్లాలు ఉగ్రవాదులకు కేంద్రాలుగా మారుతుండటంతో భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరంచేసాయి. జమ్ములో శిక్షణపొందిన పాకిస్తానీ ఉగ్రవాదుల చొరబాటు దృష్ట్యా భారత సైన్యం ఆ ప్రాంతంలో భారీగా మొహరించి సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఉగ్రవాదులను వేటాడేందుకు దాదాపు 500 మంది పారా స్పెషల్‌ఫోర్సెస్ కమాండోలను ఆప్రాంతంలో మొహరించినట్లు రక్షణవర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కూడా తమ చర్యలను వేగవంతంచేసాయి. ఉగ్రవాదులకు మద్దతిచ్చేవారిపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లుగా అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ దురాక్రమణలను ఎదుర్కోవడానికి ఇప్పటికే నాలుగువేలమంది భద్రతా దళాలను మొహరించామని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఉగ్రవ్యతిరేక ఆపరేషన్లలో భాగంగా భద్రతా దళాల సంసిద్ధతను సమీక్షిం చేందుకు ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది జమ్ముకశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. జమ్ములో ఇటీవలజరిగిన దాడుల్లో ఉగ్రవాదులు గెరిల్లా యుద్ధ వ్యూహాలు వారివద్ద ఉన్న అత్యాధునిక ఆయుధాలను బట్టి వారు సాధారణ ఉగ్రవాదులు కాదని అధికారులు అన్నారు. వారిలో కచ్చితంగా కొందరు మాజీ పాక్ ఆర్మీ సైనికుల హస్తం ఉండొచ్చని ఇంటెలిజెన్స్ అధికారులు అనుమానిస్తున్నారు. మాజీ డిజిపి డాక్టర్‌ఎస్పీ వైద్‌మాట్లాడుతూ జమ్ములో ప్రస్తుతపరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఈ సమ యంలో తక్షణం చర్యలు అవసరమనినకొందరు పాకిస్థాన్ ఆర్మీ మాజీ సైనికులు స్థానిక ఉగ్రవాద గ్రూపులకు మార్గనిర్దేశం చేస్తున్నారని సమా చారం ఉందన్నారు. గతవారంలోనే జమ్ముకాశ్మీంలోని దోడా జిల్లాలో ఉగ్రవాదులు భద్రతా బల గాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఓ అధికారి సహా నలుగురు ఆర్మీసైనికులు అమరులయ్యారు. మరి కొందరు పోలీసులు గాయపడ్డారు.



## వీధికుక్కల నియంత్రణకు ఏడుగురు ఐఎఎస్‌లతో కమిటీ

**భోపాల్, జులై 20:** వీధికుక్కల బెడదను తగ్గించేందుకు మధ్యప్రదేశ్‌ప్రభుత్వం ఏడుగురు సీనియర్ ఐఎఎస్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కుక్కల బెడద కేవలం వీధులు నివాసప్రాంతాల్లోనే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రదేశాల్లో ఎక్కువగా ఉండటంతో సాధారణ పరిపాలనాశాఖ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ కమిటీలో ఐఎఎస్ అధికారులతోపాటు మొత్తం 15మంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రంలో సంవత్సర కాలంలో 21వేల కుక్కకాటుకేసులు నమోదవుతున్నాయి. ఆసుపత్రులు అందించిన సమాచారంప్రకారం 2022లో 8124 కేసులు నమోదుకాగా వాటిసంఖ్య 2023 నాటికి రెండురెట్లు అధికంగా పెరిగి 16,387కి పెరిగింది. ఒక్కభోపాల్‌లోనే రోజుకు సగటున 55 కేసులునమోదవుతున్నాయి. దీనిపై ప్రభుత్వం కమిటీ వేయడాన్ని విపక్షం విమర్శించింది. ఇది ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నదని విపక్షం పేర్కొంది. అయితే జంతు సంరక్షణ సంస్థలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి. ఉన్నతాధికారులు మంచి నిర్ణయాలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాయి. ఇదే విషయంపై రాష్ట్ర పశుసంవర్ధకశాఖమంత్రి లఖన్‌పటేల్ మాట్లాడుతూ సమాచారాన్ని క్షుణ్ణంగాపరిశీలించాకనే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రజల ప్రాణాలు రక్షించడమే మా బాధ్యత అందుకే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

# అధికమరణాల నివేదికపై కేంద్రం ధ్వజం

## అధ్యయన నివేదిక తప్పు అన్న ఆరోగ్యశాఖ



**న్యూఢిల్లీ,జులై 20:** నాలుగేళ్లక్రితం యావత్‌ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ మహమ్మారి కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. భారత్‌లోనూ ఈ వైరస్ కారణంగా 5.3 లక్షలమంది మృతిచెందారు. అయితే కొవిడ్ సమయంలో భారత్‌లో మరణాలసంఖ్య నివేదించిన దానికన్నా చాలా ఎక్కువగా ఉన్నట్లు ఒక అంతర్జాతీయ అధ్యయనం తాజాగా వెల్లడించింది. 2020లో 11.9 లక్షల అధికమరణాలు చోటు చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ అధ్యయనంపై కేంద్ర ఆరోగ్యశాఖ తీవ్రంగా మండిపడింది. ఇది తప్పుదోవ పట్టించే నివేదిక అని కొట్టిపారేసింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సహా పలు విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5ను విశ్లేషించి భారత్‌లో కరోనా విజృంభణ సమయంలో అత్యధిక మరణాలు చోటు చేసుకున్నట్లు నివేదికలో వెల్లడించారు. కొన్ని మీడియా కథనాలు ఈ అధ్యయనం ప్రచురించడంతో కేంద్రారోగ్య మంత్రిత్వశాఖ దీన్ని ఖండిస్తూ ప్రకటన విడుదలచేసింది. ఆ అధ్యయనంచేసిన అంచనాలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని లోపభూయిష్టమైన పద్ధతిలో వారు చేసిన అధ్యయనం ఆమోదయోగ్యం కాదని ప్రకటించింది. జాతీయ కుటుంబ ఆరోగ్య ర్వే నుంచి సేకరించిన సమాచారం మొత్తం దేశానికి ఆపాదిం చలేమని, అంతేకాక దేశంలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ అత్యంత విశ్వసనీయమైనదని వెల్లడించింది. దేశంలో 99శాతం మరణాలు ఇందులో రికార్డు అవుతాయని దీనిప్రకారం 2019తో పోలిస్తే 2020లో మరణాలు 4.74 లక్షలుపెరిగాయి. అంతకుముందు రెండేళ్లలోను అంటే 2018లో 4.86 లక్షలు, 2019లో 6.90 లక్షలు పెరిగినట్లు తేలింది. మరణాల్లో ఇలాంటి అత్యధిక పెరుగుదల నమోదయిందని, అయితే అధికంగా నమోదయిన మరణాలన్నింటికీ కొవిడ్‌మహమ్మారి కారణమని చెప్పలేమని, ఇతరత్రా ఆరోగ్య సమస్యలూ ఉంటాయని ఆరోగ్యశాఖ వెల్లడించింది.



# రష్యాతో యుద్ధాన్ని ముగిస్తా

**జెలెన్‌స్కీకి ట్రంప్ హామీ**

**వాషింగ్టన్, జులై 20 :** చర్చల ద్వారా రష్యాతో జరు గుతున్న ఘర్షణ ఆగేలా చూస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి డొనాల్డ్ ట్రంప్ భరోసా ఇచ్చారు. తమ మధ్య మంచి సంభాషణ జరిగిందని వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'జెలెన్‌స్కీ, నేను ఫోన్‌లో మాట్లాడుకున్నాం. రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సు విజయవంతమైనందుకు ఆయన నాకు అభినందనలు తెలిపారు. అలాగే నాపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు' అని తెలిపారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే జనవరిలో అధికారం చేపట్టక ముందే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ వెల్లడించారు. 2022లో తాను అధికారంలో ఉండి ఉంటే, అసలు ఈయుద్ధం జరిగేది కాదన్నారు. చర్చల ద్వారా యుద్ధాలను ముగించి, శాంతిని తీసుకువస్తానని తెలిపారు. జెలెన్‌స్కీ కూడా ఈ ఫోన్‌కాల్ గురించి పోస్టు పెట్టారు. రష్యా ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా అందిస్తోన్న సహకారంపై కృతజ్ఞతతో ఉంటా మన్నారు. అయితే తమ నగరాలపై రష్యా దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. శాంతి చర్చలకు తాము సుముఖంగా ఉన్నామని తెలిపారు.

## చైనాలో ఆకస్మిక వరదలు..
# వంతెన కూలి 11 మంది మృతి

**బీజింగ్, జులై 20:** ఆకస్మిక వరదల కారణంగా హైవేపై ఉన్న వంతెన కూలిన ఘటన చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం ఇటీవల కురుస్తున్న ఆకస్మిక వర్షాలు, వరదల కారణంగా షాంగ్లా నగరంలోని ఝుషుయ్ కౌంటీలోని హైవేపై ఉన్న వంతెన శుక్రవారం కూలిపో యింది. వంతెన పాక్షికంగా కూలిపోవడంతో దానిపై ప్రయాణిస్తున్న 11 మంది మరణిం చినట్లుగా శనివారం అధికారులు పేర్కొన్నారు. కాగా, మరికొంత మందికి తీవ్ర గాయాల య్యాయి. వంతెన కింద ఉన్న నదిలో గల్లంతైన వారిని కనుగొనడానికి 736 మంది రెస్క్యూ సిబ్బంది, 76 వాహనాలు, 18 పడవలు, 32 డ్రోన్‌లను ఏర్పాటు చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నదిలో పడిన ఐదు వాహనాలను రెస్క్యూ బృందాలు స్వాధీనం చేసుకున్నాయని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని శనివారం అధికారులు పేర్కొన్నారు.




# హర్యానా ఎన్నికల కోసం ఆప్ కేజ్రీవాల్ గ్యారంటీలు!



**పంచకుల(హర్యానా), జులై 20:** ఉచిత హామీలతో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలప్రచారానికి ఆమ్ ఆద్మీ పార్టీ శనివారం శ్రీకారంచుట్టింది. ఉచిత విద్యుత్, 24 గంటల నిరంతర విద్యుత్, ఉచిత వైద్యచికిత్స, ఉచిత విద్య మహిళలకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రతినెలా ప్రోత్సాహకాలు, యువకులందరికీ ఉద్యోగం వంటి ఐదు హామీలనుప్రకటించింది. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ తరపున ఆయన భార్య సునీత కేజ్రీవాల్ ఢిల్లీ సీఎం గ్యారంటీస్ పేరుతో ముందస్తుప్రచారాన్ని ప్రారంభించారు. మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌జైలులో ఉండటంతో హర్యానాలో పార్టీ గెలుపు బాధ్యతను సునీత తీసుకున్నారు. పంచకుల టౌన్ హాలులో జరిగిన కార్యక్రమంలో కేజ్రీవాల్ గ్యారంటీలను ఆమె ప్రకటించారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మా న్, ఆప్ జా తీ య ప్రధాన కా ర్య దర్శి సందీప్ పాఠక్, రాజ్య సభ ఎంపి సంజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. కాగా హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు ఒంటరిగానే పోటీచేస్తామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. జులై 20వతేదీ అరవింద్‌కేజ్రీవాల్ ఆప్ ప్రవేశపెడుతున్న కేజ్రీవాల్ గ్యారంటీలనుప్రకటిస్తామన్నారు. ఈ ఏడాది చివరిలో హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది.

# నీట్ యుజి ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ, జులై 20:** నీట్ యూజి 2024 పరీక్షలో పేపర్ లీకేజి, అవకతవకల వ్యవహారంపై దుమారం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా నీట్ యూసి ఫలితాలు జాతీయ పరీక్షల సంస్థ శనివారం వెల్లడించింది. ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల గుర్తింపు బహిర్గతం కాకుండా జాగ్రత్త పడింది. నీట్‌యూజి పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన 40కిపైగా పిటిషన్లపై ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా విడుదల చేయాలని ఎన్టీఎను ఆదేశించింది. మిగతా కేంద్రాలతో పోలిస్తే అనుమానిత పరీక్ష కేంద్రాల్లో రాసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చాయా లేదా అని తెలుసుకోవడానికే ఈ జాబితాను కోరుతున్నామని తెలిపింది. ఫలితాలను ఎన్టీఎ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అయితే విద్యార్థుల గుర్తింపు బయటపకుండా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఎన్టీఎ నేడు ఫలితాలను విడుదల చేసింది. ఈ వ్యవహారంపై జులై 22న ధర్మాసనం తదుపరి విచారణ చేపట్టనుంది. ఈ యేడాది మే 5న నీట్‌యూజీ పరీక్ష జరిగింది. 571 నగరాల్లోని 4,750 సెంటర్లలో నిర్వహించిన ఈ పరీక్షకు 24లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇందులో 14 కేంద్రాలు విదేశాల్లో ఉన్నాయి.




# యూపిఎస్సీ చైర్మన్ అనూహ్య రాజీనామా!

**న్యూఢిల్లీ, జులై 20:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మనోజ్ సోని తన పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారి వర్గాలు వెల్లడించాయి. గతేడాది ఏప్రిల్ నెలలోనే బాధ్యతలు చేపట్టిన ఆయన ఇంకా అయిదేళ్ల పదవీ కాలం ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేయడం గమనార్హం. ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారి పూజాఖేడ్కర్ వివాదం వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ వివాదంతో మనోజ్ సోనీ రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు పదిహేను రోజుల క్రితమే ఆయన తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించినట్లు పేర్కొన్నాయి. అయితే దీన్ని ఇంకా ఆమోదించలేదని సదరు వర్గాలు తెలిపాయి. 2017లో యూపిఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా చేరి గతేడాది మే నెలలోచైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. 2029 మే 15 వరకు ఆయన పదవీకాలం ఉంది. అయితే చైర్మన్ పదవి చేపట్టడానికి ఆయన ముందునుంచి సుముఖంగా లేరని సమాచారం. తనను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని గతంలోనే ఓ సారి అభ్యర్థించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇకపై ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించాలని సోనీ కోరుకుంటున్నట్లు తెలిపాయి. యూపిఎస్సీ చైర్మన్ పదవికిముందు ఆయన గుజరాత్‌లోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీలో వరుసగా రెండుసార్లు విసిగా సేవ లందించారు. అఖిలభారత సర్వీసులైన ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్ తదితర ఉద్యోగులను ఎంపిక చేసేందుకు యూపిఎస్సీ ఏటా సివిల్స్ సర్వీసెస్ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షతోనే ఐఎఎస్‌కు ఎంపికైన ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారిణి పూజాఖేడ్కర్ ఇటీవల అధికార దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టిన యూపిఎస్సీ ఆమెకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.



# మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో సంక్షేమం, క్లీన్ ఎనర్జీ పెంపుదల లక్ష్యం

## దేశంలో స్వయంసమృద్ధి, పురోగమన దిశగా ప్రభుత్వం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పారదర్శకతతో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు సంక్షేమం, క్లీన్ ఎనర్జీని పెంపొందిండచమే మా ఉద్దేశం అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బేగంపేటలో జరిగిన మిన రల్ ఎక్స్‌ప్లోరేషన్ హ్యాకథాన్, క్రిటికల్ మినరల్ రోడ్‌షోలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గనులకు ఎక్స్‌ప్లోరేషన్‌కు సంబంధించి ఇది చాలా ముఖ్యమైన సమయం అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగం భాగస్వామ్యంతో గనుల తవ్వకంలో నూతన ఆవిష్కరణలతో పాటు మైనింగ్ సంబంధిత వర్గాల సంక్షేమం విషయంలో మా ప్రభుత్వం నూతన ఆవిష్కరణలతో వైవిధ్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు స్వయం సమృద్ధిని పెంచడమే మా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మనదేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీంతో పాటు మినరల్స్‌కు డిమాండ్ పెరుగుతున్నది. అందుకే ఆధునిక టెక్నాలజీతో ఖనిజ సంపదను అన్వేషించాల్సిన సమయం ఇది అన్నారు. దీని కోసం జీఎస్ఐ ద్వారా ఎక్స్ ద్వారా ఎక్స్‌టెన్సివ్ జియోలాజికల్ డేటాను రూపొందించామన్నారు. ఎక్స్‌ప్లోరేషన్‌నుపెంచడానికి నేషనల్ మినరల్స్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్‌ను కూడా ఏర్పాటు చేశామని, మినరల్ ఎక్స్‌ప్లోరేసన్ కోసం ప్రైవేటు కంపెనీలను కూడా నోటిఫై చేశామని, జీఎస్ఐ ద్వారా నేషనల్ జియోసైన్స్ డేటా డిపాజిటరీపై బేస్‌లైన్ జియోసైన్ డేటాను అందుబాటులోకి తెస్తామన్నారు. మినరల్ ఎక్స్‌ప్లోరేషన్‌లో జీఎస్ఐ కొత్త పుంతలు తొక్కుతుందని, ఈ రోజు హ్యాకథాన్‌పై అన్నోవేటీవ్ మినరల్ హాంట్ టెక్నిక్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 2015కు ముందు మైనింగ్ సెక్టార్‌లో అనేక సవాళ్లు ఉండేవి, బ్లాక్స్ కేటాయింపుపై అనేక కోర్టు కేసులు నడిచేవని, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన భాగస్వామ్యం లభించేంది కాదన్నారు. తగిన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల గ్రాంట్, రెన్యువల్స్ ఆగిపోయేవన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో 2015లో ఎఎండిఆర్ చట్టంలో పలు సవరణలు తెచ్చిన తరువాత మైనింగ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయన్నారు. ఆ సంస్కరణల లాభం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇప్పటి వరకు 373కిపైగా మైనింగ్ బ్లాక్స్ వేలం పూర్తయిందన్నారు. అయితే ఈ ప్రయాణంలో 2023లో 24 క్రిటికల్ అండ్ స్టాటజికల్ బ్లాక్స్‌ను వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. క్రిటికల్ మినరల్‌కు సంబంధించిన రెండవ, మూడవ ట్రాంచ్‌కు చెందిన బిడ్డర్స్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. వారికి నా అభినందనలు తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ఈ ఆరు రాష్ట్రాల్లో వేలం వేయడానికి 10 కొత్త క్రిటికల్ అండ్ స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్‌లను గనుల శాఖ ఎంపిక చేసిందన్నారు. మినరల్ ప్రభావిత వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 2015లో 23 రాష్ట్రాలలో 645 జిల్లాల్లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్‌లు ఏర్పాటు చేసిందన్నారు. మినరల్ రంగంలో ఇదో కీలక పరిణామం, మైనింగ్ ప్రభావిత వర్గాల సంక్షేమం విద్యా, వైద్య, స్కిల్ డెవలప్‌మెంట్, వారి జీవనోపాధికి ఈ ఫండ్ కీలకంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నేషనల్ డిఎంఎఫ్ పోర్టల్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్‌కుమార్ సిన్హా, మినిస్ట్రీ ఆఫ్ మైన్స్ జాయింట్‌సెక్రటరీ వీణాకుమారి, సర్వే ఆఫ్ ఇండియా జియాలజికల్ డైరక్టర్ జనార్ధన్ ప్రసాద్, తెలంగాణ డిజిఎం సుశీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.



శనివారం మహాకాళీ అమ్మవారికి బోనం తెస్తున్న అమెరికన్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ ఎ లార్సన్

# నేడు సికిందరాబాద్ ఉజ్జయినీ మహాకాళీ బోనాలు

## అమ్మవారిని దర్శించుకున్న దీపాదాస్‌మున్షీ, అమెరికన్ కాన్సులేట్ జనరల్

**హైదరాబాద్ (బేగంపేట), జులై 20, ప్రభాతవార్త :** డప్పు చప్పుళ్ళ,పోతురాజుల విన్యాసాలు,జోగినుల నృత్యాలు,ఫలాహారం బండ్ల ఊరేగింపులు ఇలా మొత్తానికి లష్కర్ ప్రజలంతా ఎదురు చూస్తున్న సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆషాడ బోనాల జాతర నేడు ప్రారంభం కానుంది. ఇప్పటికే ఆలయన నిర్వాహకులు రంగు రంగుల పూలు,వివిధ రకాలైన లైటింగ్‌తో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవాలయానికి వచ్చేందుకు మొత్తం 6క్యూలైన్లు ఏర్పాటు చేసారు. వాటిలో సాధారణ భక్తులకు 2 క్యూలైన్లు,బోనం ఎత్తుకుని వచ్చే వారి కోసం 2 క్యూలైన్లు, పాసులు ఉన్న వారికి 2క్యూలైన్లు ఏర్పాటు చేసారు. ఈసారి బోనాలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలతోపాటు గ్రేటర్ హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాలు దేశ విదేశాల నుంచి అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి రానున్నారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తుండటంతో పెద్దసంఖ్యలో మహిళలు అమ్మవారి దర్శనానికి తరలి వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారుల అంచనా వేస్తున్నారు. ఈమేరకు శనివారం మహాకాళీ అమ్మవారిని అమెరికన్ కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ ఎ లార్సన్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమెను ఆలయ అర్చకులు సన్మానించి తీర్థప్రసాదాలను అందజేసారు. అమ్మవారి చీరెను బహూకరించారు.

# బొగ్గు గనుల్లో భద్రత పెంపు

## ప్రమాదరహిత సంస్థగా సింగరేణి

## రక్షణ త్రైపాక్షిక సమావేశంలో సిఎండి బలరాం

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** బొగ్గు గనుల్లో భద్రత పెంపునకు సింగరేణి కాలరీస్ పటిష్టమైన చర్యలు చేపడుతోంది. ఈ మేరకు ప్రమాద రహిత సంస్థగా సింగరేణిని తీర్చిదిద్దనున్నట్లు ఆ సంస్థ సిఎండి ఎన్ బలరాం వెల్లడించారు. హైదరాబాద్‌లో 48వ రక్షణ త్రైపాక్షిక సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తిలో ఆదర్శ ప్రాయంగా ఉందన్నారు. అలాగే రక్షణలో కూడా ప్రమాద రహిత కంపెనీగా చేసేందుకు వివిధ చర్యలు చేపడుతున్నామని, ఈ బాధ్యత అందరిపైన ఉందని తెలిపారు. ప్రతీ కార్మికుని ప్రాణాలు ఎంతో విలువైనవని, దీన్ని కాపాడేందుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఇందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలతో పాటు, ప్రధానంగా కార్మికులు కూడా రక్షణ చర్యలను విధిగా పాటించాలని సూచించారు. చాలా ప్రమాదాల్లో నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్లే చోటు చేసుకుంటాయన్నారు. రక్షణ లేని పని ప్రదేశాల్లో విధులు నిర్వహించమని యాజమాన్యం ఎప్పుడూ ఒత్తిడి తీసుకురాబోదని స్పష్టం చేశారు. అదే సమయంలో ప్రతీ ఒక్కరికీ స్వీయ రక్షణ అత్యవసరమనే భావన ఉండాలన్నారు. ఈ సమావేశంలో మైన్స్ సేఫ్టీ రీజియన్ 2 డైరక్టర్ ఎన్ నాగేశ్వరావు, సింగరేణి డైరక్టర్లు సత్యన్నారాయణ, ఎన్‌వికె శ్రీనివాస్, జి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని మళ్లీ మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని మరోసారి మోసం చేసిందని బిజెఎల్పీనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ మొత్తం చేయకముందే సంబరాలు చేసుకుంటున్నారన్నారు. ప్రజలు సొమ్ము ఇష్టానుసారంగా చేస్తామంటే కుదరదన్నారు. రెండు లక్షల రుణమాఫీ అని చెప్పి ఆంక్షలు పెడుతున్నారన్నారు. రుణమాఫీ కొంత మందికే చేసి మిగితా రైతులకు ఆంక్షలు పెట్టి, గత ప్రభుత్వంలో కెసిఆర్ చేసిన విధంగానే ఇప్పుడు చేస్తున్నారన్నారు. రైతుపాస్‌బుక్ ఆధారంగా రుణమాఫీ అని చెప్పి రేషన్‌కార్డు ఆధారంగా రుణమాఫీ చేస్తున్నారన్నారు. ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో చాలా మంది రైతులకు రుణమాఫీ కావడం లేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ ప్రతీ రైతుకు కావాలన్నారు. లేనట్లయితే అసెంబ్లీ ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతు భరోసా ఈ సీజన్‌లో ఎగ్గొట్టే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతురుణమాఫీ అసెంబ్లీ చర్చించకుండానే చేశారు కదా అన్నారు. మరింత రైతు భరోసా చెల్లింపులో అసెంబ్లీలో చర్చ దేనికో చెప్పాలన్నారు. ఎగ్గొట్టడానికి మాత్రమే అసెంబ్లీలో చర్చముందుకు తెస్తున్నారన్నారు. రైతు, విద్యార్థి, వ్యతిరేక ప్రజావ్యతిరేక ప్రభుత్వం అన్నారు.

# దెబ్బతిన్న జలవనరులకు తక్షణమే తాత్కాలిక మరమ్మతులు



## నీటిపారుదల ఇంజినీర్లు సెలవులు రద్దు చేసుకొని విధుల్లో చేరాలి

## ఎస్‌ఒపి ప్రకారం వరద నీరు వదలివేయండి

## మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశం

**హైదరాబాద్, జులై 20,ప్రభాతవార్త:** తెలంగాణలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జలవనరులు చెరువులు, కుంటలు,ప్రధాన, మధ్య,చిన్నతరహా ప్రాజెక్టులు ఏదైనా దెబ్బతిన్నా వెంటనే ఆయా జలవనరులకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని ఏలాంటి ప్రాణ,ఆస్థి నష్టం జరగకుండా అప్రమత్తతో నీటిపారుదల ఇంజనీరు అధికారులు వ్యవహరించాలని తెలంగాణ ఇరిగేషన్, సివిల్‌సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. భద్రాచలం కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పెద్దవాగుకు గండి పడిన నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లో సిఇలు,ఎస్ఇలు, ఇతర ర్యాంకు అధికారులు హెడ్‌క్వార్టర్‌లో ఉండాలని మంత్రి నిర్ధేశించారు. పెద్దవాగు వంటి దురదృష్టాకర సంఘటనలు ఇకముందు చోటుచేసుకోవద్దని చెప్పారు. ఎంఐ ట్యాంకులు, ప్రధాన మరియు మధ్య తరహానీటి పారుదల ప్రాజెక్టులోకి గంటలకు వచ్చే ప్రవహాలను పర్యవేక్షించాలని కోరారు. మార్గదర్శకాల ప్రకారం గేట్లను కూడా సరైన ఆపరేషన్‌ను నిర్ధారించండని ఆయన తెలిపారు. ఎస్‌వోపి ప్రకారం వదద నీటిని కిందికి వదలాని కూడా తెలిపారు. ఎస్ఇలు, ఇఇలు, డిఇఇ,ఎఇఇలు ఎఇలు విధిగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో ఇఎన్‌సి సెక్రటరీలకు వాట్సా యాప్‌లో కాల్ చేసి నివేదించాలని ఆయన కోరారు. సివిల్ అడ్మినిస్ట్రేషన్,పోలీసు డిపార్టుమెంట్ నిరంతరం టచ్‌లో ఉండాలని కోరారు.

# చేనేత, జౌళి శాఖలో క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్, టెక్స్‌టైల్ డిజైనర్ ఉద్యోగాలు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** చేనేత, జౌళిశాఖలో క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్, టెక్స్‌టైల్ డిజైనర్ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, చేనేత జౌళిశాఖ కమిషనర్ శైలజారామయ్యర్ తెలియజేశారు. క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్ ప ఓస్టుకు ఎనిమిది, టెక్స్‌టైల్ డిజైనర్ ఎనిమిది మొత్తం 30 పోస్టులకు ఐఐహెచ్‌టి నుంచి చేనేత టెక్నాలజీలో డిప్లొమా చేసిన వారు తమ దరఖాస్తులు బయోడేటాతో సహా సంబంధిత ధృవపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. తాత్కాలిక పద్ధతిన మూడు సంవత్సరాలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు tsht.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడాలని ఒక ప్రకటనలో తెలిపారు.

# గాయకుడు జయరాజ్‌కు గుండెపోటు

## నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించిన బంధువులు



**హైదరాబాద్ (పంజగుట్ట), జులై 20, ప్రభాతవార్త:** ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్ గుండెపోటుకు గురయ్యారు.శనివారం ఉదయం ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు, కాగా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన కృషికి గానుతెలంగాణ ప్రభుత్వం 2023లో కాళోజీ నారాయణరావు అవార్డును అందించిన విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమ సమయంలో తనదైన ఆటపాటల ద్వారా పల్లెల్లో తిరుగుతూ తనదైన ఉద్యమ భావజాలాన్ని పెంపొందించారు. ప్రకృతికి, మనిషికి ఉన్న అవినాభావ సంబంధాన్ని వివరిస్తూ ఆయన రాసి పాడిన అనేక పాటలు ఇప్పటికీ ప్రజల నోళ్లలో నానుతూ ఉన్నాయి. ప్రస్తు తం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని నిమ్స్ వైద్యులు ప్రకటించారు.

# రాష్ట్రంలో 19 వ్యవసాయ మార్కెట్ యార్డులకు కమిటీలు

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 19 వ్యవసాయ మార్కెట్ యార్డులకు పాలకవర్గాలపే నియమించడం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. మిగిలిన మార్కెట్ యార్డులకు కూడా త్వరలో కొత్త పాకవర్గాలను ఏర్పాటు చేస్తామని ఈ మేరకు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా కొత్తగా నియమించబడిన పాలకవర్గాలు రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పనిచేయాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులకు పంటల ఉత్పత్తులను అమ్ముకునేందుకు తీసుకువచ్చే రైతులకు మౌలిక సదుపాయలు కల్పించాలన్నారు. మార్కెటింగ్ పరంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. కాగా తాజాగా చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ఛైర్‌పర్సన్‌గా నలల్నగుల్ల శ్వేత, వైస్‌చైర్‌పర్సన్‌గా జీవన్‌రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీకి పల్లెపాగ ప్రశాంత్, తిరుపతిరెడ్డి, దేవరకద్ర మార్కెట్ కమిటీకి ఎం కటలప్ప, హన్మంత్‌రెడ్డి, చొప్పదండి మార్కెట్ కమిటీకి కొత్తూరి మహేష్, మునిగాల రాజేందర్‌లతోపాటు, సంబంధిత వ్యవసాయ మార్కెట్ యార్డులకు ఇతర పాలకవర్గ సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# నకిలీ బంగారు నాణేల దొంగల ముఠా అరెస్టు

## తులానికి రూ.10వేల తక్కువ ధర అంటూ మోసం



**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), జులై 20, ప్రభాత వార్త:** తక్కువ ధరకే బంగారు ఆభరణాలను ఇస్తామంటూ నకిలీ బంగారు ఆభరణాలను విక్రయించేందుకు చేస్తున్న కుట్రను జీడిమెట్ల పోలీసులు ఛేధించారు. బాలా నగర్ పోలీసు డిప్యూటీ కమిషనర్ కె.సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. విజయవాడకు చెందిన ఆంధ్రప్రదేశ్ విజయవాడకు చెందిన కొందరువ్యక్తులు నకిలీ బంగారు ఆభరణాలను విజయవాడలో తయారుచేయించి నగరంలోని జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈతంతు నిర్వహిస్తున్నారు 20 గ్రాముల బంగారు నాణాలను కస్టమ్స్ విభాగంనుండి తమకు తక్కువ ధరకు వస్తున్నాయని నమ్మించారు. నగర శివార్లలోని ఒక హోటల్‌లో ఈ తంతు నిర్వహిస్తున్నారు. ఈ వ్యవహారంలో ప్రధానపాత్ర పోశించిన కామేశ్వరరాఉవ, మేముల పుల్లారావు, బత్తుల సాభశివ రావులను పోలీసులు అరెస్టుచేయగా మరోఇద్దరు నిందుతులు పరారీలో ఉన్నట్లు బాలానగర్ డిప్యుటీ పోలీసు కమిషనర్ సురేశ్‌కుమార్ తెలిపారు.

# రాపిడో ముసుగులో గంజాయి సరఫరా..

## ఇద్దరి అరెస్టు.. మరో ఇద్దరు పరార్

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జులై 20, ప్రభాతవార్త:** గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. రాపిడో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న ఇద్దరు యువకులు రాపిడో మాటను గంజాయి సరఫరా చేస్తున్నారు. ఈ సంఘటన సరూర్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన రమేష్ కుమార్(23) మహాదేవ్‌రామ్(25) నగరానికి వచ్చి ఎర్రగడ్డ లక్ష్మీనివాస్‌లో ఉంటూ రాపిడో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. అద్దెగదిలో ఉండే విక్రమ్ గోయల్‌తో పరిచయం ఏర్పడింది. రమేష్‌కుమార్, మహాదేవ్‌రామ్‌కు ముందుగా డ్రగ్స్ అలవాటు చేశారు.రాజస్థాన్‌లో తక్కువ ధరకు గంజాయి దొరుకుతుందని అక్కడ కొనుగోలు చేసి హైదరాబాదులో ఎక్కువ ధరకు విక్రయించి సులువుగా డబ్బు సంపాదించాలని పథకం రూపొందించారు. రాజస్థాన్లో రూ.6 వేలకు కొనుగోలు చేసిన గంజాయి హైదరాబాదులో రూ.12 వేలకు విక్రయించే విధంగా పథకం రూపొందించగా రాజస్థాన్ నుంచి దినేష్‌కళ్యాణ్ 30 గ్రాముల గంజాయి కొనుగోలు చేసి హైదరాబాదులో విగ్రహించేందుకు ప్రయత్నించాడు. గంజాయిని కస్టమర్లకు ఇచ్చేందుకు వెళుతుండగా ఎల్బీనగర్ ఎస్ఓటి, సరూర్‌నగర్ పోలీసులు దాడులు నిర్వహించి వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 34గ్రాముల గంజాయి, ఒక ద్విచక్రవాహనం, ఒక బరువు యంత్రం, ఒక సెల్లో టేపు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. రమేష్‌కుమార్, మహాదేవ రామ్‌లను అరెస్టు చేసి రిమాండు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

# 115 కిలోల గంజాయి స్వాధీనం, ఇద్దరి అరెస్టు

**సంగారెడ్డిబ్యూరో, జులై 20, ప్రభాతవార్త:** అక్రమంగా తరలిస్తున్న 115కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.శనివారం సంగారెడ్డిజిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్‌గేట్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టగా,అనుమానం వచ్చిన రెండు కార్లను తనిఖీలు చేయగా 115కిలోల గంజాయి పట్టుబడిందని అన్నారు.వీటితో పాటు 40వేల నగదు,6సెల్‌ఫోన్లు,రెండు కార్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.ఒరిస్స నుండి మహరాష్ట్రకు అక్రమంగా తరలిస్తుండగా, వాహనాల తనిఖీలలో రెండు కార్లు పట్టుబడ్డాయని, ఈ కేసులో మహరాష్ట్రకు చెందిన బాబా సానుశ్రీబ్ ఏక్‌నాథ్ ఖాధర్,అంజీనాథ్ గహీనాథ్ బాడేలను అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఈకార్యాక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కే.శ్రీనివాస్‌రావు,గాంధీ నాయక్, వీణారెడ్డి, చంద్రశేఖర్,యాదయ్య, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

## రెవెన్యూ విభాగంలో అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు

## రెవెన్యూ యంత్రాంగానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, విపత్తుల నిర్వహణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకండా కురుస్తున్న భారీ వర్షాలు మరో రెండు రోజుల పాటు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గోదావరి ఉధృతి క్రమక్రమంగా పెరుగుతుండడంపై గోదావరీ పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్‌లకు సూచించారు. ప్రధానంగా ఖమ్మం, భద్రాద్రి, కొత్తగూడం జిల్లాలో గోదావరి ఉధృద్ధి, పరిస్థితులపై జిల్లాల కలెక్టర్‌లో మాట్లాడి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. వరద ముప్పు ప్రాంతాలలో సహాయ చర్యలు మరింత ముమ్మరం చేయాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. అధిక వర్షాలు కురుస్తున్న ఖమ్మం, కొత్తగూడం, ములుగు, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టిసారించాలన్నారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ సంబంధిత చర్యలపై ఆదేశాలు జారీ చేవారు. విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి తదితర విభాగాలతో రెవెన్యూ యంత్రాంగం సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ విభాగంలో అధికారులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని మంత్రి ఆదేశించారు.

# సైబరాబాద్ పోలీసులకు పట్టుబడిన అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా

## రూ. 7 కోట్ల విలువచేసే హెరాయిన్ పట్టివేత

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** సైబరాబాద్ పోలీసులు మరో అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠాను పట్టుకున్నారు. రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు హెరాయిన్‌ను స్మగ్లింగ్ చేస్తున్న నలుగురు స్మగ్లర్లను సైబరాబాద్ పరిధిలోని శంషాబాద్ ఎస్ఓటి, మాదాపూర్ పోలీసులు సంయుక్తంగా దాడిచేసి పట్టుకుని, వారి నుంచి రూ. 7 కోట్ల విలువైన కిలో హెరాయిన్‌ను, నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. వివరాలను సైబరాబాద్ కొత్వాల్ అవినాష్ మొహంతి శనివారం మీడియాకు వెల్లడించారు. రాజస్థాన్‌లోని నాగోర్‌కు చెందిన నేమీచంద్ భాటి డ్రగ్స్ స్మగ్లర్. జోధ్‌పూర్ జైల్లో వున్న మరో బడా డ్రగ్స్‌స్మగ్లర్ సంతోష్ ఆచార్యకు నేమీచంద్ భాటి ముఖ్యఅనుచరుడు. ఆచార్య సహకారంతో నేమీచంద్ భాటీ దక్షిణాది నగరాలను టార్గెట్ చేసుకుని తెలంగాణ సహా ఇంకొన్ని రాష్ట్రాలలో హెరాయిన్‌తోపాటు ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్మగ్లింగ్ చేయసాగాడు. నలుగురు కలిసి డ్రగ్స్ అమ్మేందుకు రెడీ అవగా ఇందులో నేమీచంద్ భాటి, నర్పట్ సింగ్‌లు కిలో హెరాయిన్ (దీని విలువ బహిరంగ మార్కెట్లో ఏడు కోట్ల రూపా యల వరకు వుంటుంది)ను నాలుగు ప్యాకెట్లలో భద్రపరిచి రాజస్తాన్ నుంచి విమానంలో హైదరాబాద్‌కు విమానంలో వచ్చారు. ఒక్కో ప్యాకెట్‌లో 250 గ్రాముల సరు కును వుంచారు. రాజస్తాన్ నుంచి నేమీచంద్ భాటీ, నర్పట్ సింగ్‌లు శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చారు. సమాచారం అందుకున్న శంషాబాద్ ఎస్ఓటి, మాదాపూర్ పోలీసులు శనివారం ఉదయం ఒక్కసారిగా దాడిచేసి నలుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కిలో హెరాయిన్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

# పదోన్నతుల తర్వాతే బదలీల ప్రక్రియను చేపట్టండి

## టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండికి రాష్ట్ర ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జెఎసి వినతి

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పదోన్నతులు కల్పించిన తర్వాతే బదిలీల ప్రక్రియను చేపట్టాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జేఏసీ టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండీ ముషారఫ్ ఫరూఖీని కోరింది. ఈమేరకు శనివారం జేఏసీ కన్వీనర్ శివాజీ, కోకన్వీనర్ పి.అంజయ్యల ఆధ్వర్యంలోని ప్రతినిధిబృందం సిఎండీని కలిసి వినతిపత్రం అందజేశారు. టిజిఎస్‌పిడిసిఎల్‌లో ఖాళీలు ఉన్నప్పటికీ ఏడున్నర సంవత్సరాలుగా పదోన్నతులు కల్పించకుండా కళ్లముందే ఉద్యగ విరమణ చేస్తున్న వారి పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. 30ఏళ్లుగా సంస్థకు సేవలిందించిన వారికి చివరి క్షణాల్లోనూ అవకాశాలు కల్పించకపోవడం బాధాకరమన్నారు. మెరిట్‌కమ్ సీనియరిటీ సమస్యపై కోర్టులో ఉన్న కేసును చూపి పదోన్నతులు ఇవ్వక పోవడం సమంజసం కాదన్నారు. ముందు పదోన్నతులు కల్పించి ,కోర్టు తీర్పు వచ్చిన రోజున అందుకు అనుగుణంగా అవసరమైతే వెనక్కి పంపించే షరుతులతో పదోన్నతులు కల్పించాలని వారు కోరారు. సంస్థలో ఇప్పటికే మూడు సిజిఎం పోస్టులతో పాటు ఐదు సూపరిండెంట్ పోస్టులు, 13డీఈ పోస్టులు, 28 ఏడీఈ పోస్టులు, 40వరకు ఏవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని వారు తెలిపారు. గతంలో రిటైర్మెంట్‌కు దగ్గర ఉన్న వారికి అవకాశం కల్పించడం కోసం డ్యూటీలో ఉన్న అధికారిని సెలవుపై పంపించి నెలరోజుల కోసం పదోన్నతులు కల్పించిన చరిత్ర ఈసంస్థకు ఉందని, ప్రస్తుతం సిఎండీ చొరవతీసుకుని అర్హత ఉన్నవారికి షరతులతోనైనాసరే అవకాశం కల్పించాలని కోరారు. ఈప్రక్రియ ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని ఆతర్వాత బదిలీలు చేపట్టాలని వారు సిఎండీని విన్నవించారు.ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు రామేశ్వరయ్య శెట్టి, నాజర్‌షరీఫ్, కరెంట్‌రావు, పిఎం రాజు, రామకృష్ణారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, రాజేష్, పున్నా నాయక్, లక్ష్మయ్య, అక్తర్, పరమేష్, తిరుపతయ్య, రవి, మధు, శ్రవణ్‌కుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.




టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండికి వినతిపత్రం అందిస్తున్న కన్వీనర్ శివాజీ, కోకన్వీనర్ అంజయ్య తదితరులు

# సోనియా, రాహుల్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుచేస్తున్న రేవంత్

## పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు



**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని ముఖ్యంగా రైతులకు రెండు లక్షల ఋణమాఫి చేసి దేశంలో మంచి పేరు తెచ్చుకుండు అని పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కులగణ చేశాకనే స్థానిక సంస్థల ఎన్నికలకు పోతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారని హనుమంతరావు అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిసిలు ఎక్కువ మంది కాంగ్రెస్‌కు ఓటు వేశారని అందుకే తెలంగాణలో అధికారంలోకి వచ్చినామని ఆయన చెప్పారు. రాహుల్‌గాంధీ ప్రధామంత్రి అయ్యే ఛాన్స్ కొద్దిలో మిస్ అయిందని, మోడీ ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందని జోస్యం చెప్పారు. యుపిఎ అధికారంలోకి వస్తే కులగణ చేపడుతామని హనుమంతరావు అన్నారు. రాహుల్‌గాంధీ ప్రతిపక్షనేతగా పార్లమెంట్‌లో బిల్లు పెట్టించాలని హనుమంత రావు డిమాండ్ చేశారు. బిహార్‌లో నితీష్‌కుమార్, తమిళనాడులో స్టాలిన్ కులగణన చేశారు అని గుర్తుచేశారు. రేవంత్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్స హిం చాలని ఆయన కోరారు. అన్ని జిల్లా కేంద్రాలలో ఐదు ఎకరాలు స్టేడి యం కోసం కేటాయించాలని అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు జరుగు తున్న ఈ నేపథ్యంలో క్రీడలకు ప్రత్యేకంగా అత్యధిక బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ విషయంలో సిఎంకు లేఖను రాస్తాను అని అన్నారు.



శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీమంత్రి హరీశ్‌రావు తదితరులు

# మా పార్టీ నేతలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారు

## పార్టీ ఫిరాయింపులపై గవర్నర్ రాధాకృష్ణన్‌కు బిఆర్ఎస్ ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిశారు. శనివారం రాజ్‌భవన్‌లో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ తర్వాత కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. మా పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామన్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని, స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు. రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్‌గాంధీ చెబుతున్న మాటలను తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కుతుందని, అక్రమంగా పది మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుందన్నారు. తేదీలతో సహా పార్టీ మారిన ఎమ్మెల్యేల వివరాలను గవర్నర్‌కు సమర్పించామన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీఫామ్‌పై పోటీ చేశారని గవర్నర్‌కు వివరించామన్నారు. పార్టీ ఫిరాయింపులపై అవసరమైతే రాష్ట్రపతిని కూడా కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు ప్రోటోకాల్ విషయంలో జరుగుతున్న అవమానాలపై, ప్రోటోకాలన ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించామన్నారు.తమ ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించిన గవర్నర్ ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పినట్లు తెలిపారు. నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి,ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కాగా, నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో గవర్నర్‌కు వివరించామన్నారు. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావరణం సృష్టిస్తున్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు.

# జిఒ 317పై కేబినెట్ సబ్‌కమిటీకి కన్సల్టెంట్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** జీవో 317పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కేబినెట్ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జీవో 317పై కేబినెట్ సబ్ కమిటీకి కన్సల్టెంట్ నియామకం ప్రభుత్వం చేపట్టింది. కన్సల్టెంట్‌గా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బి.వెంకటేశ్వర రావును నియమించారు. కాగా,ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించి స్పౌజ్,మెడికల్, మ్యుచువల్ తదితర బదిలీలకు సంబంధించి 317 జీవో వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే జీవోపై రేవంత్ సర్కార్ ఫోకస్ పెట్టింది. ఎన్నికల టైమ్‌లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోంది. అందుకోసం ప్రత్యేకంగా కేబినెట్ సబ్ కమీటిని వేసింది.



'తెలంగాణలో ఒక దశాబ్దం' ప్రభావిత జీవితాలు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, చిత్రంలో నాబార్డు తెలంగాణ శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల తదితరులు

# రాష్ట్రాభివృద్ధిలో 'నాబార్డు' భాగస్వామ్యం ఎంతో ఉంది

## రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధిలో 'నాబార్డు' భాగ స్వామ్యం ఎంతో ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. ఆర్టీసిక్రాస్‌రోడ్స్ లోని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డు) 43వ వ్యవస్థాపక దినోత్సవ సభను తెలంగాణ ప్రాంతీయ కార్యాలయంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కె.రామ కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వృద్ధి చెందడానికి వ్యవస్థాయ వృద్ధి ఎంతో ఉందని, ఇందులో తెలంగాణ అభిప్రధానంగా 'నాబార్డు' సహాయం ఎంతో విలువైందన్నారు. రైతాంగం కూడా మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను అనుసరించి తమ ఆదాయాన్ని మరింతగా పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు నాబార్డు తెలంగాణ శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ సుశీల చింతల మాట్లాడుతూ రాష్ట్రంలో పరివర్తనాత్మక ప్రాజెక్టులను రూపొందించ డంతోపాటు అమలు చేయడంలో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు కార్యక్రమంలో రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్(టిఎస్‌సిఎబి) అధ్యక్షుడు ఎం.రవీందర్‌రావు, ఆర్‌బిఐ జనరల్ మేనేజర్ అంజని మిశ్రా, ఐసిఏఆర్-ఐఐఎంఆర్ డైరెక్టర్ సి.తారా సత్యవతితోపాటు వివిధ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులతో పాటు పరిశోధన సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'తెలంగాణలో ఒక దశాబ్దం' ప్రభావిత జీవితాలు' పేరుతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

# జిఎడి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్‌రాజ్

## రాష్ట్రంలో ఆరుగురు ఐఎఎస్ అధికారుల బదిలీ

**హైదరాబాద్, జులై 20:** తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్ అధికారులకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల వరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిగా విధులు నిర్వహించిన వికాస్‌రాజ్ బదిలీ అయ్యారు. పోస్టింగ్ కోసం వేచియున్న ఆయన రవాణా, గృహనిర్మాణం, జిఏడీ(స్మార్ట్ గవర్నెన్స్) శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. పోస్టింగ్ కోసం వేచియున్న మహేశ్ దత్ ఎక్కా జిఏడీ(సర్వీసెస్) ముఖ్యకార్యదర్శిగా నియమితులయ్యారు.గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా ఉన్న ఎ.శరత్‌కు గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. స్పోర్ట్స్ డైరెక్టర్‌గా ఉన్న కొర్రా లక్ష్మీకి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. విపత్తు నిర్వహణ ప్రత్యేక కార్యదర్శిగా ఎస్. హరీష్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. హనుమకొండ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మేడ్చల్‌కు అదనపు కలెక్టర్‌గా బదలీ అయ్యారు.

# నీట మునిగిన పంట పొలాలు

ఉప్పొంగిన తాలిపేరు

వరద సహాయక చర్యల్లో రెవెన్యూ

పంచాయతీ, పోలీసు శాఖ అధికారులు

**చర్ల, ప్రభాతవార్త :** చర్ల మండలంలో శుక్రవారం రాత్రి శనివారం ఉదయం వరకు జడివాన కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతానికి కూతవేటు దూరంలో ఉండడంతో అటవీ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి చెరువులు, కుంటలు పూర్తిస్థాయిలో నిండుకుని నిండుకుండను తలపిస్తూ అలుగులు పోసాయి. పూర్వం కాకతీయ రాజులు పాలించిన ఈ ప్రాంతంలో గొలుసుకట్టు చెరువులను నిర్మించారు. ఈ గొలుసుకట్టు చెరువులు అన్ని నిండుకుని అలుగులు పోస్తూ గోదావరిలోకి వరద నీళ్లు వరవళ్లు తొక్కింది. చెరువులను ఆక్రమించుకుని పంట పొలాలు వేసిన రైతుల చేలు మునిగాయి. ఒక్కసారిగా వరద తాకిడి ఎక్కువ కావడంతో ముత్యాలవారి చెరువు గండిపడి వరద నీరు పంట పొలాలను ముంచెత్తింది.

**ఈతవాగు లోలెవెల్ బ్రిడ్జి మునక**

అర్ధరాత్రి జోరుగా కురిసిన భారీ వర్షానికి ఈతవాగు లోలెవెల్ వప్తా నీట మునిగింది. దీంతో కొత్తపల్లి లింగాపురం గొంపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు పని మీద చర్లకు రావాలంటే మొగళ్లపల్లి మీదగా చర్లకు చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్నో ఏళ్ళుగా హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి తన సిబ్బందితో అక్కడకు చేరుకుని ట్రాక్టర్ సహాయంతో ప్రయాణికులను వాగు దాటించారు.

**పాఠశాలలను ముంచెత్తిన వర్షపు నీరు**

ముందుచూపు లేక నిర్మించిన అనేక పాఠశాలలు వర్షపు నీటిలో మునిగిపోయాయి. మండలంలోని కొత్తపల్లి రాళ్ళగూడెం పాతచర్లతో పాటు మరికొన్ని పాఠశాలలో వర్షపు నీరు మోకాళ్లలోతుతో నిండిపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. దీంతో పాఠశాలలకు సెలవు ప్రకటించారు.

**ఉప్పొంగిన తాలిపేరు**

ఛత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు చింతవాగు, తాలిపేరు, రోటెంతవాగు ప్రమాదకరస్థాయిని దాటి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. వీటి ద్వారా దిగువ ఉన్న తాలిపేరులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. వరద ఉధృతిని పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్టుకు చెందిన 25 గేట్లను పూర్తి స్థాయిలో ఎత్తి 1,31,840 క్యూసెక్కుల వరద నీటిని దిగువ ఉన్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 1,34,500 క్యూసెక్కుల నీరు వస్తుంది. తాలిపేరుకు వరద ఉధృతి పెరగడంతో భద్రాచలం ఆర్డీవో ప్రాజెక్టును సందర్శించి



వరద తాకిడిపై ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# ఎన్టీఆర్ మార్గదర్శకంలో ఎదిగా

## కమ్మ అంటే అమ్మలాంటి వారు..

## విశ్వనగరంగా తీర్చిదిద్దడంలో తోడ్పాటు అందించండి: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), జులై 20, ప్రభాతవార్త:** కమ్మవారంటే అమ్మలాంటి వారని, ఆకలితో వచ్చిన వారందరికి కడుపునిండా అన్నం పెట్టే అమ్మకు ప్రతీక కమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాను ఎన్టీఆర్ లైబ్రరీలో నేర్చుకున్న చదువే ఈరోజు జీవితంలో ఉన్నత స్థానానికి రావడానికి ఉపయోగపడ్డ దన్నారు. శనివారం మాదాపూర్‌లోని హెచ్ఐసిసి 'లో జెట్టి కుసుమ్‌కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన 'కమ్మ గ్లోబల్ ఫెడరేషన్' సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నేలను నమ్ముకొని వ్యవసాయం చేసి మట్టిలోంచి బంగారు పంటలు తీసి అన్నంపెట్టేది కమ్మకులమన్నారు. సారవంతమైన నేల, సమృద్ధిగా నీరు ఉండే ప్రాంతంలో కమ్మవారు నివాసముంటారని, కష్టపడే తత్వంతో పదిమందిని ఆదుకునే నేపథ్యం కమ్మకులానిదన్నారు. ఎన్టీఆర్ అంటే రాజకీయాలకు, నాయకత్వానికి ఒక బ్రాండ్ అని,ఆయన ఇచ్చిన అవకాశాలతోనే నేడు దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలు మనుగడ సాగిస్తున్నాయన్నారు. ఎన్‌జీరంగా,వెంకయ్యనాయుడు,చంద్రబాబునాయుడు లాంటివారు ఎన్టిఆర్ తయారుచేసిన నాయకులని వారు రాజకీ యాల్లో ఎనలేని ఖ్యాతి గడించారన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్‌పార్టీకి ఎదురేలేదు, బలమైన నాయకురాలిగా ఇందిరా గాంధీకి ఎదురేలేదు అన్న తరుణంలో ఎన్టీఆర్ తీసుకువచ్చిన సంకీర్ణ రాజకీయాలే ఈరోజు దేశాన్ని ఏలుతున్న వారికి అవకాశాలి చ్చాయన్న విషయం మరువ కూడదన్నారు. నాడు తెలుగుదేశం,జనతాపార్టీ పొత్తులో భాగంగా రెండు సీట్లు బిజెపి గెలిస్తే అందులో హనుమ కొండలో టిడిపి మద్దతుతోని జంగారెడ్డి బిజెపి అభ్యర్థిగా గెలిచారని గుర్తుచేశారు. నేషనల్‌ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, ఎన్‌డిఎ కూటమి ఏదైనా ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ఎన్టీఆర్ సంకీర్ణ రాజకీయాల ఆలోచనలతోనే సాధ్యమైందన్నారు. అమరావతినుంచి సిలికాన్‌వ్యాలీ వరకు కమ్మవారి కృషిని ఎవరు కాదనలేనిదన్నారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మార్చడంలో భాగ స్వాములు కావాలని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆహ్వానిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివక్ష ఉండదని, ఎవరి కులాన్ని వారు అభిమానించుకుంటూనే పక్క కులాన్ని గౌరవించేవారే ఇక్కడి ప్రజలన్నారు. నాడు తెలంగాణ ఉద్యమం జరుగుతున్నప్పుడు తెలంగాణ పిల్లలు అమెరికాలో వైట్‌హౌజ్ ఎదుట నిరసన తెలిపారని, అక్కడ అమెరికా ప్రభుత్వమే అనుమతిచ్చినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది నిరసన తెలపాలన్నప్పుడు వారిని నిర్భందించాలనే ఆలోచన గత ప్రభుత్వ పతనానికి దారితీసిందన్నారు. వెంకయ్యనాయుడు రాష్ట్రపతి అవుతాడని అంతా భావించామని, నేడు ఢిల్లీలో నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎన్టీఆర్,పివి.నర్సింహారవు, ఆతర్వాత జైపాల్‌రెడ్డి లాంటి నాయకులు మన తెలుగువారు జాతీయ స్థాయిలో మంచి నాయకులుండేవారని, నేడు ఆలోటు కనిపిస్తుందన్నారు. అలాంటి నాయకులుగా తెలుగువారు మరోమారు రానించాల్సిన అవసరముందని, అలాంటివారిని మనమంతా ప్రోత్సహించాలన్నారు. గత ప్రభుత్వం కమ్మసంఘానికి ఐదు ఎకరాలు భూమి ఇచ్చినట్టే ఇచ్చి వంద కొర్రీలు పెట్టినట్లు తన దృష్టికి వచ్చిందని, సమస్యలన్నీ పరష్కరించి అందులో అద్భుతమైన కమ్మసంఘం భవనాన్ని కట్టుకునేందుకు తోడ్పడుతానన్నారు. కుసుమ్‌కుమార్,గాంధీ కలిసి ముందుకువస్తే తాను అన్నివిధాలా సహకరిస్తానన్నారు. పదిమందికి ఉపయోగపడాలన్న కమ్మవారి డిఎన్ఎలో ఉన్న సహజ లక్షణాన్ని కోల్పోవద్దని మరింత పెంచుకోవాలని కోరారు. సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేంనరేందర్‌రెడ్డి, శేరిలింగంపల్లి శాసనసభ్యుడు ఆరెకపూడిగాంధీ, తమిళనాడు మాజీ గవర్నర్ రామ్మోహన్‌రావు, మాజీ ఎంపి మురళీమోహన్,తమిళనాడు ఎంపి కళానిధి,తానా అధ్యక్షుడు నిరంజన్,సూరపునేని లక్ష్మినారాయణ,కట్టా సుబ్రహ్మణ్యంనాయుడు,చల్లా రాజేంద్రప్రసాద్, వసంతనాగేశ్వర్‌రావు, వద్దే శోభ నాద్రీశ్వర్‌రావు, సత్యవాణి,ఎనపతినేని శ్రీనివాస్, జీవితరాజశేఖర్, కోనేరు మురళీకృష్ణ, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహాదారుడిగా బాధ్యతలు స్వీకరించిన కె.కేశవరావు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ అఫైర్స్ సలహాదారుడిగా మాజీ పార్లమెంటు సభ్యులు కె.కేశవరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. శనివారం సచివాలయంలో సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అదేవిధంగా హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు పలువురు నప్రజాప్రతినిధులు, ప్రముఖులు కేశవరావును పుష్పగుచ్ఛాలు, శాలువతో సత్కరించి అభినందించారు. కాగా ఈనెల 6వ తేదిన ప్రభుత్వ సలహాదారుడిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.

# ముంబయిలో భారీ వర్షాలకు కూలిన భవనం, ఇద్దరి మృతి



**ముంబయి, జులై 20:** గత కొద్ది రోజులుగా ముంబయిలో కురుస్తున్న భారీ వర్షాలతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా శనివారం ఓ భవనం కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురు గాయపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గ్రాంట్ రోడ్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉదయం 10.30 గంటలకు భారీ వర్షాల కారణంగా ఓ భవనంలోని ఒక భాగం కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. భవనంలోని ఒక భాగం పూర్తిగా కూలిపోగా, మరికొంత భాగం ప్రమాదకరంగా వేలాడుతూ ఉంది. కాగా అగ్నిమాపక సిబ్బంది ఇప్పటివరకు 13 మందిని రక్షించారు. భవనం లోని నివాసితులు శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, వారిని బయటకు తీయడానికి సహాయకచర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు పేర్కొన్నారు.

# తుమ్మిడిహట్టి కట్టితీరుతాం

>> తుమ్మిడిహట్టి నుంచి స్థలమార్పుచేసి కట్టారని ఎంత ఎక్కువ వ్యయం అయితే అంత ఎక్కువ కమీషన్ వస్తుందని కట్టారని తెలంగాణ ప్రజల భవిష్యత్‌ను పణంగా పెట్టి సుమారు లక్షా 20వేల కోట్ల నిర్మాణ వ్యయంతో ఈ ప్రాజెక్టును కట్టి నిరర్థక ఆస్థిగా గత ప్రభుత్వం మలిచిందని ఆవేదన చెందారు.గత ప్రభుత్వం కీర్తి కండూతి, కమీషన్ల కక్కుర్తి కోసం అట్టహాసంగా ఆర్భాటంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మాణం చేశారని అన్నారు, ఎక్కువ పైసలు ఖర్చుపెడితే ఎక్కువ కమీషన్ వస్తుందని భావించారే కానీ తెలంగాణ సాగునీటి ప్రయోజనాలు పరిరక్షణ కోసం ఈ ప్రాజెక్టులను నిర్మించలేదని ఆరోపించారు. మూడు బ్యారేజిల పంపులు నడిస్తే తెలంగాణలో వినియోగించే మొత్తం కరెంటు దీనికే ఉపయోగపడుతుందని అన్నారు. అంతేకాదు సంవత్సరానికి పదివేల కోట్లు కరెంటు చార్జీలు చెల్లించాల్సి వస్తుందని తెలిపారు. కెటిఆర్ ఎన్‌డిఎస్‌ఏ ఇంజనీర్ల కంటే తెలివైనవాడని నమ్ముతున్నాడని కాళేశ్వరం ప్రాజెక్టును నాశనం చేసినవారే సలహాలు సూచనలు ఇస్తుండటంతో ప్రజలు నవ్వుకుంటున్నారని ఉత్తమ్ అన్నారు. కెసిఆర్ పాలనలో నే మేడిగడ్డ పునాది ఆరు అడుగులు కుంగింది. కనీసం కుంగుబాటుపై కెసిఆర్ నోరెత్తిమాట్లాడలేదని విమర్శించారు.కాళేశ్వరం ప్రారంభమైన నాటి నుంచి కేవలం 65 టిఎంసిలు గత ఐదేళ్ళలో ఎత్తిపోశారని ఇక ప్రచారం మాత్రం ఎక్కడ నీళ్ళుఉన్నా అవి కాళేశ్వం నీళ్లే అన్నట్లు చూపారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాళేశ్వరం వడ్డీ చార్జీలు ఏటా 15వేలు, విద్యుత్‌చార్జీలు 10వేలు మొత్తం నిర్వహణ కోసం 25వేల కోట్ల రూపాయలు పెట్టాల్సివస్తుందని దీనివల్ల కలిగిన అదనపు ఆయకట్టులేదని అన్నారు. ఏదైనాప్రాజెక్టు కడితే కనీసం ఆయకట్టు ఉంటుంది ఏ ఆయకట్టులేకుండా కట్టారని దుయ్యబట్టారు.

# త్వరలో మేడిగడ్డను సందర్శించి విడియోలు తీస్తాం

## గోదావరిలో కాంగ్రెస్ కుట్రలు కొట్టుకుపోయాయి

## కాళేశ్వరం ప్రాజెక్టుపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** త్వరలో మేడిగడ్డను సందర్శించి అక్కడి వాస్తవాలను వీడియోలు తీసి ప్రజలకు వివరిస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. కాళేశ్వరంలో లక్షల కోట్ల అవినీతి జరిగిందని, మేడిగడ్డ పూర్తిగా కొట్టుకుపోయిందని మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ సిగ్గుతో తలదించుకునే పరిస్థితి వచ్చిందని కెటిఆర్ అన్నారు. మేడిగడ్డలో జరిగింది చిన్న విషయమే అని తాము మొదటి నుంచి చెబుతున్నామని కానీ దాన్ని కాంగ్రెస్ పార్టీ భూతద్దంలో పెట్టి చూపిందని విమర్శించారు. మేము అన్నట్లుగానే కొద్దిరోజుల్లోనే మేడిగడ్డను రిపేర్ చేశారని ఈరోజు గోదావరిలో వరద వస్తున్నా దాన్ని తట్టుకుని మేడిగడ్డ నిలబడిందని ఇదే కాళేశ్వరం గొప్పతనానికి నిదర్శనం అన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని... కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకొని సలా చేస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భారీ వర్షాలతో కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో కళకళలాడుతున్న వీడియోను కెటిఆర్ పోస్ట్ చేశారు.

పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలు పటాపంచాలయ్యాయని... కానీ కెసిఆర్ సమున్నత సంకల్పం... జైకొడుతోంది. జల హారతి పడుతోందని ఆయన పేర్కొన్నారు. లక్షల క్యూసెక్కుల గంగా ప్రవాహంలో లక్ష కోట్లు వృథా చేశారనే విమర్శలు గల్లంతయ్యాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మాత్రం మొక్కవోని దీక్షతో నిలబడిందని, కొండంత బలాన్ని చాటి చెబుతోందని పేర్కొన్నారు.

# మహిళా ఆర్టిస్టుతో అసభ్యంగా ప్రవర్తించిన సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్‌పై వేటు

**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** తన భర్త దాష్టికాలపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ మహిళా ఆర్టిస్టుతో అసభ్యకరంగా ప్రవర్తించిన సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పురీం దర్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేస్తూ సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి ఆదేశాలు జారీ చేశారు. సనత్‌నగర్ పరిధిలో నివసించే మహిళా టీవీ ఆర్టిస్టు తన భర్త చి త్రహింసలకు గురిచేస్తున్న విషయమై ఇటీవల పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆమె సెల్‌ఫోన్‌కు తన సెల్‌ఫోన్ ద్వారా నీవు చాలా అందంగా వున్నావు...నేను ఎక్కడికి పిలిస్తే అక్కడికి రావాలి...అప్పుడు నీ ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటాను..లేకుంటే లేదని అసభ్య కరంగా మెసేజ్‌లు పంపాడు. ఈ మెసేజ్‌లను చూశాక షాక్‌కు గురైన సదరు ఆర్టిస్టు దీనిపై కమిషనర్ అవినాష్ మొహంతిని కలిసి ఫిర్యాదు చేశారు.

# రూ. 2.75 లక్షల కోట్లతో పద్దు!

## 25న రాష్ట్ర బడ్జెట్.. 23న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

## 25న ఉదయం 9గంటలకు కేబినెట్ భేటీ

## బడ్జెట్ ఏర్పాట్లపై సిఎస్ శాంతికుమారి సమీక్ష



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 20:** బడ్జెట్ ప్రతిపాదనలను చర్చించి అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు అనుమతి ఇవ్వడం కోసం రాష్ట్ర మంత్రివర్గం ఈనెల 25న సమావేశం కానుంది. ఉదయం 9 గంటలకు అసెంబ్లీలోని కమిటీ హాల్1లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాల అదే రోజున అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. కాగా, ఈనెల 23నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సచివాలయంలో శనివారంనాడు ఉన్నతాధికా రులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తే ప్రశ్నలకు వీలైనంత త్వరగా కచ్చితమైన సమగ్ర సమాచారంతో సమాధానాలు పంపాలని అమె అధికారులను ఆదేశించారు. సమావేశాలు జరుగుతున్నప్పుడు సమన్వయ సమాచార లోపం లేకుండా సీనియర్ అధికారులు అసెంబ్లీలో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆమె సూచించారు. రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈనెల 25న ప్రవేశపెట్టనున్న ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. ఆ తర్వాత రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ ఉంటుందన్నారు. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి బడ్జెట్‌ను సిద్ధంగా ఉంచాలని,మంత్రులు,సభ్యులు దానిని పరిశీలించి చర్చకు సంబంధించిన విషయాలను లేవనెత్తడానికి తగిన సమయం ఉంటుందని ఆయన అధికారులను కోరారు.ఈ సమావేశంలో ఆర్థిక ప్రత్యేక శాఖ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్యకార్యదర్శులు సంధీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్ రావు, బుద్ధ ప్రకాశ్ జ్యోతి, వి.కరుణ, లోకేష్‌కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25) బడ్జెట్‌ను వాస్తవ అంచనాలను తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆర్థిక శాఖకు సూచించింది. ఆదాయ, వ్యయాలపై భారీ అంచనాలతో కాకుండా, ఎంత మేరకు ఆదాయం వస్తుందనేది పక్కాగా లెక్కలు వేసి అంత మేరకే కేటాయింపులతో రూపొందించాలని నిర్దేశించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పది ఏళ్లలో ఒక్కసారి కూడా బడ్జెట్ అంచనాల ప్రకారం వందశాతం వ్యయం చేయలేదు. ఈ ఏడాది ఆ లక్ష్యాన్ని సాధించేలా వాస్తవిక బడ్జెట్ ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. గత పదేళ్లలో 2019-20లో మాత్రమే బడ్జెట్ అంచనాల్లో 97.5శాతం వ్యయమైందని శ్వేతపత్రంలో రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ ఏడాది రాష్ట్ర అదాయం, రుణాల సేకరణ పెరుగుతున్నందున బడ్జెట్ రూ.2.75లక్షల కోట్ల వరకు చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓట్ ఆన్ అకౌంట్ మొత్తం వ్యయం రూ.2,75,891 కోట్లు,రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా ప్రతిపాదించారు. ఈసారి కూడా ఇంచిమించుగా రెండు లక్షల 75వేల కోట్ల వరకు బడ్జెట్‌ను ప్రతిపాదించవచ్చునని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఈనెల 23వ తేదీన పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెడుతున్నందున వెంటనే రాష్ట్ర బడ్జెట్‌కు నిధులు కేటాయింపుపై తుదిరూపు ఇవ్వనున్నారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు,బహిరంగ మార్కెట్ నుంచి సేకరించే రుణాలను కలిసి రూ.60వేల కోట్లకు పైగానే ఉండవచ్చని ప్రాథమిక అంచనా వేస్తున్నారు.

ఇటీవల కంప్ట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్) నివేదిక ప్రకారం,గత ఆర్థిక సంవత్సరం(2023-24) రాష్ట్రానికి రూ.2.59 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని పభుత్వం బడ్జెట్‌లో అంచనా వేసింది. చివరికి రుణాలతో కలిపి రూ.2.18 లక్షల కోట్ల ఆదాయం మాత్రమే వచ్చింది. వ్యయం రూ.2.49 లక్షల కోట్లకు పైగా ఉంటుందని అంచనా వస్తే రూ.2.11 లక్షల కోట్లు చేసినట్లు కాగ్ వెల్లడించింది. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం రూ.38,234 కోట్ల రుణాలను తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఏకంగా రూ.49,589 కోట్ల రుణాలను సేకరించింది. ఇలా లక్ష్యానికి మించి రుణాలను సేకరించినా ఆదాయం రూ.2.18 లక్షల కోట్లే ఉందని కాగ్ తన నివేదిక ద్వారా వివరించింది. కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో పెద్ద ఎత్తున నిధులు వస్తాయని అంచనాలతో బడ్జెట్ రూపొందించి, చివరికి ఆవి రాకపోవడంతో వ్యయ లక్ష్యాలను సాధించలేకపోతున్నట్లు ప్రభుత్వ పరిశీలనలో వెల్లడైంది. 2023-24లో కేంద్రం నుంచి రూ.41,259 కోట్ల గ్రాంట్లు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. చివరికి రూ.9,729.91 కోట్లు మాత్రమే వచ్చాయి. అంచనా వేసిన దాంట్లో 23.48శాతం మాత్రమే కేంద్రం కేటాయించింది. కేంద్ర గ్రాంట్లలో 76.42శాతం సొమ్మును ఇవ్వకపోవడంతో, రాష్ట్ర ఆదాయం రూ.2.18 లక్షల కోట్లకే పరిమితమైంది. ఈ నేపథ్యంలో 23న కేంద్ర బడ్జెట్‌ను జాగ్రత్తగా పరిశీలించి, గ్రాంట్లపై స్పష్టమైన అవగాహన వచ్చిన తర్వాతే ఆదాయ,వ్యయాల మొత్తాలను రూపొందిం చాలని ఆర్థిక శాఖకు ప్రభుత్వం సూచనలు చేసింది.

# 'డార్లింగ్'ని ఎంజాయ్ చేయండి..

## సక్సెస్ మీట్‌లో హీరో ప్రియదర్శి



ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటించిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ప్రీమియర్స్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా విడుదలైన అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనతో డార్లింగ్ ఘన విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, శ్రీరాములు థియేటర్, ట్రిపుల్ ఏలో ప్రీమియర్స్ హౌస్ ఫుల్ షోస్ చూసిన తర్వాత చాలా మంచి గా అనిపించింది. క్రౌడ్ రెస్పాన్స్ అదిరిపోయింది. కామెడీ, ఎమోషన్స్‌కి అద్భుతంగా కనెక్ట్ అవుతు న్నారు. సినిమా చూసిన మా అమ్మ క్లాప్స్ కొట్ట డం చాలా ఆనందంగా అనిపించింది. మన ఇంట్లో నే మనం చేసిన వర్క్‌కి అలాంటి అప్రిషియేషన్ వస్తే ఆ సంతోషం వేరుంటుంది. విమెన్ ఆడి యన్స్ చాలా కనెక్ట్ అయ్యారు. సినిమా చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు. అందరి నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. రానున్న రోజుల్లో ఫ్యామిలీ ఆడియన్స్ అంతా థియేటర్స్‌కి డార్లింగ్ చూడాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూడదగ్గ సినిమా. తప్పకుండా థియేటర్స్‌కి వచ్చి డార్లింగ్ చూసి ఎంజాయ్ చేయండి. హ్యాపీ డార్లింగ్ డే. థాంక్స్ యూ' అన్నారు. హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ, డార్లింగ్ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. ఎక్కువ మంది ఫ్యామిలీ ఆడియన్స్, అమ్మాయిలు సినిమాని, దర్శి, నా కెమిస్ట్రీని చాలా ఇష్టపడుతున్నారు. జనాలు చాలా నచ్చుతుంది. ఆడియన్స్ రెస్పాన్స్ చాలా బావుంది. ప్రీమియర్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సెకండ్ హాఫ్‌లో కొన్ని ఎమోషనల్ సీన్స్‌కి క్లాప్స్ పడడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆడియన్స్ సపోర్ట్ ఇలానే ఉండాలని కోరుకుటున్నాను. అందరికీ థాంక్స్ యూ సో మచ్' అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ, డార్లింగ్ మేము ఊహించినట్లే ఆడియన్స్‌కి అద్భుతంగా రీచ్ అయ్యింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఇష్టపడుతు న్నారు. రానున్న రోజుల్లో మరింతగా ఫ్యామిలీ, విమెన్ ఆడియన్స్ డార్లింగ్‌ని ఇష్టపడతారని ఆశిస్తున్నాం' అన్నారు.


# అందరినీ ఆకట్టుకునే చిత్రం 'ఆయ్'

## థీమ్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో అల్లు అరవింద్



ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందిన చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటించారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహించారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రం నుంచి థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లాడుతూ, 'ఆయ్' అని టైటిల్ పడితే ఒక ప్రాంతానికే పరిమితం అవుతుందా? అని అనుకున్నాం. దాని కోసం ఇరవై రకాల వేరియేషన్స్‌లో అనుకున్నాం. కానీ ఫిదా టైటిల్ అన్ని చోట్ల వర్కౌట్ అయింది. కథ బాగుంటే అందరూ ఆదరిస్తారు. ఈ కథను ఒప్పుకున్న నితిన్ గారికి థాంక్స్. 'కథ చాలా సరదాగా ఉంది. కథ హిట్ అయితే అదే హీరోయిజం' అని నితిన్ అన్నారు. ఈస్ట్ గోదావరిలో వర్షంలో తీస్తానని అన్నారు. వర్షం కోసమే కోటిపైనా ఖర్చు పెట్టారు. రషెస్ చూశాను. సినిమా చూస్తే మనం నిజంగానే ఆ ఊర్లోకి వెళ్లి వర్షంలో తడుస్తున్నట్టుగా అనిపిస్తుంది అన్నారు. దర్శకుడు అంజి కె.మణిపుత్ర మాట్లాడుతూ, ఇప్పటి వరకు గోదావరి ప్రాంతాన్ని బేస్ చేసుకుని వచ్చిన చిత్రాలన్నింటిల్లోకెల్లా ది బెస్ట్ చిత్రం అవుతుంది అన్నారు. అంకిత్ కొయ్య మాట్లాడుతూ, 'నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరీ వంటి చిత్రాల్లోని కామెడీని యూట్యూబ్‌లో చూస్తుంటాం. అలాంటి కోవలోనే ఈ ఆయ్ కూడా వస్తుంది. ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసేలా ఎంతో వినోదాత్మకంగా ఈ చిత్రం ఉంటుంది అన్నారు. అజయ్ అరసాడ మాట్లాడుతూ, ఈ చిత్రానికి మ్యూజిక్ చేసే అవకాశం ఇచ్చిన బన్నీ వాస్‌కి, అల్లు అరవింద్‌కి థ్యాంక్స్ అన్నారు. చైతన్య మాట్లాడుతూ ఈ సినిమాను కొంత చూశాను. చాలా యేళ్ల తర్వాత సినిమాను చూసి బాగా నవ్వాను. ఈ చిత్రాన్ని అంజి బాగా తీశారు. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. లిరిసిస్ట్ సురేష్ బనిశెట్టి మాట్లాడుతూ, రామ్ మిర్యాల రంగనాయకి పాట నేనే రాశాను. అజయ్ అరసాడ ఈ థీమ్ పాటని కూడా నేనే రాశాను. పాటలు ఎంత పెద్ద హిట్ అవుతున్నాయో సినిమాను కూడా అంత పెద్ద హిట్ చేస్తారని ఆశిస్తున్నాను. ఇంత పెద్ద బ్యానర్లో పాటలు రాసే అవకాశం రావడం ఆనందంగా ఉంది అని అన్నారు. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, డైనమిక్, యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కలయికలో జీఏ2 పిక్చర్స్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను అందిస్తూ వస్తున్నారు. భలే భలే మగాడివోయ్, గీతా గోవిందం, టాక్సీ వాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వంటి హిట్ చిత్రాలు ఈ బ్యానర్‌లో రూపొందాయి.

# ఆగస్టు 15న 'తంగలాన్' రిలీజ్



చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పిరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేనరటికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. తంగలాన్ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. తంగలాన్ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందించారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన తంగలాన్ సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే మనకి మనకి లిరికల్ సాంగ్ కూడా ఛాట్ బస్టర్ అయ్యింది. రిలీజ్ చేసిన ప్రతి కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ రావడం తంగలాన్ మూవీ మీద ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. తంగలాన్ ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లిన అనుభూతిని కలిగించనుంది. నటీనటులు: చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై తదితరులు.

# 'ఉరుకు పటేల' ఫస్ట్ లుక్ విడుదల




హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులు మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల, ఇప్పుడు మరింతగా ప్రేక్షకులకు దగ్గరయ్యే కథాంశాలతో సినిమాలు చేయటంపై తన దృష్టిని సారిస్తున్నారు. అందులో భాగంగా తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకుల పటేల'తో ఆడియెన్స్‌ను అలరించబోతున్నారు. 'గెట్ ఉరికిఫైడ్' సినిమా ట్యాగ్‌లైన్. మేకర్స్ 'ఉరుకు పటేల' ఫస్ట్‌లుక్‌ను విడుదలైంది. పోస్టర్‌ను గమనిస్తే తేజస్ కంచర్ల పరిగెడుతుంటే అతని వెనుక కత్తిని ఎవరో విసిరేసినట్లు కనిపిస్తుంది. మరోవైపు మంగళసూత్రం, పోస్టల్ బ్యాలెట్ పేపర్, పాల క్యాన్ అన్నీ కనిపిస్తున్నాయి. ఇది గ్రామీణ నేపథ్యంలో భావోద్వేగాల ప్రధానంగా సాగే చిత్రమని తెలుస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తి పెంపొందించేలా ఉంది. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాలభాను ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమా టోగ్రఫీ అంది స్తోన్న ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఇప్పటికే సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తామని చిత్రయూనిట్ తెలియజేసింది.




# 'రాబిన్‌హుడ్' ఫస్ట్ లుక్

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ 'రాబిన్‌హుడ్'. శ్రీలీలా హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజేంద్రప్రసాద్ బర్త్‌డే సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా బర్త్‌డే విషెస్ అందిస్తూ రాబిన్‌హుడ్‌లో ఆయన ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్ ఏజెంట్ జాన్ స్నో అకా జనార్ధన్ సున్నిపెంటగా ఆయన క్యారెక్టర్‌ని పరిచయం చేశారు. ఏజెంట్ గెటప్‌లో ఆయన కనిపించడం చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంది. ఇందులో ఆయన క్యారెక్టర్ చాలా క్రూసియల్ అండ్ ఎంటర్ టైనింగ్‌గా ఉండబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్ డివోపిగా పనిచేస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. రాబిడ్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న విడుదల కానుంది. నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు.




# 'యావరేజ్ స్టూడెంట్ నాని' 'సారా సారా' సాంగ్



టాలీవుడ్‌లో ట్రెండ్ మారింది. ఆడియెన్స్ టేస్ట్‌కు తగ్గట్టుగా సినిమాలు వస్తున్నాయి. పెద్ద హీరోల చిత్రాలను కూడా ప్రేక్షకులు తిరస్కరిస్తున్నారు. కంటెంట్ ఉంటే చిన్న చిత్రాలను నెత్తిన పెట్టుకుంటున్నారు. అందుకే టాలీవుడ్ మేకర్లు కొత్త కథలు, కాన్సెప్టుల మీద ఫోకస్ పెడుతున్నారు. ఈ క్రమంలోనే దర్శకులు హీరోలుగా, హీరోలు దర్శక రచయితలుగా మారుతున్నారు. మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా విజయాన్ని అందుకు న్నారు. ఇప్పుడు ఈ దర్శకుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'యావరేజ్ స్టూడెంట్ నాని' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహాదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన కాన్సెప్ట్ పోస్టర్, మోషన్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కూల్ అప్‌డేట్‌ను ఇచ్చారు. బయట ఉన్న కూల్ వెదర్‌కు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా, హాయినిచ్చేలా సాగే ఓ మెలోడీ పాటను వదిలారు. సారా సారా అంటూ సాగే ఈ పాటను శివకృష్ణచారి ఎర్రోజు రచించగా, పద్మలత, అనుదీప్ దేవ్ ఆలపించారు. కార్తిక్ బి కొడకండ్ల ఇచ్చిన బాణీ ఎంతో వినసొంపుగా ఉంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ఆడియెన్స్ ముందకు రాబోతోంది. ఈ సినిమాలో స్నేహ మాలవ్య, సాహిబా భాసిన్, వివియ సంతలు హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి సజీష్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫీని నిర్వహించగా, కార్తీక్ బి కొడకండ్ల సంగీతం అందించారు. ఉద్ధవ్ ఎస్ బి ఈ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేశారు. తారాగణం: పవన్ కుమార్ కొత్తూరి, స్నేహ మాలవ్య, సాహిబా భాసిన్, వివియా సంత్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, ఖలేజా గిరి తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: పవన్ కుమార్ కొత్తూరి, నిర్మాతలు: పవన్ కుమార్ కొత్తూరి, బిషాలి గోయెల్, సంగీతం: కార్తీక్ బి కొడకండ్ల, డిఓపి: సజీష్ రాజేంద్రన్, ఎడిటర్: ఉద్ధవ్ ఎస్‌బి, సాంగ్స్ కొరియోగ్రఫీ: రాజ్ పైడి మాస్టర్, ఫైట్స్: నందు, పిఆర్ఓ: ఎస్ ఆర్ ప్రమోషన్స్.

# అక్టోబర్ 31న 'మెకానిక్ రాకీ'



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ తన అప్ కమింగ్ మూవీలో 'మెకానిక్ రాకీ'గా అలరించబోతున్నారు. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. హై బడ్జెట్‌తో భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ సరసన మీనాక్షిచౌదరి హీరోయిన్ నటిస్తోంది. మెకానిక్ రాకీ చిత్రాన్ని అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్‌పోస్టర్ విశ్వక్‌సేన్ గన్, రెంచ్‌ను పట్టుకుని బాడ్‌యాస్ అవతార్‌లో కనిపించారు. మెకానిక్ తన క్యారెక్టర్ ప్రజెంట్ చేస్తూ, పోస్టర్‌లో ఓల్డ్‌కార్స్ కూడా వున్నాయి. కామెడీ, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రంలో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు. మనోజ్ కటసాని డీవోపీ, అన్వర్‌అలీ ఎడిటర్, క్రాంతిప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. నటీనటులు: విశ్వక్‌సేన్, మీనాక్షిచౌదరి, నరేష్, వైవాహర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్.
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి, నిర్మాత: రామ్‌తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ: ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యంరాజేష్, విద్యాసాగర్ జె, కాస్ట్యూమ్ డిజైనర్: కళ్యాణి, ప్రీతమ్ జుక్కర్ తదితరులు.

# ఒలింపిక్స్‌లో మొదటి తెలుగమ్మాయి !

**ఇప్పుడెక్కడ చూడూ ఒలింపిక్స్ గురించిన కబుర్లే! ఇంతకీ మన తెలుగు అమ్మాయిలు ఈ పోటీల్లో పాల్గొనడం ఎప్పుడు ప్రారంభమైంది అన్న సందేహం ఎప్పుడైనా వచ్చిందా? 1956లోనే తొలి తెలుగమ్మాయి ఒలింపిక్స్‌లో పోటీ పడింది. ఆమెవరంటే..**




మేరీ లీలా రావ్..స్వస్థలం మచిలీపట్నం. పదహారేళ్లకే ఒలింపిక్స్ ట్రాక్‌పై పరుగు తీశారామె. పరుగుపై ఆసక్తికి కారణం మాత్రం నాన్న ఎంకె రావ్. ఈయన అప్పట్లోనే విదేశాల్లో ఇంజినీరింగ్ చేశారు. ఆ సమయంలోనే బృంద పరుగులో సభ్యులయ్యారు. తరవాత భారత్‌కి తిరిగొచ్చారు. ఆయన ఆసక్తే చిన్న కూతురు మేరీకి వచ్చింది. ఓసారి ఆ ట్రాక్‌లు, వాటిల్లో పరుగు తీయడం చూపించమని కోరితే అమెరికా తీసుకెళ్లారు. ఆమెను ఆకర్షించడంతో అక్కడి స్నేహితుడితో శిక్షణ ఇప్పించారు. అలా 12 ఏళ్ల వయసులో స్ప్రింటర్‌గా మారామె. ఉదయం 4.30కే సాధన మొదలుపెట్టేవారు. కాలిఫోర్నియాలోని శాన్ జోస్ స్టేట్ కాలేజీలో చదువుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా చీరలో ఉండే ఆమె.. పరుగు సమయంలో మాత్రం షార్ట్స్‌కి మారేవారు. 100మీ. పరుగు, 80మీ. హర్డిల్స్‌లో శిక్షణ తీసుకుని ఒలింపిక్స్‌లో పోటీపడ్డారు. 1956 మెల్‌బోర్న్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో పోటీపడిన ఏకైక భారతీయ మహిళ మేరీ. తొలి రౌండ్‌లోనే వెనుదిరిగినా ఆసియాలోనే అత్యంత వేగంగా పరుగెత్తే మహిళల్లో ఒకరిగా నిలిచారు. 1958 ఆసియన్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఫుట్‌బాల్, గోల్ఫ్ క్రీడాకారిణి కూడా. □



# వ్యాస మహర్షి పుట్టిన రోజే 'గురుపూర్ణిమ'

**ప్రతి సంవత్సరం ఆషాడశుద్ధ పౌర్ణమి రోజున గురుపూర్ణిమ జరుపుకుంటారు. ఈరోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటారు. తమ జీవితానికి దిశానిర్దేశం చేసి, ముక్తివైపు నడిపించినందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారు. ఈరోజు వ్యాసమహాముని పుటిన రోజు కాబట్టి దీనికంత ప్రాముఖ్యత ఉంది.** ఈరోజు చాలా మంది ప్రజలు రోజంతా ఉపవాసం ఉంటారు. సూర్యోదయం వేళ ఉపవాసం ఆరంభించి, చంద్రోదయం వేళకు ఉపవాసం ముగుస్తారు. గురువును భగవంతునికి భక్తుకుని మధ్య సంధాన కర్తగా భావిస్తుంటారు. వేదవ్యాసుని మానవజాతి కంతటికీ మంచి ఆధ్యాత్మిక వారసత్వాన్ని మిగిల్చివెళ్లాడు. కాబట్టి ఆయన్న మానవవాలికంతటికీ గురువుగా భావిస్తుంటారు. వేదవ్యాసుని పూర్వనామం కృష్ణద్వైపాయనుడు. వేదకాలపు సంస్కృతినంతా నాలుగు వేదాల్లో ఆయన సంకలం చేసిన తర్వాత ఆయన్ను వేదవ్యాసుడిగా పిలవడం ప్రారంభించారు. వేదాలతో పాటు మహాభారతం, మహాభాగవతంతో పాటు అష్టాదశపురాణాలు రచించాడు వ్యాసుడు. వ్యాసుడు సప్తచిరంజీవుల్లో ఒకడు. దక్షిణభారతదేశంలో కొన్ని ప్రాంతాల్లో పూర్ణిమ వ్రతాన్ని ఆదిశక్తి పేరిట ఆచరిస్తుంటారు. ఈపర్వదినం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పూర్ణిమనాడు కొంతమంది సత్యనారాయణవ్రతాన్ని లేదా పూజను నిర్వహిస్తుంటారు. షిరిడీ సాయినాధుని ఆలయాల్లో నేటి నుంచి మూడు రోజుల పాటు గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. చరిత్ర..

వ్యాసులు మహాభారత రచయిత. పరాశర ఋషి మరియు ఓ మత్స్యకారుని కుమార్తె సత్యవతికి జన్మించిన రోజు కాబట్టి ఈరోజును వ్యాసపూర్ణిమగా కూడా జరుపుకుంటారు. వేద వ్యాసుడు తన కాలంలో ఉన్న అన్ని వేద స్తోత్రాలను సేకరించి వాటి లక్షణాలను మరియు ఆచారాలలో ఉపయో గించడం ఆధారంగా వాటిని నాలుగు భాగాలుగా విభజించడం ద్వారా వేద అధ్యయనాల కారణానికి గొప్పసేవచేశాడు. తర్వాత వాటిని తన నలుగురు ముఖ్య శిష్యులైన పైల. వైశంపాయన, జైమిని మరియు సమంతులకు బోధించాడు. ఈ విభజించడం మరియు సవరించడం వలన ఆయనకు గౌరవ ప్రదమైన 'వ్యాస' లభించింది. ఆయన వేదాలను ఋగ్, యజుర్, సామ, మరియు అధర్వ అని నాలుగు భాగాలుగా విభజించారు. గురుపౌర్ణమి సందర్భంగా హిందూమతం, బౌద్ధమతం, జైనమతంలో వివిధ రకాలుగా గురుపౌర్ణమి వేడుకలను నిర్వహించుకోవడం సంప్రదాయం. నేపాల్‌లో ట్రీనోక్ గుహపూర్ణిమ పాఠశాలల్లో పెద్దరోజు. ఈరోజు నేపాలీలకు ఉపాధ్యాయ దినోత్సవం. విద్యార్థులు తమ ఉపాధ్యాయులను రుచికరమైన వంటకాలు,దండలు మరియు స్వదేశీ బట్టతో తయారు చేసిన టోపి అని పిలచే ప్రత్యేక టోపీలను అందజేస్తారు. ఉపాధ్యాయులు చేసిన కృషిని అభినందించేందుకు విద్యార్థులు తరచూ పాఠశాలల్లో ప్యాన్‌ఫేర్‌లను నిర్వహిస్తారు. భారతీయ విద్యావేత్తల్లో వారి కులమతా లకు అతీతంగా భారతీయ విద్యావేత్తలు తమ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజును జరుపుకుంటారు. వ్యాసపౌర్ణమిరోజు పూజా విధానం..కొత్త అంగవస్త్రం మీద (నేలమీద పరచి) బియ్యం పోస్తారు. ఆ బియ్యంపైన నిమ్మకాయలు ఉంచుతారు. శంకరులు అతని నలుగురు శిష్యులు వచ్చి దానిని అందుకుంటారని నమ్మకం. పూజ అయ్యాక ఆ బియ్యం తీసుకెళ్ళి పిడికెడు చొప్పున తమ ఇండ్లలో బియ్యంలో కలుపుతారట. బియ్యం, కొత్త వస్త్రం లక్ష్మి చిహ్నం. నిమ్మపళ్ళు కార్యసిద్ధికి సూచన. నిమ్మపళ్ళు లక్ష్మి కటాక్షానికి చిహ్నం. దక్షిణాదిన కుంభకోణంలో శృంగేరిలో శంకర మఠాలలో వ్యాసపూర్ణిమ ఎంతో వైభవంగా జరుపుకుంటారు. అయితే ఈరోజున దేశంలోని మహర్షులంతా వ్యాసుని రూపంలో ఉన్న తమ గురువుని కొలుస్తారని పండితులు చెబుతారు.







వైష్ణవపురాణం ప్రకారం దానం చేస్తే ఆషాడ పూర్ణిమనాడు విష్ణులోకం పొందుతారట. వ్యాసుడు సకల కళానిధి. సకలశాస్త్రవేత్త, శస్త్ర చికిత్స వేది, మేధానిధి, వైద్యపరుడు, ఆత్మ విద్యానిధి, ఈరోజున అష్టాదశ పురాణ నిర్మాత అయిన వ్యాసుని తప్పక పూజించాలి.

**సి.మెహర్ కుమార్**

# జుట్టుకి ముల్తానీ మాస్క్ !

**తక్కువ ఖర్చుతో తొందరగా తాజా మెరుపుని పొందాలంటే మనందరి మొదటి ఎంపిక ముల్తానీ మట్టే. దీన్ని ఎక్కువగా ముఖానికి మాస్క వేసుకునేందుకు వాడతారనే తెలుసు. కానీ ఇది జుట్టుకీ బోలెడన్ని ప్రయోజనాలు ఇస్తుందట.**



★. ముల్తానీ మట్టి జుట్టకి ఉన్న మురికినీ, చుండ్రునీ వదలిస్తుంది. మాడుపై అదనంగా విడుదలయ్యే నూనెల్ని నియంత్రిస్తుంది. కండిషనర్‌గా పనిచేసి కురులను మృదువుగా, మెరిసేలా చేస్తుంది. ఇందుకు ముల్తానీ మట్టి, బియ్యప్పిండి సమాన భాగాలుగా తీసుకుని కప్పు పెరుగు, ఓ గుడ్డులోని తెల్లసొన కలిపి మెత్తని పేస్టులా చేయాలి. దీన్ని మాడు నుంచి చివర్లకు పట్టించాలి. అరగంటాగి గాఢత లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి.

★ నాలుగుచెంచాల మల్తానీ మట్టికి రెండుచెంచాల నిమ్మరసం, చెంచా పెరుగు చేర్చి పేస్ట్‌లా చేయాలి. దీనిన కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించాలి. అరగంటాగి రసాయనాలు లేని షాంపూతో తలస్నానం చేస్తే సరి. కురులు నిగనిగలాడతాయి. ఇందులోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబయాల్ లక్షణాలు చుండ్రుని తగ్గిస్తాయి. □

# ఉబకాయాన్ని నివారించే యోగర్ట్

**అనేక వంటల్లో యోగర్ట్ ఉపయోగిస్తుంటాం.** ఇంతకీ యోగర్ట్ రుచికి మాత్రమేనా అంటే కాదు.. ఇది మంచి పోషకాహారం. ఇందులో క్యాల్షియం, విటమిన్లు, రైబోఫ్లావిన్, భాస్వరం, మెగ్నీషియం, పొటాషియం విస్తారంగా ఉన్నాయి. ఆరోగ్యనిపుణులు దీన్ని ఇమ్యూనిటీ బూస్టర్ అంటారు. యోగర్ట్‌లో ఎన్ని ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో చూడండి.



రక్తంలో చెక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా, మృదువుగా ఉంచుతుంది. అరుచి, ఆకలి మందగించడం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. జీవక్రియను మెరుగుపరుస్తుంది. కడుపుబ్బరం, డయేరియా, మలబద్ధకం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఊబకాయం రానివ్వదు. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున వాపు, దద్దుర్లు లాంటివి తగ్గిస్తుంది. హైబిపి రాకుండా కాపాడుతుంది. ఇందులో ఉన్న మంచి కొలెస్ట్రాల్ గుండెజబ్బులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కనుక జలుబు, జ్వరం లాంటి సాధారణ అనారోగ్యాలు దరిచేరవు. యోగర్ట్‌లో మంచి ప్రోటీన్లు ఉన్నందున తీసుకున్నది సరిపోయినట్లవుతుంది. ఇంకా తినాలనే తృష్ణ ఉండదు. దాంతో బరువు తగిన స్థాయిలో నిలకడగా ఉంటుంది. □

# మౌనంగా ప్రార్థించు చాలు

**'నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని** యెవడును నా యొద్దకు రాలేడు, అంత్యదినమున నేను వానిని లేపుదును' (యోహాను 6:44). నేటి భారతసమాజంలో క్రైస్తవులు మతమార్పిడులకు పాల్పడుతున్నారంటూ వారిని హింసిస్తూ, వేధింపులకు గురిచేస్తున్నారు. అక్రమ కేసులను పెట్టి, బెయిల్ రాకుండా చేస్తున్నారు. ప్రత్యేకంగా ఉత్తరభారతదేశంలో క్రైస్తవులు ఎన్నో హింసలగుండా పయనిస్తున్నారు. యేసుక్రీస్తు మతాన్ని స్థాపించేందుకు ఈలోకానికి రాలేదుకానీ, మార్గాన్ని, అనగా పరలోకరాజ్యాన్ని తెలిపేందుకు వచ్చాడు. అందుకే ఆయన 'మారుమనసు' పొందమని, అప్పుడు 'పరలోకంలో' మీకు చోటు లభిస్తుందని బోధించేవాడు. మతాన్ని స్థాపించేందుకు రాలేదు కానీ, జీవమార్గాన్ని తెలిపేందుకు వచ్చాడు.



ఇదే సూత్రాన్ని క్రైస్తవులు పాటిస్తున్నారు. యేసుక్రీస్తు మరణించి, పునరుత్థానమైన తర్వాత చివరిగా పరలోకానికి ఆరోహణమైవెళ్తున్నప్పుడు ఒకేఒక్క ఆజ్ఞను ఇచ్చాడు. 'మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, తండ్రియొక్కకు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు...వారికి బోధించుడి' (మత్తయి 28:19,20) అన్నాడు. ఈ కార్యాన్ని దేవుడే జరిపి స్తున్నాడు. ప్రభువు తన 11మంది శిష్యుల ద్వారా ప్రపంచవ్యాప్తంగా సువార్తను వెదజల్లాడు. ఆనాటి నుంచి నేటివరకు, ఇక ముందు కూడా యేసుక్రీస్తు సత్యసువార్త ప్రకటించబడుతూనే ఉంటుంది. ఈ ప్రయత్నంలో క్రైస్తవులు ఎన్నో హింసలు అనుభవించక తప్పదు. క్రైస్తవులు ప్రభువు నిమిత్తం హతసాక్షులు కూడా అవుతున్నారు. భవిష్యత్తులో మరెన్ని కష్టాలు అనుభవించాలో తెలియదు. అన్నింటికీ సిద్ధపడే ఉండాలి. విశ్వాసులు హింసించబడే వారు తప్ప హింసలకు పాల్పడేవారు కాదు. దాడికి ప్రతిదాడి చేసేవారు కాదు. ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడేవారు క్షమించబడి, రక్షించబడాలనే తపన, ప్రార్థన ప్రతి క్రైస్తవుడిలోనూ ఉంటుంది. ఎక్కడ జీవం ఉంటుందో అక్కడ పోరాటం ఉంటుంది. యేసుక్రీస్తు, ఆయన వాక్యం రెండూ 'జీవం'గలవి కాబట్టే ఆదికాండం ఏదెనుతోటలో ఆదాముతో మొదలైన పోరాటం ప్రభువు రెండవరాకడవరకు కొనసాగుతూనే ఉంటుంది. కాబట్టి క్రైస్తవులు, విశ్వాసులు దాడికి ప్రతిదాడులకు పాల్పడకుండా, అన్నింటినీ భరిస్తూ మౌనంగా ప్రార్థించాలి. ప్రతివాడు 'రక్షించ'బడాలనే తపన మనలో ఉండాలి. అందుకు వారిపై మనకు ప్రేమ, సహనం అవసరం. ఇట్టి మనసుతో ముందుకు సాగిపోదాం.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# కీమా రుచులు

**మటన్ ముక్కలో సింగిల్ ఎముక లేకుండా కీమా కొట్టడం అంటే మామూలు ముచ్చట కాదు. అంత పద్ధతిగా కొట్టిన కీమా..చేయి తిరిగిన వంటవాడి చేతిలో పెడితే.. ఎలా ఉంటుంది చెప్పండి? మసాలా దట్టించుకొని.. నూనెలో మునిగి.. కూరలో తేలి..బిర్యానీలో కుదిరి.. సమెసాలో చేరి.. పళ్లెంలోకి వచ్చేస్తుంది. ముదముద్దనూ ఆస్వాదిస్తూ లాగించేయడమే మన పని. కాదంటారా! అయితే వెరైటీలు చేసి చూడండి. కీమా కథ క్లైమాక్స్‌లో ఆహా, ఓహోలు తప్ప మరే మాటలూ వినిపించవు !**

## కీమా సమోసా..



**కావాల్సినవి :** కీమా - అరకిలో, అల్లం వెల్లుల్లి పేస్ట్- చెంచా, గరంమసాలాపొడి-చెంచాన్నర, సన్నగా తరిగిన పుదీనా- రెండు చెంచాలు, పచ్చి మర్చి-నాలు, నూనె-అరకప్పు, మైదా 300గ్రా, లవంగాలు-మూడు, కత్తిమీర తరుగు-రెండు చెంచాలు, ఉల్లిపాయ-ఒకటి, పెరుగు-చెంచా, ఉప్పు- తగినంత.

**తయారీ :** మైదాలో తగినంత ఉప్పు, కొద్దిగా నూనె వేసి చపాతీపిండిలా గట్టిగా కలుపుకోవాలి. వీటిని చపాతీల్లా ఒత్తుకుని ఒకవైపు మాత్రం పెనంపైన కాల్చుకోవాలి. వీటిని సగానికి చాకుతో కోస్తే సమోసాలు చేయడానికి వీలుగా ఉంటాయి. ఒక కడాయిలో నూనె పోసి వేడిచేసి అందులో ఉల్లిపాయముక్కలు, పచినచమర్చి, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి వేయించుకోవాలి. అప్పుడు కీమా, ఉప్పు వేసి తక్కువమంట మీద ఉంచి మూతపెట్టేయాలి. కీమా ఉడికిన తర్వాత గరంమసాలా, పెరుగు కొత్తిమీర, పుదీనా ఆకులు వేసి మరికాసేపు మగ్గించుకోవాలి. ఈ మిశ్రమం చల్లారిన తర్వాత సగానికి కోసిన చపాతీలను కోన్ మాదిరిగా మలుచుకుని అందులో ఈ కీమా మిశ్రమం ఉంచి అంచులని మూసేయాలి. వీటిని నూనెలో వేయించుకుని పుదీనా చట్నీతో తింటే ఆ రుచి అదుర్స్.

## కార్జం-కీమా ...



**కావాల్సినవి :** కీమా-300గ్రా, నూనె-నాలుగు చెంచాలు, ఉల్లిపాయ-ఒకటి, అల్లం-రెండు అంగుళాల ముక్క, వెల్లుల్లి రెబ్బలు-పది, టమాటా గుజ్జు - నాలుగు చెంచాలు, పసుపు- అరచెంచా, కారం- అరచెంచా, ధనియాలపొడి-రెండు చెంచాలు, గరంమసాలా పొడి- అరచెంచా, ఉప్పు-రుచికి తగినంత, కార్జం-200 గ్రా, కొత్తిమీర కొద్దిగా.

**తయారీ :** ఒక కడాయిలో నూనె పోసి వేడిచేసుకోవాలి. తరిగిన ఉల్లిముక్కలని నూనెలోవేసిగోధుమరంగులోకి వచ్చేంత వరకూ వేయించుకోవాలి. మిక్సీలో అల్లం,వెల్లుల్లి రెబ్బలువేసి మెత్తగా మిక్సీ పుట్టుకోవాలి. ఈ మిశ్రమాన్ని వేగిన ఉల్లిపాయముక్కల్లో వేసి మూడు నిమిషాలపాటు వేయించుకోవాలి. ఆ తర్వాత టమాటా గుజ్జు కూడా వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించుకోవాలి. ఇప్పుడు పసుపు, కారం, ధనియాలపొడి, గరంమసాలాపొడి,ఉప్పు కూడా వేసుకోవాలి. ఇవన్నీ ఉడుకుతూ నూనెపైకి తేలుతుంది. అప్పుడు కీమా వేసి మూతపెట్టి పావుగంటపాటు ఉడికించు కోవాలి. చివరిగా కార్జం కూడా వేసి మరో పది నిమిషాలపాటు ఉడికించుకుంటే రుచకరమైన కీమాకార్జం సిద్ధమవుతుంది.

## కీమా బిర్యానీ...



**కావల్సినవి :** బాస్మతి బియ్యం-350, పెరుగు-3 చెంచాలు, అల్లం పేస్ట్-చెంచా, నెయ్యి-100గ్రా, కుంకుమపువ్వు- చిటికెడు, కారం-చెంచా నిమ్మరసం-చెంచా, కీమా-400 గ్రా, ఉల్లిపాయ-ఒకటి, వెల్లుల్లి పేస్ట్ - చెంచా, పాలు-అరకప్పు, దాల్చినచెక్క-ఒకటి, లవంగాలు-నాలుగు, చికెన్ ఉడికించిన నీళ్లు- కప్పు, ఉప్పు-తగినంత.

**తయారీ:** ముందుగా బాస్మతి బియ్యాన్ని ఉప్పు వేసిన నీళ్లలో పలుకుగా ఉడికించి వార్చి పక్కన పెట్టుకోవాలి. పాలల్లో కుంకుమపువ్వు కలిపి పక్కనపెట్టుకోవాలి. కడాయిలో నెయ్యి వేడి చేసుకుని అందులో ఉల్లిపాయ ముక్కలు ముదురు గోధుమరంగులోకి వచ్చేంతవరకూ వేయించుకోవాలి. ఇందులోనే దాల్చినచెక్క, లవంగాలు వేసి వాటి పరిమళం బయటకు వచ్చేంతవరకూ ఉండాలి. ఇందులోనే కీమా వేసి గరిటెతో కలియతిప్పి.. అల్లంవెల్లుల్లి పేస్ట్ కూడా వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించి ఉప్పు కలుపుకోవాలి. కీమా పూర్తిగా వేగిన తర్వాత.. పెరుగు, కారం వేసి తక్కువ మంట మీద మగ్గించుకుని పక్కన పెట్టుఓవాలి. కుక్కర్ కానీ, మూత ఉన్న మందపాటి పాత్రను కానీ తీసుకుని ముందుగా పలుకుగా ఉడికించిన అన్నాన్ని ఒక పొరలా వేసుకోవాలి. దానిపై ఉడికించిన కీమాని వేసుకోవాలి. ఆపైన కుంకుమపువ్వు కలిపిన పాలను సగం పోసుకుని, ఆపై కొద్దిగా నిమ్మరసం వేసుకోవాలి. ఇదే పద్ధతిలో మళ్లీ పలుకుగా ఉడికించిన అన్నం, కీమా, పాలు వేసి చివరిగా తగినంత చికెన్ ఉడికించిన నీళ్లు పోసుకోవాలి. ఆవిరి బయటకు పోకుండా మూతపెట్టేసి తక్కువమంట మీద పదిహేను నిమిషాల పాటు ఉడికించుకుని దింపుకోవాలి. కుక్కర్‌ని నేరుగా మంట మీద పెట్టకుండా ఒక పాన్ పెట్టుకుని దానిమీద పెట్టుకుంటే అడుగు మాడకుండా బిర్యాని చక్కగా పొడిపొడిగా వస్తుంది.

## తవా కీమా...



**కావాల్సినవి :** కీమా-పావుకేజీ, ఉల్లిపాయ-ఒకటి, టమాటాలు-రెండు, కసూరీమేథీ-అరచెంచా, కారం-చెంచా, పసుపు-పావుచెంచా, అల్లంవెల్లుల్లి పేస్ట్- చెంచా, సన్నగా తరిగిన అల్లం-చెంచా, పిచ్చిమిర్చి-రెండు, జీలకర్ర-చెంచా, ఉప్పు తగినంత, గరంమసాలా-అరచెంచా, నూనె-.నాలుగు చెంచాలు.

**తయారీ:** పెనంగానీ, వెడల్పుగా, మందంగా ఉండే పాన్‌గానీ తీసుకుని అందులో రెండు పెద్ద చెంచాల నూనె పోసుకోవాలి. అది వేడెక్కిన తర్వాత అల్లం వెల్లులి పేస్ట్ వేసి అది పూర్తిగా వేగిన తర్వాత కీమా కూడా వేసి రంగు మారేంతవరకూ వేయించుకోవాలి. ఆ తర్వాత టమాటా ముక్కలు వేసి మూతపెట్టేసి మరో ఐదు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. ఇప్పుడు ఉప్పు, పసుపు, కారం, కసూరిమేథి, జీలకర్రపొడి, గరంమసాలా పొడి వేసి పూర్తిగా కలిసేంతవరకూ వేయించుకోవాలి. ఆ తర్వాత ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర్చి వేసి వేయించుకుని తగినన్ని నీళ్లు పోసి సన్నమంట మీద ఉంచి కీమాని పూర్తిగా ఉడికించుకోవాలి. చివరిగా సన్నగా తరిగిన అల్లం ముక్కలు పైన అలంకరించుకుంటే తవా కీమా రెడీ. పావ్ బ్రెడ్‌లకి కొద్దిగా బటర్ రాసి పెనంపై వేడిచేసి కీమాతో కలిపితింటే చాలా రుచిగా ఉంటాయి. ముంబయి స్ట్రీట్‌ఫుడ్ పావ్‌కీమా చాలా ప్రసిద్ధి. □

# తేలిగ్గా తరగొచ్చు..

ఉల్లి పాయ లేకుంటే ఒక్కరోజు గడవదు. కానీ ఉల్లిముక్కలను వేగంగా కోయాలంటే.. కటర్ కొంచెం బెసికిపోతుంటుంది కదూ! అలా కదలకుండా ఉండేందుకు రూపొందించిందే 'ఆనియన్ హోల్డర్'.కింద సూదులు, పైన హ్యాండిల్ ఉన్న ఈ చిన్న సాధ నాన్ని ఉల్లిపాయకు మధ్యలో గుచ్చితే.. స్థిరంగా ఉంటుంది. అప్పుడిక ముక్కలు చకచకా తరగొచ్చు.



**స్ట్రాస్పూన్ కావాలా...** కొబ్బరిబోండం, కూల్‌డ్రింక్ ఏది తాగాలన్నా స్ట్రా కావాల్సిందే. ప్లాస్టిక్‌తో తయారైన ఇవన్నీ పర్యావరణాన్ని పాడుచేసేవే. మరి స్ట్రా లేకుండా ఎలా తాగాలంటారా? స్టీల్ స్ట్రా కొనుక్కుంటే సరిపోతుంది. ఎంచక్కా కడిగి, మళ్లీ వాడుకోవచ్చు. ఇప్పుడు మరింత ఉపయోగపడేలా 'స్ట్రా కమ్ స్పూన్' కూడా వచ్చేసింది. ఇది పండ్లరసానికీ పనికొస్తుంది. అందులో పంచదార, నిమ్మరసం లాంటివి కలిపి మరీ తాగొచ్చు. ఇది చూసేందుకు ఆకుట్టుకునేలానూ ఉంది. □



# మేజర్ లీగ్‌లో వాషింగ్టన్ జైత్ర యాత్ర

## 42 పరుగుల తేడాతో టెక్సాస్ ఓటమి

## ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ అద్భుత ప్రదర్శన

**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024 టోర్నీలో వాషింగ్టన్ ఫ్రీడమ్ తమ జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. డల్లాస్ వేదికగా శనివారం జరిగిన టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 42 పరుగుల తేడాతో వాషింగ్టన్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ఫ్రీడమ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోరు సాధించింది. వాషింగ్టన్ బ్యాటర్లలో కెప్టెన్ స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. హెడ్ కేవలం 22 బంతుల్లోన 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 పరుగులు చేయగా, స్మిత్ 40 బంతుల్లోన 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 57 రన్స్ చేశాడు. వీరిద్దరితో పాటు, మాక్స్‌వెల్ 34 పరుగులు, ఫియోనార్ 33 పరుగులతో రాణించారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో నూర్ అహ్మద్ మూడు వికెట్లు, బ్రావో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం 207 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన టెక్సాస్ సూపర్ కింగ్స్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. వాషింగ్టన్ బౌలర్లలో రచిన్ రవీంద్ర 4 వికెట్లతో సత్తా చాటాడు. ఇక జస్‌దీప్ సింగ్, గ్లెన్ మాక్స్‌వెల్ తలా మూడు వికెట్లు పడగొట్టి సూపర్ కింగ్స్ పతనాన్ని శాసించారు. సూపర్ కింగ్స్ బ్యాటర్లలో కెప్టెన్ డుప్లెసిస్ 32 బంతుల్లో 55 పరుగులు, 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే క్లావెన్ సావాగ్ 23 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో రాణించాడు. ఇక ఈ జట్టులో డెవాన్ కాన్వే 10 బంతుల్లోన 16 పరుగులు, అరోన్ హెర్డై 13 బంతుల్లో 19 పరుగులు, జోషు ట్రంప్ 7 బంతుల్లోన 2 పరుగులు, మెర్యూక్స్ స్టోనీస్ 15 బంతుల్లో 16 పరుగులు, మిలింద్ కుమార్ 4 బంతుల్లో 2 పరుగులు, డ్వానే బ్రోవ 2 బంతుల్లోన 1 పరుగు, మహ్మద్ మోహసిన్ 7 బంతుల్లో 8 పరుగులు, నూర్ అహ్మద్ 5 బంతుల్లో 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేశారు. చివరిగా జియా ఉల్ హక్ నాటౌట్‌గా 1 పరుగుతో నిలిచాడు. దీంతో సూపర్ కింగ్స్ 10 వికెట్లు నష్టానికి 164 పరుగులకే పరిమితమై చేతులెత్తేసింది.







# టీమిండియాకు అసిస్టెంట్ కోచ్‌లకై వేట

## నైట్ రైడర్స్ అభిషేక్, నెదర్లాండ్స్ టెన్‌కు అవకాశం

**ఢిల్లీ:** శ్రీలంక పర్యటనతో టీమిండియా ప్రధాన కోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ ప్రస్థానం మొదలు కానుంది. శ్రీలంక పర్యటనలో భాగంగా అతడు భారత్ జట్టుకు మార్గనిర్దేశం చేయనున్నాడు. ఈ నెల 27వ తేదీ నుండి ఆరంభం కానున్న ద్వైపాక్షిక సిరీస్ నేపథ్యంలో గంభీర్‌కు సహాయక సిబ్బంది కూడా బాధ్యతలు చేపట్టనున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌లో గంభీర్‌తో కలిసి పనిచేసిన అభిషేక్ నాయర్, నెదర్లాండ్స్ మాజీ క్రికెటర్ టెన్ డస్కాటే టీమిండియా అసిస్టెంట్ కోచ్‌లుగా పనిచేయనున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా రాహుల్ ద్రవిడ్ హయంలో ఫీలింద్ కోచ్‌గా పనిచేసిన టి దిలీప్ రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే బౌలింగ్ కోచ్ విషయంలో మాత్రం ఇంకా చర్చలు కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. దక్షిణాఫ్రికా మాజీ పేసర్ మోర్నే మోర్కెల్ భారత్ బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యే ఛాన్స్ ఉండటంతో అతని పేరు పరిశీలనలో ఉంది. కాగా మోర్నే మోర్కెల్ సైతం గౌతమ్ గంభీర్‌తో గతంలో కలిసి పనిచేశాడు. ల్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా గౌతమ్ రెండేళ్లు సేవలు అందించాడు. ఆ సమయంలో మోర్నే మోర్కెలన కూడా లక్నో సిబ్బందిలో ఉండటం గమనార్హం. ఇక శ్రీలంక పర్యటనకు వెళ్లనున్న భారత్ జట్టుతో గంభీర్‌తో పాటు, దిలీప్, నాయర్ కూడా సోమవారం బయలు దేరనున్నట్లు తెలియవచ్చింది. టెన్ డస్కాటి మాత్రం తర్వాత జట్టుతో చేరనున్నాడు. కాగా టీమిండియా శ్రీలంకతో మూడు టీ 20, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. టీ 20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్, వన్డే జట్టుకు రోహిత్ శర్మ సారధ్యం వహించనున్నారు.

# డబ్ల్యూ టెన్నిస్ టోర్నీ క్వార్టర్ ఫైనల్స్‌లోకి సహజ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ 75 టోర్నీలో భారత్ తరపున ఆడుతున్న తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అమెరికాలో జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 318వ ర్యాంకర్ సహజ 6-3, 7-6 (7/5)తో ప్రపంచ 177వ ర్యాంకర్ అమెరికాకు చెందిన రెండో సీడ్ ఎలిజబెత్ మాండ్లిక్‌పై అద్భుతమైన ఆట తీరుతో విజయం సాధించింది. డబుల్స్‌లో భారత్ నుండి సహజ, జపాన్‌కు చెందిన మీరోకో కువాటా జోడీ సెమీ ఫైనల్స్‌లోకి చేరింది.

# ఒలింపిక్స్‌లో వీరిపైనే ఆశలు

## 10 పార్ (పతకాలు) నినాదంతో భారత్

## 3 విభాగాల్లో శిక్షణకై రూ.210 కోట్లు ఖర్చు

## ఒక్క నీరజ్ చోప్రాపై రూ.5.72 కోట్లు వ్యయం

**ఢిల్లీ:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రీడా సంగ్రామానికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంకో ఐదు రోజుల్లో పారిస్ ఒలింపిక్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఆసియా క్రీడలు 2022లో కేంద్ర ప్రభుత్వం "ఈసారి 100 పార్' (ఈసారి 100 పతకాలు) అనే నినాదాన్ని ఇచ్చింది. ఇప్పుడు 2024 పారిస్ ఒలింపిక్స్ వంతు వచ్చింది. ఈ ఒలిపిక్స్ కోసం 'ఈసారి 10 పార్' అనే నినాదంతో పాల్గొంటోంది. టోక్యో ఒలింపికన్స్‌లో 7 పతకాలతో రికార్డు సృష్టించిన తర్వాత ఇప్పుడు భారత్ అథ్లెటిక్స్











లక్ష్యం 10 పతకాలు. ఈ నేపథ్యంలో తాజాగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక నివేదికను విడుదల చేసింది. దీనిలో టోక్యో ఒలింపిక్స్ తర్వాత పారిస్ సైకిల్ తయారీకి వివిధ క్రీడలు, ఆటగాళ్ల కోసం ఎంత ఖర్చు చేశారో వెల్లడించింది. దీని ప్రకారం అథ్లెటిక్స్ కోసం అత్యధికంగా రూ.96 కోట్లు ఖర్చు చేయగా, బ్యాడ్మింటన్‌కు రూ.72 కోట్లు, హాకీ ప్లేయర్లకు రూ.41.81 కోట్లు ఖర్చు చేసింది. ఈ మొత్తంతో పారిస్ ఒలింపిక్స్‌కు రెడీ అవుతున్న 5 గురు అథ్లెట్ల శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఒలింపిక్స్ సన్నద్ధత కోసం గత 3 ఏళ్లలో దాదాపు ప్రతీ అథ్లెట్‌పై భారత ప్రభుత్వం కోట్లు, లక్షలు ఖర్చు చేసింది. ఇందులో టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా అగ్రస్థానంలో ఉన్నాడు. ఇతనిపై మరోసారి భారీ అంచనాలు ఉన్నాయి. ఒలింపిక్స్ తర్వాత జరిగిన అనేక పెద్ద ఈవెంట్లలో పతకాలు సాధించాడు. అందుకే ఈ బల్లెం వీరుడిపై మరోసారి పెద్ద పెద్ద ఆశలు పెట్టుకుంది. ఈ మూడేళ్లలో నీరజ్‌కు విదేశాల్లో శిక్షణ, విదేశీ కోచ్, ఇతర అవసరాల కోసం రూ.5.72 కోట్లను వెచ్చించింది. ఇక బ్యాడ్మింటన్‌లో భారత్‌కు అతి పెద్ద ఆశాకిరణంగా నిలిచిన పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టిలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. తాజాగా బీడబ్ల్యూఎఫ్ ర్యాంకింగ్స్‌లో నవంబర్-1 జోడీగా నిలిచి చరిత్ర సృష్టించిన సాత్విక్, చిరాగ్‌లకు విదేశాల్లో శిక్షణ, టోర్నీల్లో పాల్గొనడమే కాకుండా, విదేశీ కోచ్‌ల కోసం ఖర్చు చేసిన మొత్తం రూ.5.62 కోట్లు. అలాగే వరుసగా రెండు ఒలింపిక్స్‌లో రజతం, కాంస్య పతకాలు సాధించి అద్భుతాలు చేసిన స్టార్ షట్లర్ పీవీ సింధుకు ప్రభుత్వం భారీగానే ఖర్చు చేసింది. వరుసగా మూడో ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా అవతరించాలని భావిస్తున్న ప్రభుత్వం జర్మనీలో శిక్షణ సౌకర్యాలతో పాటు, విదేశీ కోచ్, సహాయక సిబ్బందిని కూడా నియమించింది. ఇందు కోసం ప్రభుత్వం రూ.3.13 కోట్లను ఖర్చు చేసింది. కాగా గత ఒలింపిక్స్‌లో రజత పతకంతో దేశం ఒలింపిక్స్‌లో పతకాల పట్టికలో ఖాతా తెరచిన వెటరన్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి దానుపై ఈ సారి కూడా పతకం సాధిస్తుందనే నమ్మకాలు ఉన్నాయి. అందుకే మీరాబాయికి అమెరికాలో శిక్షణతో పాటు, బయోమెకానికల్ పరికరాల వంటి ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.2.74 కోట్ల రూపాయలు వ్యయం చేసింది. అలాగే 21 ఏళ్ల షూటర్ అనీష్ భన్వాలా ద్వారా గత రెండు వరుస ఒలింపిక్స్‌లో షూటింగ్ జట్టు వైఫల్యానికి ముగింపు పలకాలని భావిస్తోంది. ఒలింపిక్స్‌లో అరంగ్టేం చేయనున్న అనీష్‌కు వ్యక్తిగత కోచ్‌తో జర్మనీలో శిక్షణతో పాటు, మందుగుండు సామాగ్రి కొనుగోలులో సహాయంగా భారత్ ప్రభుత్వం రూ.2.41 కోట్ల రూపాయలను వెచ్చించింది. మరి ఈ ఒలింపిక్స్‌లో వీరంతా ఏ మేరకు పతకాలు తెస్తారనేది యావత్ భారత్ ఆతృతతో ఎదురు చూస్తోంది

# అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్ ఖరారు

## 8 జట్లు 23 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) లీగ్‌కు వేళయింది. దీనికి సంబంధించిన షెడ్యూల్



ఖరారైంది. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా అగస్టు 22వ తేదీ నుండి సెప్టెంబరు 7వ తేదీ వరకూ ఈ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటుండగా, 23 మ్యాచ్‌ల్లో ఇవి తలపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ గోవా ఛాలెంజర్స్ తమ తొలి మ్యాచ్‌లో జైపూర్ ప్యాట్రియాట్స్‌ను ఎదుర్కోనుంది. లీగ్‌లో స్టార్ ప్యాడర్లు శరత్‌కమల్, మనికా బత్రా, ఆకుల శ్రీజతో పాటు, బెర్నాండెటె, నినా మిత్లెహామ్, ఖాద్రి అరున లాంటి విదేశీ స్టార్లు పోటీ పడనున్నారు. కాగా ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో పోరులో ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో పురుషుల, మహిళల సింగిల్స్ రెండేసి మ్యాచ్‌లు, ఒక మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.